# ది క్రైమ్ న్యూస్
Crime News

తెలుగు దినపత్రిక

| సోమవారం, మార్చి 17, 2025 | సంపుటి - 20 | సంచిక 165 | వెల - 4రూ | పేజీలు - 12 |
|---|---|---|---|---|

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## 9 నెలలుగా అంతరిక్షంలో సునితా విలియమ్స్



న్యూఢిల్లీ : అంతరిక్షంలో 8 రోజుల ఉండేందుకు బయలుదేరిన నాసా వ్యోమగాములు సునితా విలియమ్స్, బుచ్ విల్మోర్ అనూహ్యంగా కొన్ని సమస్యల కారణంగా ఏకంగా 9 నెలలపాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్-ఎస్)లో చిక్కుకు పోయారు. మొత్తం మీద స్పేస్ ఎక్స్ డ్రాగాన్ అంతరిక్ష నౌక లో భూమికి రెండు మూడు రోజుల్లో తిరిగి రావడానికి సిద్ధమవుతున్నారు. అంతరిక్షంలో ఇంతకాలం ఉన్న సునితా విలియమ్స్ నాసా సంస్థ ఎంత మొత్తం చెల్లిస్తుందన్నది ప్రస్తుతం చర్చనీయాంశం అయింది. నాసా సంస్థలో సునితా విలియమ్స్ జిఎస్ -15 పే గ్రేడ్ ఉద్యోగి. జనరల్ షెడ్యూల్ వ్యవస్థ ప్రకారం సమాఖ్య ఉద్యోగులలో ఇదే అత్యున్నత స్థాయి. నాసా నిబంధనల ప్రకారం వ్యోమగాములకు ఓవర్ టైమ్ 2లో

# దొంగలు, దోపిడీదారులను బట్టలిప్పి నిలబెడతా

## రూ.800 కోట్లతో ఘన్‌పూర్ స్టేషన్ అభివృద్ధి పనులకు శ్రీకారం

### ప్రజాపాలన సభలో సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణకే ఆదర్శంగా స్టేషన్ ఘన్‌పూర్‌ను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రూ.800 కోట్లతో స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు సీఎం తెలిపారు. ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రాంతం వరంగల్ అని, వరంగల్‌కు ఎయిర్‌పోర్టును కూడా సాధించుకున్నామని అన్నారు.

జనగామ : స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం శివునిపల్లెలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆర్టీసీకి రూ.5,500 కోట్లు చెల్లించామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, అలాగే రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రూ.20,617 కోట్లతో రైతుల రుణాలు మాఫీ చేశామని చెప్పారు. తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని, ఆయన చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే ఉన్నామని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "తెలంగాణ అప్పులు గురించి రాష్ట్ర ప్రజలకు తెలియాలి. తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారు. కేసీఆర్ రూ.8.29 లక్షల కోట్ల అప్పులు పెట్టి పోయారు. రాష్ట్రానికి ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నాం. కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొడితే.. రూ.7,200 కోట్లు మేం చెల్లించాం. గ్రూప్ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇస్తున్నాం. అన్ని వర్గాల ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నాం. కేసీఆర్ రూ.లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం నిర్మించారు. నిర్మించిన మూడేళ్లకే అది కూలిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరమని ప్రజలే అంటున్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలో కట్టినవే. ఏటా తెలంగాణలో 1.56 కోట్ల టన్నుల ధాన్యం పండింది. తెలంగాణలో ప్రాజెక్టులపై చర్చకు కేసీఆర్ సిద్ధమా. మిగతా 2లో



### ప్రభుత్వ టెండర్లలో ముస్లింలకు నాలుగు శాతం

## రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం

### కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్ :

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు ప్రభుత్వ టెండర్ల ఖరారులో నాలుగు శాతం రిజర్వేషన్లు మంజూరు చేస్తూ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కర్ణాటక క్యాబినెట్ కర్ణాటక పారదర్శకత ప్రజా సేకరణ చట్టానికి సవరణను ఆమోదించింది. ఈ కొత్త సవరణలో ముస్లిం కాంట్రాక్టర్లకు టెండర్లలో నాలుగు శాతం రిజర్వేషన్‌ను ప్రవేశపెట్టింది. ఈ విదానంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తన ట్వీట్‌లో ఆగ్రహం వ్యక్తం చేశారు. "కర్ణాటకలో ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీల పనులు, హక్కులు రాజ్యాంగ హామీలను కాంగ్రెస్ లాక్కుంటోంది. ప్రభుత్వ టెండర్లలో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం రాజ్యాంగాన్ని స్పష్టంగా విస్మరించడమే. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు మత ఆధారిత ఉద్యోగ రిజర్వేషన్ల నుండి ఇప్పుడు ప్రభుత్వ టెండర్లలో రిజర్వేషన్ల వరకు ప్రమాదకరమైన ఉదాహరణను సృష్టిస్తున్నాయి. ఈ మత ఆధారిత రిజర్వేషన్ అన్యాయమే కాదు, రాజ్యాంగ విరుద్ధం. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అవమానించడమే"నని కిషన్‌రెడ్డి తన ట్వీట్‌లో పేర్కొన్నారు. త్వరలో తెలంగాణలో కూడా ఇలానే చేస్తారేమో అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.

## పాకిస్థాన్‌లో దారుణం

### ఉగ్రదాడిలో 10 మంది సైనికులు మృతి



క్వెట్టా :

బలోచిస్థాన్ లిబరల్ ఆర్మీ (బిఎల్ఎ) చేసిన రైలు హైజాక్ చేసిన ఘటన మరువక ముందే మరో దారుణానికి ఒడిగట్టింది. పాకిస్థాన్ ఆర్మీ కాన్వాయ్‌ని లక్ష్యంగా చేసుకొని చేసిన బాంబుదాడిలో 10 మంది సైనికులు మృత్యువాతపడ్డారు. క్వెట్టా నుంచి టఫ్తాన్ వెళ్తున్న కాన్వాయ్‌పై ఈ దాడి జరిగింది. ఆర్మీ సిబ్బంది వెళుతున్న ఎనిమిది బస్సులపై కాల్పులు జరిగిన బిఎల్ఎ, ఒక బస్సుపై ఆత్మహుతి దాడికి పాల్పడింది. ఈ దాడిలో 10 మంది సైనికులు మృతి చెందగా.. మరో 21 మంది తీవ్రంగా గాయపడ్డారు. కానీ, బిఎల్ఎ మాత్రం 90 మంది సైనికులు ఈ దాడిలో చనిపోయారని చెబుతోంది. కానీ, పాకిస్థాన్ ఆర్మీ అధికారులు మాత్రం 7 మంది సైనికులే చనిపోయారని వెల్లడించారు.

## ఓయూలో నిరసనలకు నిషేధం విధించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే



### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆగ్రహం

హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలకు నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు ఇవ్వడం పట్ల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఉత్తర్వులు విద్యార్థుల ఆందోళనలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పాలన అందిస్తామని ఏడో గ్యారెంటీగా హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నరలోనే ఆ హామీని తుంగలో తొక్కిందని మండిపడ్డారు. నిరసన తెలిపే హక్కును రద్దు చేయాలనే ఉద్దేశంతోనే ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళనలపై నిషేధం విధించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడెక్కకూడదంటూ అల్టిమేటం జారీ చేయడం, ఇందిరాగాంధీ హయాంలో ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని, ఇది ప్రజాస్వామిక హక్కులపై ఒత్తిడి తీసుకురావాలనే కుట్ర అని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో విద్యార్థులకు సరఫరా అవుతున్న భోజనంలో పురుగులు, బ్లేడ్లు లభించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రత్యక్ష నిదర్శనమని వ్యాఖ్యానించారు. అలాంటి దారుణాలు, ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన ప్రభుత్వం, నిరంకుశంగా విద్యార్థుల గొంతునొక్కే దారుణ చర్యలకు పాల్పడుతోందన్నారు. నిర్బంధ పాలనతో విద్యార్థులను అణచివేయాలనే ప్రభుత్వ యత్నాలను సహించబోమని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉస్మానియా యూనివర్సిటీని సైతం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశంగా నడిపించేందుకు చూస్తే, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కెటిఆర్ హెచ్చరించారు. సింగరేణికి ఇచ్చే రిటర్న్ గిఫ్ట్.. ప్రైవేటైజేషనేనా..? కాంగ్రెస్,బిజెపి కలిసి తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణి సంస్థను ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర అక్షర సత్యమని తేలిపోయిందని కెటిఆర్ అన్నారు. బిఆర్ఎస్ చెప్పిందే నిజమవుతోందని వ్యాఖ్యానించారు. 2లో

## తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోంది



హైదరాబాద్ : తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో బిజెపి జిల్లా నూతన అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అంతకుముందు రగుడు చౌరస్తా నుండి పాత బస్టాండ్, అంబేద్కర్ చౌక్, కొత్త బస్టాండ్ మీదుగా ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, వేములవాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెన్నమనేని వికాస్ రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి మాట్లాడుతూ..రాష్ట్రంలో అవినీతి అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే రూ. లక్షన్నర కోట్ల అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై అధిక భారం మోపుతోందని మండిపడ్డారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రంపై రూ. 10 లక్షల కోట్ల అప్పు భారాన్ని మోపాయన్నారు. అప్పులు తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ మిగతా 2లో

## నీ దాకా వస్తే కానీ నొప్పి తెల్వదా..?



### రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించిన హరీశ్‌రావు

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి బూతు ప్రసంగాలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవాలని హరీశ్‌రావు సూచించారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇంకా రేవంత్ రెడ్డి భాష గురించి మాట్లా డారు. ఆ బూతులు వినడా నికే ఒళ్లు జలదరిస్తోంది. ఈ రాష్ట్రంలో తానే పెద్ద నీతిమంతుడిలా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి. 2లో

## ఓయూలో నిరసనలకు నిషేధం విధించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే

ఇప్పటికే రెండు బొగ్గు బ్లాక్లులను ప్రైవేటుపరం చేసి, ఇప్పుడు ఉన్నతస్థాయి ఉద్యోగాలను కూడా ప్రైవేటుకు కట్టబెట్టడం, ముంచుకొస్తున్న ముప్పుకు మరో ప్రమాద హెచ్చరిక అని పేర్కొన్నారు. దేశంలోనే వందేళ్ల చరిత్ర కలిగిన తొలితరం ప్రభుత్వరంగ సంస్థను బలోపేతం చేయాల్సింది పోయి నిర్వీర్యం చేసి నీరుగార్చే కుతంత్రాలు కార్మికుల హక్కులకు మరణశాసనాలే అని ఆవేదన వ్యక్తం చేశారు. లాభాల పంట పండించి దేశ విద్యుత్ అవసరాలు తీర్చడంలో మూలస్తంభంలా నిలిచినందుకు సింగరేణి సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్.. ప్రైవేటైజేషనేనా..? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన సింగరేణిని కాపాడుకునేందుకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జంగ్ సైరన్ మోగిస్తామని వెల్లడించారు. కార్మికుల సంఘటిత శక్తిలో ఉన్న బలాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చవిచూపిస్తామని హెచ్చరించారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో గ్రామ పంచాయతీలు పట్టణాలకు దీటుగా అభివృద్ధి సాధించాయి. దేశంలో 20 పంచాయతీలను ఆదర్శ పంచాయతీలుగా ఎంపికచేస్తే తెలంగాణ ఏకంగా 19 అవార్డులు సాధించింది. కేసీఆర్ నాయకత్వంలో పనిచేసిన సర్పంచులు దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్ ఇచ్చారు. హరితహారం ఒక విప్లవం లాగా సాగింది. ప్రతి పల్లెలో తడి, పొడి చెత్తకు ట్రాక్టర్ కొనుగోలు చేసినం. చెత్తను వేరు చేసేందుకు డంపింగ్ యార్డ్ నిర్మించాం. ప్రతి గ్రామంలో వైకుంఠ ద్వారాలు నిర్మించాం. ప్రతి పల్లెలో ప్రకృతి వనాలు నిర్వహించాం. రెవెన్యూ గ్రామ పంచాయతీల్లో రైతు వేదికలు, గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించాం. మన ఊరు–మన బడి కార్యక్రమాలు చేపట్టాం. అలాగే, ప్రతి పల్లెలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీరోడ్లు, ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేశాం. 30 రోజుల ప్రణాళిక ద్వారా చెత్తాచెదారం తొలగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు యజ్ఞంలా పనిచేశాం. 2019 నుంచి 24 వరకు మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం ద్వారా సీసీరోడ్లు, భవనాలు నిర్మించాం. అయితే, ఇప్పుడు నిధుల విడుదలలో జాప్యం వల్ల ఇబ్బందులు పడుతున్నాం. అప్పట్లో కరోనా వైరస్ కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగాలేక ప్రతినెల గ్రామ పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధుల్లో జాప్యం జరిగింది. దీంతో అప్పట్లో ప్రతిపక్ష పార్టీగా ఉన్న కాంగ్రెస్%'% సర్పంచుల వైపు ఉన్నట్టు నమ్మించి, మాయమాటలు చెప్పి ఇందిరాపార్క్ వద్ద సర్పంచ్లతో ధర్నా చేయించింది. అప్పుడు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్రెడ్డి మా వైపున మాట్లాడారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక బిల్లులపై ఆయనకు వినతిపత్రం ఇస్తే కనీసం స్పందించలేదు. ఇప్పటికి మూడుసార్లు వినతిపత్రం అందించాం. ప్రజాభవన్లో ప్రజావాణి కార్యక్రమంలో బిల్లుల గురించి దరఖాస్తు చేసుకోవాలని చెప్తే అక్కడా చేసుకున్నాం. దరఖాస్తు చేసి మూడు నెలలైనా స్పందనలేదు. ఎమ్మెల్యేల నుంచి మంత్రుల వరకు అందరికీ మా సమస్యను చెప్పి బిల్లులు విడుదల చేయాలని అడిగితే రేపు, మాపు అంటూ దాటవేస్తున్నారు. ఎంపీడీవోలు మొదలు కలెక్టర్లు, పంచాయతీరాజ్ కమిషనర్కు, ప్రిన్సిపల్ సెక్రటరీకి బిల్లుల కోసం మొరపెట్టుకున్నాం. అడిగినప్పుడల్లా నెల రోజులు అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల తర్వాత బిల్లుల కోసం సీఎంను కలిసినా స్పందించలేదు. ఇక లాభం లేదని 3 వేల మంది సర్పంచులతో కలిసి సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పాటై 'చలో హైదరాబాద్' నిర్వహించి హైదరాబాద్ గన్పార్క్ అమరవీరుల స్తూపం వద్ద నిరసన తెలిపాం. తెచ్చిన డబ్బులకు అప్పులు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వానికి విన్నవించినా స్పందన లేకపోవడంతో పార్లమెంటు ఎన్నికల బరిలో దిగాలని నిర్ణయిస్తే సీతక్క అడ్డుకున్నారు. త్వరలోనే బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికి 9 నెలలు గడిచాయి. బిల్లులు రాకపోవడంతో నిర్మల్ జిల్లాకు చెందిన సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్నాడు. మహబూబాబాద్ సర్పంచ్ భర్త అప్పుల బాధతో మరణించాడు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన సాలా శంకర్ నాయక్ వైద్యానికి డబ్బుల్లేక మరణించినా ప్రభుత్వం పట్టించుకోలేదు. డిసెంబర్ లోపు పంచాయతీలకు బిల్లులు చెల్లిస్తామని మంత్రి పొన్నం చెప్పినా ఇప్పటి వరకు విడుదల కాలేదు. మా సమస్యలు పరిష్కారం కాకుంటే గాంధీ మార్గంలో 'చలో సెక్రటేరియట్' నిర్వహించి శాంతియుతంగా నిరసన తెలుపుతామని పిలుపునిస్తే అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేశారు. సర్పంచులను ఇండ్ల దగ్గర అరెస్ట్ చేసి హైదరాబాద్ రాకుండా అడ్డుకున్నారు. ఇంకెన్నాళ్లు మాకీ గోస? గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా, అభివృద్ధి పనులను అడ్డుకోవడం సీఎంకు సరికాదు. మేం చేసిన అభివృద్ధి పనుల బిల్లులు వెంటనే చెల్లించాలి. లేదంటే ప్రభుత్వాన్ని అడుగడుగునా అడ్డుకుంటాం. మా పదవీకాలం అయిపోయి 13 నెలలు అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అప్పులు భరించలేక సర్పంచ్ కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి పెండింగ్ బిల్లులు ఇప్పించాలని వేడుకుంటున్నాం.

## గ్రూప్ 1 అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాలి:ఎంఎల్సి కవిత

గ్రూప్ 1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని బిఆర్ఎస్ ఎంఎల్సి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల్లో జరిగిన అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో 11 విశ్వవిద్యాలయాల విద్యార్థుల ప్రతినిధులు ఆదివారం నాడు ఎంఎల్సి కవితను కలిసి చర్చించారు. శాసనమండలిలో ఈ అంశాన్ని లేవనెత్తాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్సి కవిత మాట్లాడుతూ%'%. పేపర్ల మూల్యాంకనంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని విద్యార్థులు తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. ట్రాన్స్లేషన్ సమస్య వల్ల ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజ్ లెక్చరర్లు సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని, తద్వారా మార్కుల్లో వ్యత్యాసాలు ఏర్పడ్డాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గ్రూప్ 1 పరీక్షల్లో ప్రిలిమ్స్కి ఒక హాల్ టికెట్ నెంబరు, మెయిన్స్కి మరొక హాల్ టికెట్ నెంబరు కేటాయించడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావించారు. టిజిపిఎస్సి విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో దాదాపు 13 వేల మంది అభ్యర్థుల ఫలితాలు వెల్లడించలేదని, ఏ కారణం చేత ఆ 13వేల మందిని ఇన్వాలిడ్గా ప్రకటించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్య, గౌతమ్, విద్యార్థి సంఘాల జెఎసి నాయకులు ఎల్చాల దత్తాత్రేయ, గ్రూప్ 1 అభ్యర్థులు సింధు రెడ్డి, అనూష, సత్యవతి, రవీందర్ రాథోడ్, క్రాంతి కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# దొంగలు, దోపిడీదారులను బట్టలిప్పి నిలబెడతా

ఏ టైమ్ అయినా.. ఏ ప్రాజెక్టుపై అయినా చర్చకు నేను సిద్ధం. కేసీఆర్, హరీశ్ రావు ఇద్దరూ రండి తేల్చుకుందాం. కేసీఆర్ ఫామ్హౌస్కే పరిమితమయ్యారు. ఆయన తన అనుభవం తెలంగాణ ప్రజలకు ఎందుకు ఉపయోగించరు?. రాష్ట్రాభివృద్ధి కేసీఆర్కు పట్టదా?. తీసుకుంటున్న జీతానికైనా ఆయన న్యాయం చేయాలి. కల్వకుంట్ల కుటుంబం రూ.లక్ష కోట్లు ఎలా సంపాదించింది?. ఆ సంపాదన సీక్రెట్ ఏంటో ప్రజలకూ చెప్పండి. కనీసం నెలకు రూ.లక్ష సంపాదించే నైపుణ్యం యువతకు చెప్పండి. తెలంగాణను పాపాలపుట్ట మాదిరి అప్పులపాలు చేశారు. దొంగలు, దోపిడీదారులను బట్టలిప్పి బజారులో నిలబెడతా. కేసీఆర్ పాపాల చిట్టా మొత్తం విప్పుతా. కేసీఆర్ను జాతిపిత అని హరీష్రావు అంటున్నారు. ఆ జాతిపితకు.. కేసీఆర్కు పోలిక ఉందా?. అసలైన జాతిపితకు మందు వాసన తెలుసా?. అసలైన జాతిపిత దళిత వాడల్లో జీవితం గడిపితే.. మరి ఈ జాతిపిత ఎక్కడున్నారు?. తెలంగాణ జాతిపిత అంటే కొండా లక్ష్మణ్ బాపూజీ.. తెలంగాణ జాతిపిత అంటే ప్రొ. జయశంకర్" అని అన్నారు.

## తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోంది

వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను అమ్మడానికి చూస్తోందన్నారు. కులగణన పేరుతో రాష్ట్ర ప్రజల ఆస్తిపాస్తుల వివరాలను సేకరించి, అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టి రాష్ట్రంలో తుపాకీ రాజ్యం తేవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్, బిఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని వ్యాఖ్యానించారు. బిజెపి ఇమేజ్ను దెబ్బతీసేందుకు ఆ రెండు పార్టీలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి పోటీ చేసినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ చేసిన ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, ఫార్ములా ఈ రేస్, భూముల కుంభకోణం, కాళేశ్వరంతో సహా అన్ని స్కాముల్లో కెసిఆర్ కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ఏదిఏమైనా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను వదిలిపెట్టే ప్రసక్తి లేదని, తాము రాష్ట్రంలో అధికారంలోకి రాగానే వాళ్ల లెక్కలు తేలుస్తామన్నారు. సిరిసిల్ల కార్యకర్తలు పోరాటయోధులని, కెటిఆర్ సిరిసిల్లకు వస్తుంటే ముందస్తు అరెస్టులు చేయించేవారని గుర్తు చేశారు. పార్టీకి, పార్టీ సిద్ధాంతాలకు ద్రోహం చేస్తే తల్లికి ద్రోహం చేసినట్లేనని, అలాంటి వారిని ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎంఎల్సి ఎన్నికల్లో బిజెపి సత్తా చూపించామని, ఇక ముందు రాబోయేవి కార్యకర్తల ఎన్నికలేనని అన్నారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలను గెలిపించుకోవాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక లక్ష్యంతో పనిచేసి బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రం మహేష్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, ఉపాధ్యక్షుడు శీలం రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9 నెలలుగా అంతరిక్షంలో సునితా విలియమ్స్

జీతాలు ఏమీ ఉండవు. వారు కూడా ఇతర ఉద్యోగులతో సమానులే. భూమిలో అధికార పర్యటనకు వెళ్లినట్లు గానే అంతరిక్షంలో వారు గడిపిన సమయాన్ని పరిగణిస్తారని నాసా లో గతంలో వ్యోమగామిగా పనిచేసిన కాడీ కోల్ మాన్ తెలిపారు. ఇక్కడి మాదిరిగానే వారికి రోజువారీ జీతం చెల్లిస్తారు. అలాగే ఐఎస్ఎస్ లో వారి భోజనం, వసతి ఖర్చులను నాసా భరిస్తుంది. వారికి అదనంగా పరిహారంగా రోజువారీ స్టైఫండ్ %-% రోజుకు కేవలం 4 అమెరికా డాలర్లు,అంటే దాదాపు 347 రూపాయలు మాత్రమే ఇస్తారని కోల్ మాన్ వాషింగ్టన్ తెలిపారు. అంతరిక్షంలో 8 రోజులు ఉండేందుకు వెళ్లిన సునితా విలియమ్స్ , విల్మోర్ అదనంగా 287 రోజులకు పైగా అంతరిక్షంలో గడిపారు. అందువల్ల అదనంగా ఒకొక్కరికి కేవలం 1,148 అమెరికా డాలర్లు.. (సుమారు లక్ష రూపాయలు) మాత్రమే లభించే అవకాశం ఉంది. సాంకేతికంగా మాట్లాడాలి అంటే.. వారిద్దరూ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకు పోలేదు. ఐఎస్ ఎస్ లో పని చేస్తున్నారు. సునితాకు వచ్చే జీతం ఎంత? సునితా విలియమ్స్, బుచ్ విల్మోర్ జిఎస్ -15 పేగ్రేడ్ ఉద్యోగులు. వారి వార్షిక బేసిక్ జీతం 125,133 డాలర్ల నుంచి 162-672 డాలర్లు మాత్రమే అంటే..సుమారు రూ. కోటీ 9లక్షల నుంచి కోటీ 41 లక్షల రూపాయల మధ్య పొందుతారు. ఇక ఐఎస్ ఎస్ లో 9 నెలల పాటు వారి యాత్ర పొడిగించినందువల్ల సునితకు, విల్మోర్ కు 93, 850 డాలర్ల నుంచి 122,004 డాలర్ల మధ్య జీతం అందుకుంటారు. ఇన్సిడెన్షల్ పే కింద 1,148 డాలర్లతో సహా ఈ మిషన్ కోసం వారి మొత్తం సంపాదన 94,998 నుంచి 125,152 డాలర్లు ఉంటుందని అంచనా. తిరుగు ప్రయాణ సన్నాహాలు.. ఐఎస్ ఎస్ లో ఉన్న సునితా విలియమ్స్,విల్మోర్ ను సురక్షితంగా భూమికితెచ్చేందుకు నాసా ఆమోదంతో డ్రాగాన్ అంతరిక్ష నౌకతో స్పేస్ ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ గత శుక్రవారం సాయంత్రం ఫ్లోరిడా లోని కెనడీ స్పేస్ సెంటర్ నుంచి విజయవంతంగా అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. డ్రాగాన్ ఉదయం 10 గంటల ప్రాంతంలో ఐఎస్ఎస్ లో దిగింది. నాసాకు చెందిన స్పేస్ ఎక్స్ క్రూ -10 మిషన్ ఐఎస్ ఎస్ చేరింది ఇందులో నలుగురు కొత్త సిబ్బంది ఉన్నారు. వారు వ్యోమగాములు అన్నే మెక్ కయిన్, నికోల్ ఆయర్స్,జపాన్ ఏరో స్పేస్ ఎక్స్ ప్లొరేషన్ ఏజెన్సికి చెందిన వ్యోమగామి టకుయా ఒనిషి,రెస్కో స్మోస్ వ్యోమగామి కిరిల్ పెస్కోవ్ ఉన్నారు. ఇక సునిత విలియమ్స్, విల్మోర్ తిరుగు ప్రయాణమే తరువాయి.

## వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వండి

బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేసిన సమయంలో రాష్ట్రంలోని వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించింది. 20,555 మందిని రెగ్యులరైజ్ చేస్తూ 2023 జూలై, ఆగస్టులలో జీవోలు 81, 85లను జారీచేసింది. ఉద్యోగార్హతల ఆధారంగా జూనియర్ అసిస్టెంట్లుగా, రికార్డ్ అసిస్టెంట్లుగా, ఆఫీస్ సబార్డినేట్లుగా వివిధ శాఖల్లో నియమించింది. అయితే, 20,555 మందిలో 3,797 మంది ప్రభుత్వ రిటైర్మెంట్ వయసైన 61 ఏండ్లకు పైబడి ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించింది. మిగతా 16,758 మందిని రెగ్యులరైజ్ చేసింది. దీంతో 3,797 మందిని ఏం చేయాలనే అంశంపై ఐదుగురు ఐఏఎస్లతో కూడిన కమిటీతో అధ్యయనం చేయించింది. కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు వారికి ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఆ మేరకు సర్టిఫికెట్ల పరిశీలన కూడా పూర్తిచేసి, వివరాలను సీసీఎల్ఏకు సమర్పించారు. వారి కుటుంబ సభ్యుల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు కూడా తీసుకున్నారు. అయితే కొందరు కోర్టును ఆశ్రయించడంతో ఈ ప్రక్రియ నిలిచిపోయింది. కొంత కాలానికి పిటిషన్ను ఉపసంహరించుకోవడంతో లైన్ క్లియర్ అయింది. అయితే, అదే సమయంలో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో నియామక పత్రాలు ఇవ్వడం సాధ్యం కాలేదు. ఎన్నికల తర్వాత కాంగెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ఉద్యోగాలు వస్తాయని 3,797 వీఆర్ఎల వారసులు ఆశపడ్డారు. జీవోలు వచ్చి ఇప్పటికి 20 నెలలు గడిచిపోయినా నియామక పత్రాలు అందలేదు. సీఎం రేవంత్రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు.. ఇలా అందరికీ వినతి పత్రాలు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదు. వాస్తవానికి ఈ 3,797 మంది వీఆర్ఏల వారసులు దాదాపు 14-15 ఏండ్లుగా అనధికారికంగా తమ తండ్రుల స్థానంలో విధులు నిర్వహిస్తున్నారు. అంతేకాదు, గతంలో సర్టిఫికెట్ల పరిశీలన సమయంలో కుటుంబ సభ్యుల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ అడిగారు. దీంతో ఉద్యోగం తమకే వస్తుందనే నమ్మకంతో 3,797 మంది వారసులం మా కుటుంబ సభ్యులతో ఆస్తి పంపకాల్లో తక్కువ వాటా తీసుకోవాల్సి వచ్చింది. ఆస్తులు లేనివారు ఎంతో కొంతకు ఒప్పందాలు చేసుకున్నారు. దీంతోపాటు మా తల్లిదండ్రులను పోషించే బాధ్యతను కూడా పంచుకున్నాం. అయితే, ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోడంతో వారసులందరూ అప్పులు తెచ్చి కుటుంబ సభ్యులతో సెటిల్మెంట్ పూర్తి చేసుకున్నారు. ఇప్పటికే 61 ఏండ్లకు పైబడిన వీఆర్ఏల్లో 400 మంది వరకు మరణించారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక దాదాపు 100 మంది వారసులు కూడా చనిపోయారు. కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మా విద్యార్హతల ఆధారంగా నియామక పత్రాలు ఇవ్వాలని కోరుతున్నాం. కొత్తగా ఏర్పాటు చేయబోయే గ్రామ రెవెన్యూ అధికారుల పోస్టింగ్లలో అవకాశం ఉన్నవారికి సర్దుబాటు చేయాలని విజ్ఞప్తి చేస్తు న్నాం. 3,797 వీఆర్ఏలలో అత్యధికంగా దళిత, బడుగు బలహీన, అణగారిన వర్గాలకు చెందినవారే ఉన్నా రు. ఇప్పటికైనా మా కుటుంబాలలో వెలుగులు నింపాలని కోరుతున్నాం.

## కృష్ణ నీళ్లపై రేవంత్ రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారు : హరీష్రావు

కృష్ణ నీళ్లపై రేవంత్ రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని హరీష్రావు మండిపడ్డారు. కెసిఆర్ మహబూబ్ నగర్కి అన్యాయం చేశారని సిఎం అన్నారని, కెసిఆర్ విజన్ ఉన్న నాయకుడు కాబట్టే కృష్ణాలో హక్కుగా రావాల్సిన నీటికి రాబట్టేందుకు కాలుకు బలపం కట్టుకుని ప్రధానమంత్రిని, నీటిపారుదల శాఖ మంత్రిని, సుప్రీంకోర్టు మెట్లని ఒప్పించి మెప్పించి సెక్షన్ 3ని సాధించారని గుర్తు చేశారు. సెక్షన్ 3 వచ్చింది కాబట్టి 70 శాతం కృష్ణానది నీటి వాటా రాడానికి మార్గం సులభం చేశారని అన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో కాంగ్రెస్ పార్టీ పెట్టిన ప్రకారం వెళ్తే ఉన్న 811 టిఎంసిలు పంచుకునే పరిస్థితి ఉండేదని, రాష్ట్రం ఏర్పడ్డ నెల రోజుల్లోనే కెసిఆర్ స్వయంగా ఢిల్లీకి వెళ్లి తమకు ట్రిబునల్ ఏర్పాటు చేయాలని అడిగారని చెప్పారు. నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా నీళ్లను పంచాలనే ప్రయత్నాన్ని మొదటి నెలలోనే ప్రారంభించారని తెలిపారు. కానీ శాశ్వతంగా కృష్ణ వాటాని వదులుకున్నామని సిఎం అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ఏర్పాటు తర్వాత మొదటి క్రాప్ ఇయర్ ప్రారంభమైందని, నీళ్లను రెండు రాష్ట్రాలు ఏవిధంగా వాడుకోవాలనే దానిపై ఢిల్లీకి వెళ్ళామని తెలిపారు. తెలంగాణ నుండి ఎస్కె జోషి, ఆంధ్రప్రదేశ్ నుంచి ఆదిత్య నాథ్ దాస్ సమావేశానికి హాజరయ్యారని గుర్తు చేశారు. తెలంగాణకు నీటి పంపకాల విషయంలో అన్యాయం జరగడానికి కారణమైన ఆదిత్య నాథ్ దాస్ను రేవంత్రెడ్డి సలహాదారుగా నియమించుకున్నారని మండిపడ్డారు. తెలంగాణకు ప్రాజెక్టులు రాకుండా తప్పుడు సమాచారం ఇచ్చినందుకు ఆదిత్య నాథ్ దాస్ కు సుప్రీంకోర్టు జరిమానా విధించిందని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ ప్రాంతానికి ఆంధ్ర ప్రాంతానికి చేసిన కేటాయింపులు, తెలంగాణ ఆంధ్ర ప్రాంతాల్లో కట్టిన ప్రాజెక్టుల నీటి కేటాయింపులు 512, 299గా ఉందని ఉందని వివరించారు. కాంగ్రెస్, టిడిపి పాలకులు తెలంగాణలో ప్రాజెక్టులు కట్టకపోవడం వల్ల కృష్ణాలో తెలంగాణకు తగిన వాటర్ రాలేదని, ఈ ద్రోహానికి, అన్యాయానికి కారణం మీరే కదా..? కాంగ్రెస్ నేతలను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్లో 512 టీఎంసీల వినియోగం ఉండే ప్రాజెక్టులు కడితే తెలంగాణలో 299 టిఎంసిలు వినియోగం కలిగిన ప్రాజెక్టులు మాత్రమే నిర్మించారని అన్నారు. కెసిఆర్ సంతకం పెట్టారని అబద్ధపు మోసపూరిత మాటలు మానాలని హితవు పలికారు. రాహుల్ బొజ్జా మీడియా సమావేశంలో తాత్కాలిక ఒప్పందాన్ని కొనసాగించడానికి అంగీకరించామని ఒప్పుకున్నారని గుర్తు చేశారు. ప్రాస కోసం రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాతున్నారని మండిపడ్డారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ మీద పోరాడింది ఎవరు..? అని అడిగారు. కెసిఆర్ను మహబూబ్ నగర్లో గెలిపిస్తే ఏం చేశారని రేవంత్ రెడ్డి అన్నారని చెప్పారు. పాలమూరు కరువుకు, పాలమూరు వలసలకు కారణం కాంగ్రెస్, టిడిపి పార్టీలు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కల్వకుర్తి ప్రాజెక్టుకు ప్రతి సంవత్సరం ఐదు కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రతిపాదించి ఐదు రూపాయలు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ జల యజ్ఞం పేరిట తెలంగాణ ప్రాజెక్టులపై డబ్బులు దోచుకుని పెండింగ్లో పెట్టారని చెప్పారు. ఆ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు. కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్టులకు 4 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రాజెక్టు పంప్ హౌస్ల వద్ద నిద్రపోయి 10 లక్షల ఎకరాలకు నీరు అందించామని అన్నారు. వలసలు వాపస్ తెచ్చింది బిఆర్ఎస్%'% పాలమూరు పచ్చబడేలా చేసింది బిఆర్ఎస్ అని వెల్లడించారు.

## నీ దాకా వస్తే కానీ నొప్పి తెల్వదా..?

ఈ రకంగా మాట్లాడితే మంచిదేనా అని అంటున్నారు. ఈ బూతులకు ఆద్యుడెవరు..? నువ్వు కాదా..? జర్నలిస్టులను పట్టుకుని బట్టలిప్పదీసి రోడ్డుమీద కొడుతాం అని సంస్కారహీనంగా మాట్లాడినవ్. రేవంత్ రెడ్డి భాష జుగుప్సాకరంగా ఉంది. ఆ బూతులు వింటే పిల్లలు చెడిపోతున్నారు అని హరీశ్రావు తెలిపారు. రేవంత్ రెడ్డి నీ భార్యాబిడ్డలే మనషులా..? ఎదుటి వారికి భార్యాబిడ్డలు, అక్కాచెల్లెళ్లు, కుటుంబ సభ్యులు ఉండరా..? నీ దాకావస్తే కానీ నొప్పి తెల్వదా..? గతంలో కేసీఆర్ను పట్టుకుని కాల్చి పారేయాలని మాట్లాడినవ్. ప్రగతి భవన్ను పేల్చేయాలని మాట్లాడినవ్. నీ బూతులు నా నోటితో చెప్పలేను. ఆ బూతులు మాట్లాడితే నా నాలుక ఖరాబ్ అయితది. గతంలో పచ్చి బూతులు మాట్లాడిన నువ్వు.. నిన్ననేమో అట్ల అంటర.. ఇట్ల అంటర అని నీతులు మాట్లాడుతున్నవ్. బాడీ షేమింగ్కు బ్రాండ్ అంబాసిడర్ నువ్వు కదా..? కేటీఆర్ కుమారుడిని పట్టుకుని నోటికొచ్చినట్టు మాట్లాడినవ్ కదా..? నా ఎత్తు పొడవు గురించి కూడా అడ్డమైన కూతలు కూసినవ్ కదా..? అసలు బాడీ షేమింగ్కు రాజకీయాల్లో అవసరం ఉంటదా..? ఏం మాట్లాడుతున్నావో నీకు తెలుస్తుందా..? అసలు నువ్వు మనిషవా..? పశువువా..? అన్నం తినేటోడు అయితే ఇట్ల మాట్లాడడు. రాజకీయాలను కలుషితం చేసింది నువ్వు. వంద ఎలుకలను తిన్న పిల్లి.. నేను శాఖహారిని అన్నట్టు బూతులకు బ్రాండ్ అంబాసిడర్ నువ్వు.. ఇవాళ నీతి సూత్రాలు వల్లిస్తే ఎట్ల రేవంత్ రెడ్డి అని హరీశ్రావు ప్రశ్నించారు.

## అభాండాలు, అసత్యాలు విపక్షాలకదే పని!

అసత్యాలను పదే పదే వల్లెవేస్తే అవే వాస్తవాలవుతాయనే భ్రమల్లో ప్రతిపక్షాలున్నాయి. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే తమ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందనే అభద్రతా భావంతో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదంటూ నిరాధార అవాస్తవ ఆరోపణలతో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రభుత్వంపై అభాండాలు వేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటీ నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేని ఈ పార్టీలు కలిసికట్టుగా కుట్రలు పన్నుతున్నాయి. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా తమ సంక్షేమానికి పాటుపడేది ఎవరో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసు. సబ్బండ వర్గాలు పోరాడి సాధించుకున్న తెలంగాణకు పదేళ్ల బిఆర్స్ పాలనలో, కేంద్రంలో పదకొండేళ్ల బిజెపి పాలనలో తీవ్రఅన్యాయమే జరిగింది. రాష్ట్ర విభజన అనంతరం కేంద్రం నుండి తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన నిధులు, హక్కులపై బిజెపి ప్రభుత్వం వివక్ష చూపించినా పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ స్వార్థ రాజకీయ ప్రయోజనాలతో చోద్యంచూస్తూ కాలం గడిపింది. బిఆర్ఎస్ హయాంలో పాడిందే పాట, ఆడిందే ఆటగా కేంద్రంలోని బిజెపి తెలంగాణకు అన్యాయం చేయగా, ఇప్పుడు కాంగ్రెస్ రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులపై కేంద్రాన్ని నిలదీస్తుంటే ఈ పార్టీలు తట్టుకోలేక ప్రభుత్వంపై అవాస్తవాలతో ఎదురుదాడి చేస్తున్నాయి. తెలంగాణ అభివృద్ధికోసం కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంప్రదించడం లేదని ఒకపక్క బిజెపి విమర్శిస్తుంటే, సిఎం ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని మరోపక్క బిఆర్ఎస్ ఆరోపిస్తుంది. ప్రధాని నరేంద్ర మోడీని కలవకపోతే ఒకరు, కలిస్తే మరొకరు విమర్శించడం వారి అవకాశవాద రాజకీయాలకు నిదర్శనం. తెలంగాణ హక్కుల సాధనకోసం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని నిలదీస్తుంటే రాష్ట్ర బిజెపి నేతలు ఇక్కడ భుజాలు తడుముకుంటున్నారు. రాష్ట్ర విభజన హామీలు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, రీజినల్ రింగ్ రోడ్డు, వరంగల్ మెగా టెక్స్టైల్ పార్కు, నవోదయ స్కూళ్లు, ఐఐఎం మొదలుగు వాటి గురించి ఎన్నిసార్లు కోరినా స్పందన లేదు. రాష్ట్ర నుండి ఒత్తిడి రావడంతో త్వరలో ఆర్ఆర్ఆర్కు మోడీ శంకుస్థాపన చేస్తారని బిజెపి నేతలు ప్రకటనలు చేయడం సంతోషకరం. రాష్ట్రానికి సంబంధించిన 28 ప్రధానమైన ప్రాజెక్టులు కేంద్రం వద్ద పెండింగ్లో ఉన్నాయి. వీటిలో రేడియల్ రోడ్డు, మెట్రో రెండో దశ, హైదరాబాద్, వరంగల్ నగరాల్లో డ్రెయినేజీ వ్యవస్థ పనులు, హైదరాబాద్ బందర్ హైవే పనులు, మూసీ రివర్ ఫ్రంట్, గోదావరి మూసీ లింకు, పవర్ గ్రిడ్ పనులున్నాయి. విభజన హామీల్లో భాగంగా పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించాలని కోరితే సాంకేతిక కారణాలు చూపుతూ ప్రభుత్వం పరిశీలనలో లేదని రాజ్యసభలో తెలపడం రాష్ట్రంపై కేంద్రం చూపిస్తున్న వివక్షకు నిదర్శనం. న్యాయంగా రావాల్సిన నిధుల గురించి ప్రశ్నిస్తే మమ్మల్ని అడిగి హామీలిచ్చారా అంటూ ఎదురు ప్రశ్నించడం కేంద్రమంత్రి కిషన్రెడ్డికే చెల్లింది. దేశం లో ఒక పార్టీ మరో పార్టీని అడిగి హామీలిస్తుందా..? బిజెపి ఇతర రాష్ట్రాల్లో ప్రత్యర్థి పార్టీలను అడిగి హామీలిస్తుందా..? రాష్ట్రం నుండి కేంద్ర ప్రభుత్వానికి వెళ్తున్న పన్నుల్లో తెలంగాణలకు న్యాయంగా దక్కాల్సిన వాటా కోరుతున్నాం. విభజన హామీలను డిమాండ్ చేస్తున్నాం. అంతేకానీ కేంద్రం రాష్ట్రానికి ఇచ్చేది భిక్షకాదని బిజెపి నేతలు గ్రహించాలి. విశ్వనగరంగా రూపొందుతున్న గ్రేటర్ హైదరాబాద్లో మెట్రో ప్రాజెక్టు, మూసీ సుందరీకరణ కోసం కేంద్రం నుండి నిధులు రాబట్టాల్సిన రాష్ట్ర బిజెపి నేతలు కాంగ్రెస్పై ఎదురుదాడి చేయడం తెలంగాణ అభివృద్ధిపై వారికున్న చిత్తశుద్ధి తెలియజేస్తుంది. కేంద్రంలోని బిజెపి తమ హామీలను నెరవేర్చదు కానీ, రాష్ట్ర ప్రభుత్వం హామీలను నెరవేర్చలేదని విమర్శించడం విడ్డూరం. పదేళ్లు తెలంగాణను పాలించి రాష్ట్రాన్ని దివాళా తీయించిన బిఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ 15 నెలల్లో చేసిన అభివృద్ధిని తట్టుకోలేక అల్లకల్లోలం అంటూ రాద్ధాంతం చేస్తోంది. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి రాకుండా బాధ్యతారాహిత్యంగా ఉండే కెసిఆర్ అడపాదడపా ఫాంహౌస్ బయటకు వస్తూ ఏదో ఒక ప్రకటన చేస్తూ హడావుడి చేయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాలను ఏనాడు పట్టించుకోరు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహిళాశక్తి ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడం, ఉచిత బస్సు ప్రయాణంతో రోజూ 30 లక్షల మంది మహిళలకు, గ్యాస్ సబ్సిడీతో 40 లక్షల కుటుంబాలకు, ఉచిత విద్యుత్తో 50 లక్షల కుటుంబాలకు, ఆరోగ్యశ్రీ పెంపుతో నిరుపేదలకు ప్రయోజనం కలుగుతున్నా ఇవి అభివృద్ధిగా, హామీలను నెరవేర్చినట్టుగా ప్రతిపక్షాలకు కనిపించడం లేదు. రైతు రుణమాఫీతో 22.50 లక్షల మంది ప్రయోజనం పొందారు. గతంలో రైతుబంధు రూ. 10 వేలు ఉండగా, ఇప్పుడు కాంగ్రెస్ రైతు భరోసా కింద రూ. 12 వేలు ఇస్తుంది. 4 లక్షల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, 40 లక్షల మందికి రేషన్కార్డులు పంపిణీ చేస్తున్నా ప్రతిపక్షాలు వాటిని కప్పిపుచ్చుతూ హామీలను నెరవేర్చలేదని అసత్యాలను ప్రచారం చేస్తున్నాయి.

# జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో
# మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి





**రేవతి అరెస్టును ఎడిటర్ గిల్డ్స్ ఎలా ఖండిస్తుంది? : జస్టిస్ సుదర్శన్ రెడ్డి**

**ప్రజాక్షేత్రంలోని ముఖ్యమంత్రి కుటుంబంలోని మహిళలను దూషించడం స్వేచ్ఛ కిందికి రాదు**

**సోషల్ మీడియాలో బూతు భాష నియంత్రణకు పూనుకోవాలి**

**సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, ఎమ్మెల్సీ కోదండరాం, సీపీఐ నేత చాడ పిలుపు**

**'సోషల్ మీడియాలో వాడుతున్న భాష సమంజసమేనా' అనే అంశంపై రౌండ్ టేబుల్**

హైదరాబాద్, మార్చి 16 : ఇటీవల మహిళా జర్నలిస్టు రేవతి అరెస్టును ఎడిటర్ గిల్డ్స్ ఎలా ఖండిస్తుందని జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రశ్నించారు. ఆమె పెట్టి కంటెంట్‌ను పరిశీలించారా, మీడియాలో అలాంటి భాష వాడొచ్చా అని ప్రశ్నించారు. ప్రజాక్షేత్రంలో లేని ముఖ్యమంత్రి కుటుంబంలోని మహిళలను బండబూతులు తిట్టడం స్వేచ్ఛ కిందికి రాదన్నారు. తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం (టీయూజేఎస్) ఆధ్వర్యంలో 'సోషల్ మీడియాలో వాడుతున్న భాష సమంజసమేనా..?' అనే అంశంపై సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. టీయూజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంఎం రహమాన్ అధ్యక్షత జరిగిన సమావేశంలో సోషల్ మీడియాలో జరుగుతున్న అభ్యంతరకర అంశాలపై విస్తృతంగా చర్చ కొనసాగింది. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో స్వీయ నియంత్రణ ఉండాలని అన్నారు. భావ ప్రకటనకు మాత్రమే స్వేచ్ఛ ఉంది తప్ప బూతుకు స్వేచ్ఛ లేదన్నారు. భిన్నంగా ఆలోచించేవారికి స్వేచ్ఛ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే అసభ్యంగా మాట్లాడటం ఏ సంస్కృతిలోనూ లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఇలాంటి పరిస్థితి చూడలేదన్నారు. కాబట్టి స్వేచ్ఛను ప్రభుత్వాల చేతిలో పెట్టకుండా స్వీయ నియంత్రణలో ఉంచుకోవాలని, బూతు భాషా ప్రయోగం చేస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మీడియాకు స్వేచ్ఛ ఉండాలిగానీ అది పరాకాష్టకు చేరి పరుష పదజాలాలకు దారితీయరాదని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సామాజిక మాధ్యమాల ద్వారా సమాజానికి ఉపయుక్తమయ్యే అంశాలు కూడా ఉన్నాయని, అయితే కొందరి వల్ల అది పక్కదారి పట్టి మీడియా విలువలను దిగజారుస్తోందని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. రౌండ్‌టేబుల్ సమావేశంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ.. విమర్శలు చేయడం తప్పుకాదుగానీ వ్యక్తిగత వ్యవహారాలను దూషించడం సరికాదన్నారు. జర్నలిజం అంటేనే ప్రశ్నించడం అని, అయితే జడ్జిమెంట్ మాత్రం ఇవ్వరాదని తెలిపారు. ఆర్టికల్ 19 వాక్ స్వాతంత్ర్యపు హక్కు ప్రతి పౌరుడికీ ఉంటుందన్నారు. ప్రధానంగా సిద్ధాంతాలను మాత్రమే విమర్శించాలి, విశ్లేషించాలని, ఒకరి ప్రతిష్టను దిగజార్చేలా నియంత్రణను కోల్పోరాదని అన్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలకు పరిష్కార మార్గాలు అన్వేషించాలన్నారు. అందుకు మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. సోషల్ మీడియాను సరిగ్గా వాడకుంటే చివరకు మనకే ఇబ్బందులొస్తాయని హెచ్చరించారు. మీడియాలో స్వీయ నియంత్రణ, భాషా నియంత్రణ అవసరమని నొక్కిచెప్పారు. ఒకవేళ ప్రజలు ఆవేశంలో మాట్లాడినా వాటిని ఎడిట్ చేసి పోస్టింగ్ చేయాలని సూచించారు. సీపీఐ మాజీ శాసన సభా పక్షనేత చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎక్కువగా ఫేక్ న్యూస్ వేగంగా వ్యాపిస్తోందని, రాజకీయ నాయకుల నోళ్లనుంచి కూడా బూతుపురాణం వస్తోందని అన్నారు. నాగరిక సమాజంలో అనాగరిక భాష ఏంటని ప్రశ్నించారు. టిశాట్ సీఈఓ బి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నాయని, మైకులు పెట్టి మాట్లాడిస్తే వారు జర్నలిస్టులవుతారా అని ప్రశ్నించారు. కొన్ని శక్తులు వెనుక ఉండి నడిపిస్తున్నట్టు ఆరోపించారు. అధికారం కోల్పోయినవారు విచక్షణ కోల్పోయి వ్యవహరిస్తున్నారని, అంతపెద్ద తెలంగాణ ఉద్యమంలోనూ ఏనాడూ మహిళలను తిట్టిన సందర్భాల్లేవని చెప్పారు. అభిప్రాయాలను తెలుసుకునే వేదికగా సోషల్ మీడియా ఉండాలే తప్ప అడ్డగోలుగా మాట్లాడటం కోసం కాదని హితవు పలికారు. జర్నలిస్టు రఘు మాట్లాడుతూ.. మీడియాలో కొన్ని సంస్థలు రాజకీయ పార్టీలకు అమ్ముడుపోతున్నాయని ఆరోపించారు. దీనివల్ల వాస్తవాలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులు కూడా చెడుగా ముద్రించబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యితే ఓ పార్టీ ఆధ్వర్యంలో సోషల్ మీడియాలో దాడి జరుగుతున్నట్టుగా ఆయన మాట్లాడాల్సిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ చంద్రకుమార్, పీఓడబ్ల్యూ సంధ్య, మహిళా జర్నలిస్టు తులసీచంద్, కరుణాకర్ దేశాయ్, సొగరాబేగం, సోమాజీగూడ ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్, జస్ట్ యూనియన్ కన్వీనర్ రమణ, టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపున్నయ్య, రఫీ, ప్రకాశ్, టీయూజేఎస్ ప్రధాన కార్యదర్శి టి రమేష్ బాబు, ఉపాధ్యక్షులు పసునూరి రవీందర్, వివిధ సంస్థలకు చెందిన సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఎఫ్‌టిఏ చర్చలు పునఃప్రారంభం

ఆర్థిక సంబంధాల పెంపుదల నిమిత్తం ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) కోసం సంప్రదింపులను దాదాపు పది సంవత్సరాల తరువాత తిరిగి ప్రారంభించినట్లు భారత్, న్యూజిలాండ్ ఆదివారం ప్రకటించాయి. సరకులు, సేవలు, పెట్టుబడి రంగాల్లో వాణిజ్యం పెంపుదలకు సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందం (సిఇసిఎ) కోసం భారత్, న్యూజిలాండ్ 2010 ఏప్రిల్‌లో సంప్రదింపులను ప్రారంభించాయి. అయితే, పది రౌండ్ల మేరకు సంప్రదింపులు సాగించిన తరువాత చర్చలను 2015 ఫిబ్రవరిలో రెండు దేశాలు ఆపివేశాయి. 'సమగ్ర, పరస్పర ప్రయోజనకర భారత, న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) కోసం సంప్రదింపులను ప్రారంభించినట్లు ప్రకటించేందుకు రెండు దేశాలు సంతోషిస్తున్నాయి' అని కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, న్యూజిలాండ్ వాణిజ్య, పెట్టుబడి శాఖ మంత్రి టాడ్ మెక్‌కే సమావేశం అనంతరం ఈ ప్రకటన వచ్చింది. న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టఫర్ లుక్సాన్ నాలుగు రోజుల పర్యటనపై ఆదివారం ఢిల్లీ చేరుకున్నారు. 'సప్లయి చైన్ సమగ్రత పెరుగుదల, మార్కెట్ సౌకర్యం మెరుగుదల సాధించడం భారత్, న్యూజిలాండ్ ఎఫ్‌టిఎ సంప్రదింపుల లక్ష్యం' అని వాణిజ్య మంత్రిత్వశాఖ తెలియజేసింది. 'ద్వైపాక్షిక వాణిజ్యం క్రమంగా వృద్ధి చెందుతూ ఏప్రిల్‌జనవరి 2025లో ఒక బిలియన్ డాలర్లను దాటడంతో ఎఫ్‌టిఎ సంప్రదింపుల లక్ష్యం మా దేశాల పరస్పర వృద్ధి, సంపద పెంచుతూ వాణిజ్య సంస్థలు, వినియోగదారులకు కొత్త మార్గాలను తెరవడం' అని గోయల్ 'ఎక్స్' పోస్టులో తెలియజేశారు. మేధో సంస్థ గ్లోబల్ ట్రేడ్ రీసర్చ్ ఇనీషియేటివ్ (జిటిఆర్ఐ) అభిప్రాయం ప్రకారం, తిరిగి ప్రారంభించిన చర్చల్లో ప్రధాన సవాల్ టారిఫ్ వ్యవస్థల్లో అంతరం అవుతుంది. న్యూజిలాండ్ సగటు దిగుమతి టారిఫ్ కేవలం 2.3 శాతం. ఆ దేశం టారిఫ్ వర్గాలలో సగంపైగా ఇప్పటికే సుంకాల రహితం. అంటే భారతీయ సరకులకు ఇప్పటికే ఆ దేశం మార్కెట్ బాగా అందుబాటులో ఉన్నది. అందుకు భిన్నంగా భారత సగటు టారిఫ్ 17.8 శాతంగా ఉన్నది. అంటే భారత్ టారిఫ్‌లను గణనీయంగా తగ్గించవలసి ఉంటుందన్నమాట. దీనితో సాంప్రదాయక ఎఫ్‌టిఎ భారత్‌కు అంతగా ఆకర్షణీయం కాకపోవచ్చు. 'చర్చలు తిరిగి మొదలవుతున్నందున రెండు దేశాలు విజయవంతంగా ముందుకు సాగేందుకు ఈ సమస్యలపై ఉమ్మడి పరిష్కార మార్గం కనుగొనవలసిన అవసరం ఉంటుంది' అని జిటిఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాత్సవ సూచించారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం విలువ 873.4 మిలియన్ డాలర్లుగా ఉన్నది. (202324లో ఎగుమతుల విలువ 538.33 మిలియన్ డాలర్లుగాను, దిగుమతుల విలువ 335 మిలియన్ డాలర్లుగాను ఉన్నాయి).


## ది క్రైమ్ న్యూస్ ఎఫెక్ట్

### చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం..

**రైతన్నల పంట పొలాలను ఏండనివ్వం..**

**పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు.**





పెద్దపల్లి బ్యూరో ది క్రైమ్ న్యూస్ : మండుతున్న ఎండలు- ఎండుతున్న పంటలు శీర్షికతో ది క్రైమ్ న్యూస్ డి-86 కాలువలో నీళ్లు రాకపోవడంతో ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో చివరి దశలో ఎండిపోతున్న పంటలపై, రైతులు పడుతున్న కష్టాలను వివరిస్తూ 15-03-25 శనివారం సంచికలో ప్రచురించిన సంగతి పాఠకులకు తెలుసు. వెంటనే స్పందించిన పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు గారు క్షేత్ర పరిశీలనకు వెళ్లడం జరిగింది. చొప్పదండి మండలం మీదుగా ఉన్న రేవెల్లె కెనాల్ ను సందర్శించి పెద్దపల్లి నియోజకవర్గానికి సాగు నీరందించడానికి కెనాల్ నీటిని పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి పెద్దపల్లి నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు రైతుల పంట పొలాలకు నిక్కచ్చిగా సాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కెనాల్ నీటి పారుదలకు సంబంధించిన లాగ్ పుస్తకాలను పరిశీలించి నీటి పారుదల శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే విజయరమణ రావు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కలియుగ దైవానికి కారాగృహంలో ప్రత్యేక పూజలు.



ధర్మపురి, మార్చి 16, (దిక్రైమ్‌న్యూస్): కనీ వినీ ఎరుగని రీతిలో కలియుగ దైవానికి పట్టణంలోని కారాగృహంలో (పోలీస్ స్టేషన్)లో రక్షక భటులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని గోదావరి నది తీరమున కొలువు ధీరిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నృసింహా స్వామి దేవాలయం. ఇక్కడ గత కొన్ని రోజులుగా బ్రహ్మోత్సవాలు జరుగుచుండగా అందులో భాగంగానే ఆదివారం స్వామి వారి దక్షిణదిగ్యాత్ర కార్యక్రమంలో భాగమైన సందర్భంగా సాయంత్రంవేల పట్టణంలోని పోలీస్ స్టేషన్లో కలియుగ దైవ%శీ% శ్రీ వెంకటేశ్వర స్వామి కి కారాగృహంలో డీఎస్పీ రఘుచందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయం నుండి స్వయంబు శ్రీ ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ, బాజాబజంత్రీలు ముందునడవగా సేవ మోయు బోయిలు గంగపుత్రులు తమ ఇష్టదైవం అయిన అఖిలాండ కోటి బ్రహ్మ%శీ%డ నాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామివారిని తమ భుజస్కంధాలపై మోస్తూ పురవీధులగుండా కారాగృహమునకు తీసుకెళ్ళారు. అనంతరం రక్షక భటులు జిల్లా డిఎస్పీ రఘుచందర్ ఆధ్వర్యంలో ధర్మపురి సిఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్, బుగ్గారం ఎస్సై శ్రీదర్ రెడ్డి, వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్, గొల్లపల్లి ఎస్సై సతీష్ లు సతీ సమేతంగా స్వామివారిని మంగళహారతులతో రక్షక భట నిలయంలోనికి ఆహ్వానం పలుకుతూ ఉత్సవ మూర్తులను ఆసీనులను చేశారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, అర్చక బృందం తో స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రక్షకభట నిలయం నుండి పట్టణంలోని గాంధీ చౌక్, బస్టాండ్, నదీ చౌక్ మీదుగా భక్తుల కోలాటములతో నృత్యం చేస్తూ దారి పొడవునా భక్తులు, పట్టణ వాసులు మొక్కులు చెల్లించుకోగా స్వామివారి ఊరేగింపును ఆలయం వరకు కొనసాగించారు. ఇలా రక్షక భటనిలయ%శీ%లో స్వామివారి కి పూజాదికాలు నిర్వహించడం మరెక్కడా జరగదు అనేది ఈ ప్రాంత ప్రజల ప్రగాఢ నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, పాలకమండలి సభ్యుల, ఆలయ అధికారులు, పోలీస్ సిబ్బంది, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళిత స్పీకర్ పై బీఆర్ఎస్ పార్టీకి గౌరవం లేదు

**- స్పీకర్‌కి జగదీశ్వర్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి**

**- బిఆర్ఎస్ నేతలు తమ వైఖరి మార్చుకోవాలని డిమాండ్**

**- రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**



రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 16:- అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రామగిరి మండలం సెంటనరీ కాలనీలో దళిత సంఘాల నాయకులు, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున నిరసన తెలుపుతూ జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన తెలుపాలని పిలుపుమేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, అలాగే పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ ఆదేశాల మేరకు మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని ఏకవచనంతో సంబోధించడం సరికాదని కించపరిచే విధంగా దళిత వ్యక్తి అయినందువల్ల భారత రాష్ట్ర సమితి నాయకుడు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోశం, సెంటనరీ కాలనీ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాటంసత్యం, మండల కాంగ్రెస్‌ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బీఆర్ఎస్ దళిత ద్రోహి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను మార్కెట్ చౌరస్తా నుండి తెలంగాణ చౌరస్తా వరకు జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి తెలంగాణ చౌరస్తా వద్ద దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ దళితులపై బీఆర్ఎస్ పార్టీ నాయకులకు గౌరవం ప్రేమ లేదని వారు మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశంలో చేసిన విధానం ద్వారా అర్థమవుతుందని కుల అహంకారంతో, ధన బలంతో బీఆర్ఎస్ గూండా ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి గతంలో కూడా ఇలానే ప్రవర్తించారని వాళ్ళ అధినాయకుడు కేసీఆర్ తెలంగాణ వచ్చిన వెంటనే దళితున్ని మొట్టమొదటి ముఖ్యమంత్రి చేస్తానని మాట ఇచ్చి దళితులను మోసం చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ కే చెందుతుందని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని మాట తప్పిన అలాగే ఎన్నో హామీలు ఇచ్చి దళితులను మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని దళితులపై చిన్నచూపు చూస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేను వాళ్ళ అధినేత కేసిఆర్ కచ్చితంగా దళిత బిడ్డలకు క్షమాపణ చెప్పాల్సిన బాధ్యత ఉందని దళితులను చిన్నచూపు చూస్తే కాంగ్రెస్ పార్టీ ఊరుకునే ప్రసక్తి లేదని వెంటనే బీఆర్ఎస్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి దళితులకు క్షమాపణ చెప్పాలని దళితుల స్పీకర్ను కించపరిచే విధంగా మాట్లాడిన జగదీశ్వర్ రెడ్డిని వెంటనే ఎమ్మెల్యే పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని బిఆర్ఎస్ నేతలు తమ వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, మంథని అసెంబ్లీ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి ఎల్లే శశిరేఖా-రామ్మూర్తి, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క- కొమురయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీలు ముత్యాల శ్రీనివాస్, కొప్పుల గణపతి, తీగల సమ్మయ్య, కన్నూరి నరసింగం, మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు, రామగిరి మండల యూత్ అధ్యక్షులు మోతుక్కర్ అవినాష్ గౌడ్, నాయకులు మట్టా రాజ్ కుమార్, రామగిరి మండలం మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కెక్కర్ల స్వరూప, రామగిరి మండల పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కాల్వల శంకర్, కొలిపాక సారయ్య, పుల్లెల కొమురయ్య, ఐఎన్టియూసి నాయకులు రామారావు, మచ్చ కుర్తి శ్రీనివాస్, వేగలపు శ్రీనివాస్ గౌడ్, బానోత్ ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బంకు మల్లేష్, మోత్కూరి నవీన్, బానోత్ ప్రవీణ్, పంజాల రాకేష్, కుంట చక్రి, నాడెం శీను, వేగోళపు సంతు, తాటి శీను, సెంటనరీ కాలనీ సోషల్ మీడియా పరిసవేనా సమ్మయ్య లు తదితరులు పాల్గొన్నారు.

## సంగీత దర్శకుడు రెహమాన్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్


ప్రముఖ సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్(58) ఆదివారం డీహైడ్రేషన్ కారణంగా ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చేరారు. ఆయనను చికిత్స అనంతరం కొన్ని గంటల తరువాత డిశ్చార్జ్ చేశారు. 'ఇప్పుడాయన ఇంటికొచ్చారు' అని ఆయన మేనేజర్ సెంథిల్ వేలన్ తెలిపారు. రెహమాన్ సోదరి రిహానా 'ఆయనకు ఏమి కాలేదు. ఆయన డీహైడ్రేషన్, గ్యాస్ట్రిక్ సమస్యలతో అనారోగ్యంగా ఉన్నారు, అంతే.' అని పిటిఐ వీడియోకు తెలిపింది. కాగా ఆయనకు మెడ నొప్పి కూడా ఉందని మేనేజర్ తెలిపాడు. రెహమాన్‌కు దూరంగా ఉంటున్న ఆయన భార్య సైరా కూడా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పైగా ఆమె తనను రెహమాన్ మాజీ భార్య అని పేర్కొనొద్దని, తాము విడాకులు ఇంకా తీసుకోలేదని, విడిపోలేదని ఓ ఆడియో స్టేట్‌మెంట్‌లో తెలిపారు. ఇదిలావుండగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె.స్టాలిన్ తాను హాస్పిటల్ డాక్టర్లతో మాట్లాడానని, రెహమాన్ ఆరోగ్యపరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నానని అన్నారు. రెహమాన్ బాగానే ఉన్నారని, త్వరగా కోలుకుని ఇంటికి వస్తారని ఓ సోషల్ మీడియా పోస్ట్‌ను కూడా స్టాలిన్ పెట్టారు.

# సంపాదకీయం

## ధాన్యం సేకరణలో ఏటా దగా !

ఏటా ధాన్యం అమ్మకాల్లో రైతులు నానా యాతన పడుతున్నారు. మద్దతు ధరలను మిల్లర్లు మింగేస్తున్నారు. దళారులు దగా చేస్తున్నారు. మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. దీంతో అన్నదాతలు అష్టకష్టాలు పడి పండించిన పంటలను అమ్ముకోవడంలో నానా కష్టాలు పడుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదు. ఏ ప్రభుత్వం వచ్చినా హడావిడి చేస్తోందే తప్ప రైతులకు అండగా నిలబడి ధాన్యం కొనేలా చేయలేకపోతోంది. కేంద్రం ఏనాడు కూడా సక్రమంగా ధాన్యం కొనేగోళ్లకు సంబంధించిన విషయాన్ని పట్టించుకోవడం లేదు. ఇకపోతే అన్నదాతల అవసరాలు, అమాయ కత్వాన్ని ఆసరాగా చేసుకొని దళారులు అందినకాడికి దండుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా అధికారులకు ముందే తెలిసినా.. ముందుచూపు లేకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుంది. పంట వేసిన తర్వాత సుమారు 3, 4 నెలల పాటు సమయం ఉంటుంది. కాని ఏటా పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతూనే ఉంది. ముందుచూపుతో పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించినా.. ఎలాంటి ప్రయోజనం ఉండదని రైతులు అంటున్నారు. దీనిని పాలకులు చోద్యంగా చూస్తున్నారు. పాలకులు తమ రాజకీయ విన్యాసాలకు ప్రజలను ఎలా మోసం చేస్తారో స్పష్టంగా కనిపిస్తోంది.తెలంగాణలో జిల్లాకో ఇద్దరు ముగ్గురు మంత్రులు ఉన్నా ఇదే దుస్థితి నెలకొంది. ఎపిలోనూ ధాన్యం మద్దతు ధరల కోసం రైతులు అగచాట్లు పడుతున్నారు. తేమ ఉందనో తాలు ఉందనో ఇబ్బందులు పెడుతున్నారు. దడవాయి లాంటి పద్దతి ఇక మరింత కృంగదీస్తోంది.ఇలా ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎప్పుడూ అన్యాయమే జరుగు తోంది. ఏటా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పంటలు చేతికి వచ్చినా సజావుగా కొనుగోళ్లు జరుగుతాయన్న భరోసా లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోళ్లు జరపాలని అప్పుడే అక్కడక్కడా ఆందోళనలు చేస్తున్నారు. మార్కెట్ కమిటీలు సక్రమంగా వ్యవహరిస్తే ఇలాంటి పరిస్థితి రాదు. కానీ ధాన్యం కొనుగోళ్లపై మాటలే తప్ప స్పష్టత ఇవ్వడం లేదు. పైకి మాత్రం ఆదేశాలు వచ్చాయని హడావిడి చేస్తున్నారు. రాజకీయపార్టీల బలాబలాల ప్రదర్శనగా రైతుల సమస్యలు ఉన్నాయి. వారికి అండగా ఉంటామన్న మాటలే తప్ప చేతల్లో కానరావడం లేదు. ఇప్పుడు ధాన్యం సేకరణ విషయంలో రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ ఆందోళనలకు దిగింది. అయినా మార్పు లేదు. గతంలో జాతీయ ధాన్యం సేకరణ విధానం కోసం రైతులు చేసిన పోరాటం కేంద్రంపై రాజకీయ పోరాటంగానే బిజెపి భావించింది. అయినా ధాన్యం సేకరణలో ఓ జాతీయ విధానం అన్నది నేటికీ రూపుదాల్చలేదు. కనీసం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో అయినా ధాన్యం సేకరణపై స్పష్టమైన విధానాలు అవలంబించేలా చర్యలకు డిమాండ్ చేయాలి. ఒక్క ధాన్యం కొనుగేళ్లే కాదు.. అనేకానేక విషయాల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిందే. దేశంలో ప్రధాని మోడీ విధానాల కారణంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. బతకడానికే కష్టపడుతున్నారు. ధాన్యం దిగుబడులు పెరుగుతున్నా ప్రజలకు ఆహారభద్రత దక్కడంలేదు. దేశంలో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరగుతున్నాయి. ఇటీవల బియ్యం ధరలు మళ్లీ పెరిగాయి. సన్నబియ్యం ధరలు ఏకంగా 68కి చేరువయ్యాయి. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలతో మొత్తంగా అన్ని సరకుల ధరలు పెరిగి సామాన్యులు నానాయాతనలు పడుతున్నారు.నిజానికి వ్యవసాయంపై జాతీయ విధానం రావాల్సిందే. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శక విధానం రావాలి. వ్యాయసాయ దిగుముతలను తగ్గించుకుని..ఎగుమతులను పెంచుకోవాలి. వంటనూనెలను దిగుమతిని ఆపేయాలి. దేశీయంగా నూనె గింజల ఉత్పత్తికి ప్రోత్సాహం ఇవ్వాల్సిందే. ఇవన్నీ చర్చించడానికి కేంద్రం పై అన్ని రాష్ట్రాలు కలసి ఒత్తిడి తేవాలి. జాతీయ పంటల విధానం కోసం పోరాడాలి. అన్ని రాష్ట్రాల్లో ఏకాభిప్రాయం రావాలి. కానీ అలా జగరడం లేదు. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారు చూసుకుంటు న్నారే తప్ప ప్రజలను పట్టించు కోవడం లేదు. పంజాబ్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరహాలోనే దేశమంతటా ఒకే విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్రం తెలిపింది. అయితే ఇందులో ఎవరిది తప్పు..ఎవరిది కరెక్ట్ అన్నది తేల్చాలి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ నేటిదాకా ఒకే విధానం అమల్లో ఉండడం వల్ల ధాన్యం సేకరణలో మార్పులు చోటు చేసుకోవడం లేదు. రాష్ట్రాలుతమ అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తున్నాయని కేంద్ర అధికారులు చెబుతున్నారు. జాతీయవిధానం కావాలంటే అందుకు ప్రత్యామ్నాయంగా ఆయా రాష్ట్రాలను కలుపుకుని పోరాడాలి. వరి కొనుగోళ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విమర్శల పర్వం ఇకముందు తగదు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని.. రైతులకు భరోసా కల్పించాలి. అనేకచోట్ల మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు వరికి ప్రత్యామ్నాయ పంటలను కూడా సాగు చేస్తున్నారు. పలు జిల్లాల్లో భారీగా ఆరుతడి పంటలను ఎక్కువగా సాగు చేశారు. ఇందులో ప్రధానంగా జొన్న, మొక్క జొన్న, శనగ, పత్తి తదితర పంటలు సాగయ్యాయి. ఈసారి వాతావరణ పరిస్థితులు అనుకూలించడం, సరిపడా నీటితడులు అందడంతో దిగు బడులు ఆశాజనకంగానే కనిపిస్తు న్నాయి. ప్రతీసారి కొనుగోళ్ల పక్రియ ఆలస్యం కావడంతో సగంపంట దళారుల పాలవుతూనే ఉంది. ఈసారి కూడా అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సగం పంట అమ్మిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదు. . ఇప్పటికే పంట నూర్పిడి చేసిన రైతులు.. బయట మార్కెట్‌లో దళారులను ఆశ్రయించి దిగుబడులను అమ్మేసుకుంటున్నారు. దళారులు ఇంటికే వచ్చి రైతులను మభ్యపెడుతూ తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చివరి నిముషంలో కొనుగోళ్లు చేపట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇకనైనా సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ధాన్యం సేకరణపై స్పష్టమైన విధానం అవలంబించి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

# పౌర సమాజమా.. ఇప్పుడేమంటావ్?



ప్రతివారినీ ఆత్మవిమర్శ చేసుకోవాలని డిమాండ్ చేసే తెలంగాణ 'పౌర సమాజం' ఇప్పుడు తానే ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలేమో! ఒక పౌర సమూహంగా తెలంగాణ ఎక్కడో ఒకచోట ఒక ఫైన్ బ్యాలెన్స్ కోల్పోయినట్టు మాత్రం గత ఏడాదిగా స్పష్టంగా కనిపిస్తున్నది. ఎలాగో ప్రతి అంశాన్ని కేసీఆర్ ప్రభుత్వంతో పోల్చటం ఇష్టం కాబట్టి, వివిధ అంశాల పట్ల మార్పు తర్వాత, మార్పు ముందు వారి వైఖరిని కూడా పోల్చుకుంటే, పరిశీలించుకుంటే బాగుంటుందేమో. కేసీఆర్ ప్రభుత్వ పనితీరును ప్రశ్నించడానికి అనేక ప్రశ్నించే గొంతుకలు ఏ పారామీటర్స్ ఐతే నిర్మించుకున్నాయో, అవే ప్రమాణాలను ఇప్పుడున్న ప్రభుత్వానికి వర్తింపజేస్తున్నారా? 'సరే, రాజకీయాలు స్తబ్ధంగా ఉండవు, వేర్వేరు కారణాల వల్ల ఒక పార్టీకి అంతో ఇంతో మద్దతుగా, లేదా ఒక భావజాలానికి మద్దతుగా నిలబడవలసి వస్తుంది.' కనీసం ఇటువంటి వివరణ అయినా ఇవ్వాలి కదా? ఒకవేళ ఇటువంటి వైఖరి తీసుకున్నా కూడా కాస్త నర్మగర్భితంగా కూడా ఉండొచ్చు. అయినా, పౌర సమాజానికి మన సొసైటీలో ముఖ్యమైన స్పేస్ ఉన్నది. ఇందుకు కారణం వారొక ప్రజాస్వామిక దృక్పథంతో ప్రజల శ్రేయస్సు, ఆకాంక్షల గురించి ఆలోచిస్తారు, కోరుకుంటారు. అందుకోసం అవసరమైతే ప్రభుత్వాలను ప్రశ్నిస్తారు కాబట్టి. తెలంగాణ సాధనలో, నిర్మాణంలో, ప్రజాస్వామ్య పరిరక్షణలో, పౌర హక్కుల విషయంలో ఇప్పటిదాక మన పౌర సమాజం సాధించిన విజయాలు అన్నీ ఇన్నీ కావు. కానీ, ఇప్పుడున్న నేపథ్యంలో మాత్రం, వ్యక్తిగత ద్వేషం, కక్షపూరితమైన ధోరణే వారి వైఖరిని డిఫైన్ చేస్తున్నట్టు అనిపిస్తుంది. వారు ప్రదర్శించే వైఖరికి ఇంకొక కారణం కూడా ఉండొచ్చు. వారు ఏరి కోరి తెచ్చుకున్న ప్రభుత్వమే అతి తక్కువ సమయంలో ఇంత దివాలాకోరుతనం ప్రదర్శిస్తున్నప్పుడు, నిరాశా నిస్పృహలకు గురై ప్రజలకు వారి జవాబుదారీతనాన్ని దాటవేయడానికి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం చెందినప్పుడల్లా దాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి కూడా ఆపాదించడం తప్ప వారు చేయగలిగింది ఇంకేముంటుంది? నిజానికి ఇదొక ఆత్మ సమర్థన వైఖరి. ఇటువంటి వైఖరి వారి పక్షపాత ధోరణికి నిదర్శనం. ప్రతిపక్షంగా ఉన్న పార్టీకి ప్రభుత్వంలో ఉండే పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు లేదనటం వారి మేధో సంక్షోభానికి ప్రతిబింబం. ఇప్పుడేమో ప్రతిపక్షానికి మాట్లాడే నైతిక హక్కే లేదనటం హేతుబద్ధమేనా?, అస లు అది ప్రజాస్వామ్య దృక్పథమేనా? ఇదే లాజిక్ జాతీయ రాజకీయాలకు వర్తిస్తే, కాంగ్రెస్‌కు ఈ దేశంలో, ఏ ఒక్క రాష్ట్రంలో నైనా ప్రశ్నించే నైతిక హక్కుంటుందా? దేశంలో బీజేపీకి అనుకూలంగా ఉన్న కొంతమంది బీజేపీని ప్రశ్నించినప్పుడల్లా నెహ్రూను, లేదా కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్లలో చేసిన అఘాయిత్యాలను ఎలాగైతే ఎత్తిచూపించి వారి ప్రభుత్వ మనుగడను సమర్థించు కుంటారో, 'చైతన్యవంతమైన మన పౌర సమాజం' కూడా అదే మోడల్‌ను ఫాలో అయితే ఎలా? అధికారం లో ఉన్నదా! లేదా! అన్నదానితో సంబంధం లేకుండా, ప్రతిపక్షంలో ఉన్న పార్టీని పదే పదే టార్గెట్ చేస్తుంటే, అది అహంకారం, కక్ష అవుతుంది. అదే అధికారంలో ఉన్నవారితో చేస్తే అది ప్రజల కోసం పోరాటం అవుతుంది, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటమవుతుంది.

## భవిష్యత్ ఎజెండా సిపిఎస్ రద్దు

### ప్రధాన అంశంగా లెఫ్ట్ పార్టీల గుర్తింపు

న్యూఢిల్లీ : సిపిఎస్ రద్దు ఇప్పుడు ఎన్నికల ఎజెండాగా మారింది. ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలకు లెఫ్ట్ పార్టీలతో పాటు అన్ని వర్గాలు మద్దతుగా నిలుస్తున్నాయి. మహారాష్ట్ర, జార్ఖండ్‌లో కూడా దీని ప్రభావం కనిపిస్తోంది. ఈ క్రమంలో ఉద్యోగులు ఎవరివైపు మొగ్గు చూపుతారన్న ఆసక్తి పెరిగింది. ఈ రెండు రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు అంశాన్ని ఎజెండా పైకి తెచ్చారు. ఇక్కడ బిజెపి ఓటమి పాలైతే సిపిఎస్ రద్దుకు సానుకూల పరిస్థితి ఏర్పడవచ్చు. ఇప్పుడు దేశంలో ఓపిఎస్ అమలవుతున్న రాష్ట్రాల సంఖ్య ఐదుకు చేరింది. జమిలి ఎన్నికలు వస్తే సిపిఎస్ సమస్యను ఎన్నికల ఎజెండాగా మార్చాల్సిన అవసరముంది. ఇక్కడ కూడా ప్రధానంగా ఓపిఎస్ అమలుకు మోకాలు అడ్డం పెడుతున్న పార్టీ బిజెపి. మిగతా పార్టీలపై ఒత్తిడి పెంచగలిగితే సిపిఎస్ రద్దుకు గట్టి హామీ పొందగల అవకాశం వుంది. జాతీయస్థాయిలో జమిలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్నది. జాతీయ ఎన్నికలతో పాటు అన్ని రాష్ట్రాల్లో శాసనసభలకు ఒకేసారి ఎ÷-నికలు నిర్వహిస్తే సిపిఎస్ వేడి తగలక మానదు. ఎన్నికల్లో ఆశించిన విధంగా సిపిఎస్ రద్దుకు కట్టుబడిన ప్రభుత్వాలు వచ్చినట్లైతే, సిపిఎస్ రద్దు విషయాన్ని ప్రధాన రాజకీయ పార్టీలు విస్మరించలేని ఒక అనివార్య పరిస్థితి ఏర్పడుతుంది. సిపిఎస్ రద్దు కావాలంటే దేశంలో ఈ సానుకూల పరిస్థితులే సమకూరాలి. ప్రస్తుత మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో సీన్ రివర్స్ కాక తప్పదని లెఫ్ట్ పార్టీలు అంచనా వేస్తున్నాయి. అయితే ఈ అంచనాలు వాస్తవ రూపం దాల్చాలంటే, జమిలి ఎన్నికలకు ముందు ఆయా రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున సిపిఎస్ వ్యతిరేక ఉద్యమం ఊపందుకోవాలి. అందు కోసం సదస్సులు, సెమినార్లు, ధర్నాలు, ఆందోళనలు అవిశ్రాంతంగా జరుగుతూనే వుండాలి. చిన్న చిన్న అవరోధాలకే ఆగిపోకూడదు. పాలక వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడుకోవడం కోసం ఎంతకైనా తెగిస్తాయి. సిపిఎస్ వ్యతిరేక ఉద్యమాన్ని జగన్ ప్రభుత్వం అణచివేసిన తీరు దీనికి ఉదాహరణ. కాబట్టి జావగారిపోవడం కాదు. తట్టుకొని నిలబడాలి. అందుకు ఐక్య కార్యాచరణ అత్యవసరం. ఉద్యోగులు వారి సంఘాల మధ్య పూర్తిస్థాయి ఐక్యత సాధించడంతో పాటు కార్మిక సంఘాల సహకారాన్ని కూడా తీసుకోవాలి. వాస్తవా నికి సిపిఎస్ చట్టం కాకుండా 2004 నుండి దాదాపు దశాబ్ద కాలం పాటు పార్లమెంట్‌లో పోరాడింది వామపక్షం. కాబట్టి సిపిఎస్ వ్యతిరేక ఉద్యమానికి వామపక్ష పార్టీలు, వాటి ఆధ్వర్యంలోని ప్రజాసం ఘాలు నిజమైన మిత్రులు. ఈ విధమైన విశాల మద్దతు కూడగట్టగలిగితేనే ఉద్యోగుల సిపిఎస్ రద్దు కల నెరవేరుతుంది. కాబట్టి ఉద్యోగులు, వారి సంఘాలు ఈ దిశగా ఆలోచించి ఆచరణకు పూనుకో వడం నేటి కర్తవ్యం. అందుకు సిపిఎం ఎప్పటికీ పోరాడుతుందని ఆ పార్టీ నేతలు హామీ ఇస్తున్నారు.

## లోయలోపడిన ఐఐటీ విద్యార్థులున్న బస్సు.. పది మందికి గాయాలు



గ్యాంగ్‌టక్: ఐఐటీ విద్యార్థులతో వెళ్తున్న బస్సుపై డ్రైవర్ అదుపుకోల్పోయాడు. దీంతో అది లోయలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో పది మంది గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సిక్కింలోని మంగన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం రాత్రి 9.30 గంటల సమయంలో ఐఐటీ ధన్‌బాద్ విద్యార్థులతో వెళ్తున్న బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దారా అటవీ ప్రాంతంలోని పక్షేప్ సమీపంలో ఆ బస్సు ప్రమాదానికి గురైంది. వంద అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లి బోల్తాపడింది. కాగా, బస్సు ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు, భద్రతా సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో డ్రైవర్‌తో సహా పది మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. గాయపడిన విద్యార్థుల్లో నలుగురు మహిళలు ఉన్నట్లు చెప్పారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో గ్యాంగ్‌టక్‌లోని ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. మిగతా విద్యార్థులకు మంగన్‌లోని హాస్పిటల్‌లో చికిత్స అందించినట్లు వెల్లడించారు.

## సీఎం పర్యటన సందర్భంగా స్కూళ్ల మూసివేత

### డిసెంబర్ 14వ తేదీ రెండో శనివారం సెలవు తీసివేత

రాజన్న సిరిసిల్ల : సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా.. ప్రయివేటు బడులకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు ఆయా ప్రయివేటు స్కూళ్ల యాజమాన్యాలు అధికారికంగా పిల్లల తల్లిదండ్రులకు మేసేజ్‌లు పంపారు. ఈ నెల 20న సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా.. మా పాఠశాల వాహనాలను సభకు పంపిస్తున్నాం. ఈ కారణంగా విద్యార్థులకు సెలవులు ప్రకటిస్తున్నాం. డిసెంబర్ 14న రెండో శనివారం రోజున సెలవు ఉండదని, ఆ రోజు పాఠశాలలు పని చేస్తాయని యాజమాన్యాలు పేర్కొన్నాయి. రాజన్న సిరిసిల్ల డీఈవో జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వస్తే స్కూళ్ళు మూయడమేంటి..? అని పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ చేసే నిర్వాకానికి విద్యార్థులు బలవ్వాలా..? అంటూ కాంగ్రెస్ నియతృత్వ పాలన, వికృత చర్యలపై మండిపడుతున్నారు. అర్థం పర్థం లేని కాంగ్రెస్ చేష్టలతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక నిన్న హనుమకొండలో కాంగ్రెస్ సభ జరిగిన విషయం తెలిసిందే. ఈ సభ నేపథ్యంలో హనుమకొండలోని ప్రయివేటు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. గతంలో వరంగల్‌కు మోదీ, కేసీఆర్ వెళ్లినప్పుడు కూడా ఏ ఒక్క పాఠశాలకు కూడా సెలవు ప్రకటించలేదు. కానీ రేవంత్ మాత్రం తన సభలకు ప్రయివేటు స్కూళ్ల బస్సులను వాడుకోవడంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. కుల గణన కోసం ఒంటి పూట బడులు నిర్వహిస్తున్న రేవంత్ ప్రభుత్వంపై పలువురు నిప్పులు చెరిగిన విషయం తెలిసిందే.

## విద్యార్థిడిని కరిచిన పాము

### ఆస్పత్రికి తరలించిన ప్రిన్సిపాల్

హైదారాబాద్ : నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం మూసీ ప్రాజెక్టు దగ్గర గల జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల వసతి గృహంలో ఉండే గణేష్ అనే విద్యార్థికి పాము కరిచింది. విషయం తెలుసుకున్న పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థిని హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతున్నాడు. కాగా, గురుకులాలను ప్రభుత్వం గాలికి వదిలేయడంతో విద్యార్థులు ఎప్పుడు ఏం జరుగుతుందేమోనని బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. మరికొంత మంది విద్యార్థులు గురుకులాలను వదిలి ఇంటి బాటపడుతున్నారు. సంవత్సర కాలంలోనే గురుకులాలను ఇరవేండ్ల వెనక్కి తీసుకెళ్లిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విద్యార్థి సంఘాలు, మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కార్తీకంలో నిత్య దీపోత్సవాలు


తిరుపతి : వైష్ణవం, శైవం, శాక్తేయం తదితర సర్వ సంప్రదాయాలకు కార్తీకమాసం శ్రేష్టమైనది. ఈ మాసంలో దైవ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వందల రెట్లు అధికంగా ఫలితం కలుగుతుందని స్వామిజీలు ఉద్ఘాటించారు. ఏటా తిరుపతిలో అత్యంత వైభవంగా కార్తీక మహాదీపోత్సవం నిర్వహిస్తారు. ఈ యేడు కూడా భారీ సంఖ్యలో భక్తులు హాజరై సామూహిక దీపారాధన చేశారు. ఇక తిరుమలతో పాటు, పద్మావతి అమ్మవారి దేవాలయ ప్రాంగణాల్లో నిత్యం దీపోతసవం కన్నుల పండువుగా సాగుతోంది. దపాన్ని వెలిగిస్తే మనలోని అజ్ఞానం అనే అంధకారం తొలగి జ్ఞానం అనే వెలుగు ప్రకాశిస్తుం దంటారు. పవిత్రమైన కార్తీక మాసంలో దీపోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.శివ కేశవుల వైశిష్ట్యం, దీపం ప్రాముఖ్యత, దీపారాధన వల్ల అజ్ఞానమనే చీకటిని పారద్రోలి ప్రజల హృదయాల్లో ఆధ్యాత్మిక జ్ఞానదీపాలు వెలిగించాలని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ఈ సందర్భంగా భక్తులు ప్రార్థిస్తున్నారు. దైవనామాన్ని జపిస్తే దీర్ఘాయువు కలుగుతుందంటారు. దీపోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీనివాసుని కటాక్షం కలగాలని కోరుకుంటారు. కార్తీక పౌర్ణమి రోజున భక్తులతో దీప మంత్రం మూడుసార్లు పలికిస్తూ సామూహిక లక్ష్మీ నీరాజనం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులందరూ ఒక్కసారిగా చేసిన దీపారాధనతో తిరుపతి ప్రాంగణం వెలుగుతో నిండిపోయింది.



ఆధ్యాత్మికం

# సలహాదారుల నియామకపు నోటిఫికేషన్ రద్దు చేయాలి

## - సింగరేణికి హెచ్ఎంఎస్ వినతి




**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** రాజకీయ వత్తిళ్ళకు మనకున్న విధి విధానాలను మార్చకండి సార్ అని కోరుతూ.. హెచ్.ఎం.ఎస్. ప్రధాన కార్యదర్శి జెబిసిసిఐ సభ్యులు రియాజ్ హమ్మద్ సింగరేణి ఛైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ను ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. 40 వేల మంది పర్మనెంట్ కంపనీ కార్మికులు, 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులున్న సంస్థలో సామర్థ్యం కలిగిన యాజమాన్యం పరిపాలనలో, నిర్దేశిత లక్ష్యాలను అధిగమిస్తూ.. ప్రగతిపథంలో దూసుకువెళుతున్న సంస్థలోకి 60 ఏళ్లు దాటిన బయటి వ్యక్తులకు సలహాదారులుగా నియమించడం పెత్తనం ఇవ్వడమే గాని మరోటి కాదని ఆయన వ్యాఖ్యానించారు. గత అనుభవంతో మనం చాలా నేర్చుకోవాల్సి ఉందని, ఉదాహరణకు ఒక ఎంపీ ఫోన్ లేపలేదని ఆరోపణలు చేసి, గత ప్రభుత్వం మెడికల్ బోర్డు లో నిమ్స్, ఉస్మానియా డాక్టర్లను నియమించడం వల్ల జరిగింది ఏమిటనే విషయం మీకు తెల్సిందేనన్నారు. ఎక్కడో ఏదో చేశారని, వారిని సంస్థ పరిపాలన విభాగంలో సలహాదారులుగా నియమించుకునే అవసరం లేదని, అంతేకాకుండా సంస్థ డబ్బు కూడా వృదాచేయడమే అవుతుందని హెచ్.ఎం.ఎస్ భావిస్తుందన్నారు. వీటన్నిటినీ పరిగణంలోకి తీసుకుని, కార్మికుల, అధికారుల నిరసనలు, వ్యతిరేకతలను దృష్టిలో ఉంచుకుని, సి.ఎం.ఎస్ మైనింగ్లో గాని, సెక్యూరిటీ విభాగంలో గాని, ఇంజనీరింగ్ విభాగంలో గాని సలహాదారుల నియామకపు నోటిఫికేషన్ ను రద్దు చేయాలని రియాజ్ సిఎండి ని ఆ ప్రకటనలో కోరారు.

# రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ఉద్యమించాలి

## - జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్



**ధర్మపురి, మార్చి 16, (ది క్రైమ్ న్యూస్):** రాజ్యాధికారమే లక్ష్యంగా రాష్ట్రంలో బీసీలు ఉద్యమించాలని జగిత్యాల జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్ అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ల కోసం చేపట్టనున్న బీసీ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు పలకాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్ అన్నారు. మండలంలోని నేరెల్ల గ్రామంలో ఆదివారం బీసీ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంను ఆయన నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులు పెద్ద ఎత్తున పోటీ చేసి సత్తా చాటాలని, జెండా మోసేవాడే జెండా ఎగురవేయ్యాలి అనే నినాదంతో బీసీలు ముందుకు సాగాలని రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు శ్యామల మధుకర్, బొడిగే రాజేందర్, తొగిటి సంతోష్, అలకుంట లక్ష్మీరాజం, ధావన్ పెల్లి రాజు, పాదం నరేష్, మెడి మహేష్, కాశెట్టి రమేష్, గండికోట శ్రీధర్, రాజరపు నాగేందర్, నేతలు పాల్గొన్నారు.

# బుగ్గారం సర్పంచ్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయండి

## - ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్..

**జగిత్యాల, ప్రతినిధి ( ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మూల సుమలత పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామ పంచాయతీలో భారీగా నిధులు దుర్వినియోగం అయిన కారణంగా చుక్క గంగారెడ్డి పిర్యాదుల మేరకు లోకాయుక్త న్యాయస్థానం యొక్క జస్టిస్ సి. వి.రాములు గత డిసెంబర్ 6న జడ్జిమెంట్ జారీ చేశారు. బుగ్గారం గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం, అవకతవకలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జడ్జిమెంట్ లో ఆదేశించారు. వ్యక్తిగతంగా నిధుల దుర్వినియోగాన్ని పరిశీలించి తగు కఠిన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్‌ను లోకాయుక్త జస్టిస్ సి.వి.రాములు జారీ చేసిన ఉత్తర్వులలో ఆదేశించారు.లోకాయుక్త తీర్పు ప్రకారం నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ బుగ్గారం తాజా మాజీ సర్పంచ్ మూల సుమలత పై క్రిమినల్ కేసు నమోదు చేయుటకు బుగ్గారం మండల పంచాయతీ అధికారికి ఈనెల 10న జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రిమినల్ కేసులపై తీసుకున్న చర్యల వివరాలను ఏడు రోజులలోగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు.కాగా... మండల పంచాయతీ అధికారి అఫ్జల్ మియా గత వారం రోజుల నుండి కాలక్షేపం చేస్తూ నేటికీ ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు చేయక పోవడం పలు అనుమానాలకు, పలు ఆరోపణలకు దారి తీస్తోంది.గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంలో ఎంపీఓ అఫ్జల్ మియా కూడా వాటా దారుడేనని పిర్యాదు దారుడు చుక్క గంగారెడ్డి ఆరోపించారు. గతంలోనే ఎంపీవో పలు ఆరోపణలు ఎదుర్కొన్నారని ఆయన వివరించారు. స్వయంగా జిల్లా కలెక్టర్ కు ఎంపిఓ పై ఆధారాలతో సహా పిర్యాదులు కూడా చేయడం జరిగిందని పిర్యాదు దారుడు చుక్క గంగారెడ్డి తెలిపారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ-పీవీరావు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 16:** సెంటినరీ కాలనీ మార్కెట్ చౌరస్తాలో ఎస్.ఎస్. ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆదివారం రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి శుభ పరిణామం అన్నారు. వేసవికాలంలో బాటసారిలకు తాగునీరు అందించడం ఒక గొప్ప వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.వాటర్ ప్లాంట్ నిర్వాహకులు కట్టెకొల్ల ఓదేలు-లక్ష్మీ, కట్టెకొల్ల.వాసు- సాత్విక కట్టెకొల్ల సాయి, తన్నీరు ప్రదీప్, మేకల రాంచందర్, సారంగఫణి, రఘు గౌడ్,పిట్ల రాజయ్య,ఎదులసది, శంకర్,ఐలవేన చందు,ప్రసాద్తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్మింగ్ చేయడం వల్ల శారీరక, మానసిక ఉల్లాసం ఉంటుంది

## • సింగరేణి జీఎం బి.వెంకటయ్య



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** స్థానిక "నిమ్" లో కొంత కాలంగా మరమత్తుల నిమిత్తం మూసి ఉన్న స్విమ్మింగ్ పూల్ ను, సింగరేణి రామగుండం రెండవ ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ఆదివారం పుణ:ప్రారంభించారు. ఉదయం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జీఎం ముఖ్య అతిథిగా పాల్గొని, మరమత్తులు పూర్తి చేసి, కోతులు రాకుండా మేష్ ఏర్పాటు తో ముస్తాబు చేసిన స్విమ్మింగ్ పూల్ ను లాంచన ప్రాయంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ స్విమ్మింగ్ పూల్‌ను నిమ్‌లో యాజమాన్యం నిర్వహించే శిక్షణల కు వచ్చే అధికారులు, ఇతర అధికారులు, వారి కుటుంబ సభ్యులు వినియోగించుకునే విధంగా ఏర్పాటు చేయడమైనదని అన్నారు. వేసవి కాలంలో పిల్లలకు, పెద్దలకు స్విమ్మింగ్ చేయడం వల్ల, శారీరకంగా, మానసికంగా, ఎంతో ఉల్లాసంగా ఉంటుందన్నారు. ఇక సింగరేణి సంస్థ యాజమాన్యం ఉత్పత్తినే కాకుండా, సంక్షేమానికి కూడా లక్షలాది రూపాయల వ్యయాన్ని వెచ్చిస్తుందన్నారు. ఈ స్విమ్మింగ్ పూల్ ను అందరూ వినియోగించు కోవాలని జిఎం వెంకటయ్య కోరారు. తదనంతరం ఆయన స్విమ్మింగ్ చేసి తోటి అధికారులను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమములో ఓసిపి.త్రీ ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, వకీల్ పల్లి ఏజెంట్ ఎన్.నెహ్రూ, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఏజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, ఏరియా ఎస్ఓ టు జీఎం ఎం.రాముడు, నిమ్ ఇంచార్జ్ ఎస్డీఎం. హుస్సైనీ, డిజిఎం సివిల్ ధనుంజయ, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, రక్షణ అధికారి సంతోష్ కుమార్, గ్రూప్ ఇంజినీర్ చంద్ర శేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఎస్ఇ బేస్ వర్క్ షాప్ జనార్ధన్, సివిల్ ఇఇ లు వినయ్ సాగర్, ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్, సర్వే అధికారి ఫణింద్రా, జెఇ సివిల్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# భూకంపం పగుళ్ళు కాదది... ఓసిపి-టు బ్లాస్టింగ్ పగుళ్ళు

- ఎక్కడ లేని పగుళ్ళు ఓసిపి-టుకు క్వారీకి చేరువుగా ఉన్న రాజాపూర్‌లోనే
- బ్లాస్టింగ్ జరిగే సందర్భంలో రాజాపూర్ గ్రామంలో సింగరేణి అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది ఎందుకు
- సింగరేణి అధికారుల పట్ల రాజాపూర్ గ్రామ ప్రజల ఆగ్రహం వ్యక్తం







**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 16:** సింగరేణి సంస్థ నిర్వహించే బ్లాస్టింగుల కారణంగా రాజాపూర్ గ్రామ రొడ్డు కుంగుబాటుకు గురైతే దానిని సింగరేణి అధికారులు వక్రీకరించి భూకంపం మూలంగా వచ్చిన పగుళ్ళు గా చెప్పడాన్ని రాజాపూర్ గ్రామ ప్రజలు ఖండించారు. ఇదే నిజమైతే మంథని నియోజక వర్గంలో ఎక్కడ లేని పగుళ్ళు ఓసిపి-టు కు చేరువుగా ఉన్న రాజాపూర్ లోనే ఎందుకు సంభవించిందని సింగరేణి అధికారులు బదులివ్వాలని గ్రామ ప్రజలు అన్నారు. గ్రామం క్వారీకి దగ్గర లేనపుడు గ్రామం లో రాళ్ళు పడనపుడు బ్లాస్టింగ్ జరిగే సందర్భంలో రాజాపూర్ గ్రామంలో సింగరేణి అధికారులు సెక్యూరిటీ సిబ్బంది ని రాజాపూర్ గ్రామంలో ఎందుకు ఉండనిస్తున్నారో తెలియజెప్పాలని ప్రజలకి సింగరేణి అధికారులు తెలియజేయాలన్నారు సింగరేణి అధికారులు రాజాపూర్ గ్రామ ప్రజలకి ఇబ్బందులను కలిగించడమే గాక జిల్లా కలెక్టర్ కి సైతం తప్పుడు నివేదిక లను అందించారని దానిపై ఎలాంటి విచారణ జరపకుండా కలెక్టరు కూడా వంతపాడు తున్నట్లుగా వ్యవహరించడాన్ని ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. జిల్లా పాలనాధికారే ఇలా వ్యవహరిస్తే తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో అర్ధం కావడం లేదంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేసారు.ఇలా అధికారులను సైతం మభ్యపెట్టే విధంగా వ్యవహరించిన సింగరేణి అధికారుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేసారు. మానవహక్కుల ను కాలరాస్తూ సింగరేణి అధికారులు రాక్షసనందం పొందుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేసారు. రాజాపూర్ గ్రామానికి న్యాయం చేసి గ్రామాన్ని పూర్తిస్థాయిలో నిర్వాసిత గ్రామం గా ప్రకటించి గ్రామ న్యాయం చేయాలని ప్రజలు తెలియజేసారు. కలెక్టర్ ప్రజలకు న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పద్మశాలి చేనేత సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా మోతె విక్రమ్



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** తొర్రూరు పట్టణ కేంద్రం లోని పద్మశాలి బజారులో ఆదివారం తొర్రూరు పద్మశాలి చేనేత సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన మోతె విక్రమ్, ప్రధాన కార్యదర్శి పెండెం వెంకన్న, కోశాధికారిగా మోతె శ్రీనివాస్ లను ఆ సంఘం పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పద్మశాలి కులస్తులకు ప్రభుత్వం నుండి రావలసిన అన్ని సంక్షేమ పథకాలు అందజేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెండెమ్ రమేష్, రేగొండ వెంకటేశ్వర్లు, పెండెం పెద్ద ఉప్పలయ్య, జంజిరాల నాగరాజు, జిల్ల అశోక్ , సదాశివుడు, పెండెం చిన్న ఉప్పలయ్య, కొండబత్తుల శ్రీనివాస్, జంజిరాల శ్రీనివాస్, తాటి జగదీష్, చంద రాజు, వెలిగేటి నాగేందర్, మోతె సురేష్, తాటి నాగరాజు, మోతె లక్ష్మణ్, మార్గం ఉపేందర్, మోతె సోమన్న, జంజిరాల ఉపేందర్, రేగొండ రామకృష్ణ, పాము వెంకట సోములు, బత్తుల జనార్ధన్, కొండబత్తుల ఈశ్వర్, చందా సోమనాథం, రేగొండ రవి, ఉపేందర్, వెలిగేటి సత్యం, పంపాన మహేష్, తుమ్మ కుమార్, దుస్స వెంకటయ్య, జంజిరాల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుని తెప్పోత్సవ వేడుకలు

**ధర్మపురి, మార్చి 14, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తెప్పోత్సవం, డోలోత్సవం వేడుకలను ఆలయ అధికారులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయ సాంప్రదాయం ప్రకారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులను ప్రధానాలయం నుండి వేదపండితులు మంత్రోచ్చారణలు కావించగా, మంగళ వాయిద్యాల నడుమ జయజయ ద్వానాలతో భక్త జనులు తోడురాగ స్వామి వారి ఉత్సవ మూర్తులను ఆలయంలో నిత్య కృత్యమై సేవ మోసే బోయిలు (గంగపుత్రులు) స్వామి వారిని ఊరేగింపుగా బ్రహ్మపుష్కరిని అయిన కోనేరులోకి ఉత్తర ద్వారం గుండా లోనికి తెచ్చి కోనేరులోని హంస వాహనంపై ఉత్సవ మూర్తులను ఆసీనులను చేశారు. భక్త జనం సందోహం నడుమ శ్రీ ధర్మపురి వెంకటేశ్వర స్వామి గోవిందా గోవింద అంటూ భక్తులు కరచాలన ధ్వనులు చేస్తూ ఉండగా స్వామివారు ఐదు ప్రదక్షిణలు పూర్తిచేశారు. అనంతరం బ్రహ్మపుష్కరనిలోని మండపంలో భక్తుల దర్శనార్థం ఆలయ అధికారులు ఊయలలో డోలోత్సవం నిర్వహించారు. స్వామివారి దర్శనానికి వివిధ ప్రాంతాలనుండి భక్తులు బారులు తీరగా తమ ఇష్ట దైవం అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి బుక్కాగులాల్ చల్లుతూ తమ భక్తి ప్రపత్తిని చాటుకున్నారు. ఈ డోలోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ, విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొనగా ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడిగా జక్కు రవీందర్, కమిటీ సభ్యులు గా ఎదులపురం మహేందర్, బాదినేని వెంకటేష్, బొల్లారపు పోచన్న, గుడ్ల రవీందర్, కొమురెల్లి పవన్ కుమార్, మందుల్ల మల్లేష్, నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్, సంబేట తిరుపతి, స్థంబంకాడి గణేష్ కుమార్, వొజ్జల సౌజన్య, అవ్వ సుధాకర్ లు కమిటీ సభ్యులుగా హాజరు కాగా ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సంగన బట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణాధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్, సీనియర్ నాయకులు చిల్ముల లక్ష్మణ్, సింహారాజు ప్రసాద్, జక్కు రవీందర్, రమేష్, అశెట్టి శ్రీనివాస్, సుముఖ్, మొగిలి, సాగర్, షౌకత్, పోచన్న, అప్పం తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ నాయకుల దిష్టిబొమ్మ దగ్ధం ..

**ఇల్లందకుంట మార్చు 16 (ది క్రైమ్ న్యూస్):** ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ నాయకులు దిష్టిబొమ్మకు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ అధికారం పోయాక మతి స్థిమితం లేకుండా వ్యవహరిస్తోంది.స్పీకర్ పైన చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండించారు. శాసన సభలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ ప్రోద్భలంతో స్పీకర్ పైన చేసిన అనుచిత వ్యాఖ్యల కు నిరసన తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ అధికారం లేకుండా ఉండలేకపోతోంది. బీఆర్ఎస్ 10 సంవత్సరాల రాబందుల పాలన, వారి ప్రజా వ్యతిరేక విధానాలను త్రుంగలో తొక్కి, బీ ఆర్ ఎస్ అన్యాయాల అక్రమాల నుంచి తెలంగాణను విముక్తి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు ప్రజలు అవకాశం ఇచ్చారు. దీన్ని బీ ఆర్ ఎస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రజా నిర్ణయాన్ని స్వాగతించి అభివృద్ధిలో కలిసి రాకుండా నిత్యం శాపనార్థాలు పెడుతున్నారు. అబద్ధాలతో రాష్ట్రాన్ని తప్పు దోవ పట్టిస్తున్నారు. ఈ రోజు అసెంబ్లీ సాక్షిగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో స్పీకర్ గారిని సైతం హేళన చేస్తూ, ఏకవచనంతో దూషిస్తూ, సభను, స్పీకర్ ను అవమానిస్తున్నారు. వీళ్ళ ఆగడాలను తెలంగాణ సమాజం గమనిస్తుంది. బీఆర్ఎస్ పార్టీకి అధికారం తప్ప ఇంకో లక్ష్యం లేదు, ప్రజలంటే గౌరవం లేదు, రాజ్యాంగ వ్యవస్థలంటే నమ్మకం లేదు, రాజ్యాంగ బద్దంగా ఉన్న స్పీకర్ అంటే కనీస గౌరవం లేదు., ఈ రకంగా కేవలం అధికారం కోసం సభలో మరియు బయట ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ వారి పైశాచిక ఆనందాన్ని పొందే ప్రయత్నం చేస్తున్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే మొద్దు నిద్ర వీడాలి., ఫామ్ హౌజ్ నుంచి బయటికి రావాలి, ఇదేనా మీ ఎమ్మెల్యేలకు తెలంగాణ భవన్ లో సమావేశం పెట్టి ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులుగా పని చేయండని హిత బోధ చేశారా అని కెసీఆర్ గారిని అడుగుతున్నాం. తెలంగాణ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ ఇలాంటి కుయుక్తుల్ని, కపట నాటకాలను ఆపకపోతే కాంగ్రెస్ పార్టీ సైనికులుగా బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పే కార్యక్రమాలను తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది శివ కుమార్, మీస రాజయ్య,గంగారపు మహేష్, కనుమల్ల సంపత్,, మారపెల్లి ప్రశాంత్,కారింగుల రాజేందర్, దంశాని తిరుపతి,వెంకటేష్, గొడిశాల పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




# దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలి

- **మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ**

**మానకొండూర్(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని కరీంనగర్ – వరంగల్ జాతీయ రహదారిపై కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కెటిఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను నాయకులు దగ్ధం చేశారు.అనంతరం కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు కనకం అశోక్ మాట్లాడుతూ....... పార్లమెంటులో దళిత బిడ్డైన మీరా కుమారి తెలంగాణ బిల్లు ప్రవేశపెడితే ఎంతో అనందించామని కానీ నేరేళ్ళ బాదితులను పరామర్శించడానికి మీరాకుమారి తెలంగాణకు వస్తే మాత్రం ముఖ్యమంత్రి కేసిఆర్ అరెస్టు చేయించాడని ఆరోపించారు. ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమలో దళిత సభాపతిపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఏకవచనంతో అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఇకనైనా దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను రోడ్లపై తిరగనివ్వకుండా తరుముతామని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ తరఫున హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, గసిగంటి సంపత్,సాయిరి దేవయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, డైరెక్టర్ లు రామిడి తిరుమల్ రెడ్డి, మాతంగి సహదేవ్, మాజీ డైరెక్టర్ గుడాల మహేందర్, నాయకులు ముడుపు ప్రేమ్ కుమార్, రామాంజనేయులు, రామిడి తిరుపతి, ఇర్ఫాన్, బందెల మహేందర్, గొల్లేన కొంరయ్య, బండి మల్లేశం, కోంద్ర సురేష్, ముక్కెర సతీష్, మాషం రామకృష్ణ, కనకం రాకేష్, బుర్ర చంద్రాఖర్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం






**కరీంనగర్ టౌన్, మార్చ్ 16(ది క్రైమ్ న్యూస్):** మాధవ సేవ సమితి కరీంనగర్ ఆధ్వర్యంలో స్థానిక కిసాన్ నగర్ బస్తి లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇట్టి శిబిరంలో కరీంనగర్ ప్రముఖ ఈ ఎన్ టి స్పెషలిస్టు వైద్యులు, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి డాక్టర్ రవి కాంత్, డాక్టర్ జయప్రకాష్, డాక్టర్ ప్రమోద్, చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ విజయ్ , డాక్టర్ సందీప్ , డెర్మటాలజీ డాక్టర్ వికాస్ లాహోటి , ఆర్ఎంఓ డాక్టర్ నవీన్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శేష శైలజ, డాక్టర్ గంగాధర్, డాక్టర్ సందీప్, మేడికో చక్రవర్తుల సుబ్రహ్మణ్యం లు పాల్గొని వారి వైద్య బృందంతో శిబిరంలో ఉచిత వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో ప్రధానంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. అలాగే రక్త పరీక్షలు నిర్వహించి మధుమేహ మోతాదులను తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ చక్రవర్తుల రమణాచారి మాట్లాడుతూ రాబోయే ం రోజుల్లో ఎండ తీవ్రతలు విపరీతంగా పెరిగే అవకాశం ఉన్నందున వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు అశ్రద్ధ నిర్లక్ష్యం చేయవద్దని, వైద్యుల సలహాలు, సూచనల ప్రకారం నడుచుకుంటూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కూర తిరుపతి తోపాటు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విభాగ సహావ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళి, మాధవ సేవ సమితి కరీంనగర్ సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్, సభ్యులు నగనూరి చంద్రశేఖర్, బోయిని పురుషోత్తం, రాష్ట్రీయ స్వయం సేవక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్లగొండ నరసింహుడిని దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్





**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండలోని శ్రీ సీతారామ లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు ఆదివారం కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొని లక్ష్మీనృసింహస్వామి–అమ్మ వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ,అర్చకులు కేంద్ర మంత్రి సంజయ్ కు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారి తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వచనాలు అందించారు.కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బండారిపల్లి లక్ష్మణ్, ఆలయ కార్యనిర్వాహక అధికారి నాగుల అనిల్ కుమార్,బిజెపి మండలాద్యక్షుడు సుగుర్తి జగదీశ్వర చారి, ప్రజాప్రతినిధులు, బిజెపి నాయకులు, భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మంథని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టి బొమ్మల దగ్ధం





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 16:** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంథనిలో దళిత సంఘాలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా మంథనిలో మన ప్రియతమా నాయకులు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలు శివ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో సంబోధించడం పట్ల కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయిలి ప్రసాద్, ప్రచార కమిటీ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్ మాట్లాడుతూ మొన్న అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారని వారికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు.జగదీష్ రెడ్డినీ వెంటనే అసెంబ్లీ నుంచి శాశ్వతంగా బర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. నెరేళ్ల దళితులను పరామర్శించడానికి వెళితే అరెస్ట్ లు చేశారని దళిత ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారని ఇలా దళితులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో రకాలుగా వాడుకున్నారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు దళితుల పట్ల, దళిత నాయకుల పట్ల బిఆర్ఎస్ వైఖరిని ఖండిస్తూ, నిరసన తెలియచేయటం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నేతలు జగదీశ్ రెడ్డి క్షమాపలు చెప్పాలని బీఆర్ఎస్ నేతలు తమ వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ,యువజన కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రంజాన్ మాసం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ఎంబి గార్డెన్లో జమాతే ఇస్లామీ హింద్ పెద్దపెల్లి శాఖ ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం, కాంగ్రెస్ నాయకులు గోపగాని సారయ్య గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పురాజ్ కుమార్, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు సయ్యద్ సజ్జాత్, సయ్యద్ మస్రత్ లు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ పార్టీ ఏర్పాటు చేయడం సంతోషకరమని భారతదేశం విభిన్న సంస్కృతుల సమ్మేళనమనీ, ఇక్కడ అన్ని మతాల పండుగలు కలిసి జరుపుకునే సంస్కృతి గొప్పదని, భిన్నత్వంలో ఏకత్వమే భారత దేశ సంస్కృతి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ పెద్ద పల్లి పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ హై జావిద్, హాది, మాజీ కౌన్సిలర్ తబ్రెజ్, న్యాయవాది ఉప్పు రాజు, కామర్స్ ఆఫ్ చాంబర్స్ అధ్యక్షులు శారదా, పలువురు వ్యాపారస్తులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# బంగారు పుస్తెలు తాడు దొంగిలించిన మహిళ

**లక్షెట్టిపేట, (ది క్రైమ్ న్యూస్):** పట్టణంలోని గోదావరి రోడ్డుకు చెందిన కొత్త శ్యామల అనే మహిళ ఇంట్లో ఒంటరిగా ఉండటం గమనించి గుర్తు తెలియని ఒక మహిళ ఆమె ఇంట్లోకి చొరబడి మెడలోని సుమారు 3 తులాల బంగారు పుస్తెలు తాడు లాక్కొని పరార్ అయ్యింది. బాధితురాలు కొత్త శ్యామల పిర్యాదు మేరకు కేసు నమోదు చెసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి. సతీష్ తెలిపారు.

## చాకలివానిపల్లెలో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన



**గన్నేరువరం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం చాకలివానిపల్లిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన 9 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు.అనంతరం ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ......గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చకలివానిపల్లిలో రహదారులు పూర్తయితే ప్రజలకు ప్రయాణం సులభతరమై ఆర్థిక కార్యకలాపాల వేగవంతానికి దోహద పడుతుందని, ఉపాది హామీ నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ రహదారి పనులను అత్యుత్తమంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సులువైన ప్రయాణంతో పాటు గ్రామాభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని,గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు మాతంగి అనిల్ , మండల ప్రధాన కార్యదర్శి నక్క మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు భామండ్ల విద్యాసాగర్, పార్టీ మండల ఉపాధ్యక్షులు మంకాలి మల్లికార్జున్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాపోల్ నవీన్, రేపాక బాబు, మైసమ్మపెల్లి తిరుపతి, బుర్ర శ్రీకాంత్, ఏలేటి సతీష్ రెడ్డి, బామండ్ల కొమరయ్య, బోయిన బాలయ్య, బోయిని లక్ష్మయ్య,కూన యాదగిరి, భామండ్ల మల్లేశం గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సీఐ రాజు గౌడ్



**ముత్తారం.మార్చి.16.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో మంగళవారం సిఐ రాజు, ఎస్సై గోపతి నరేష్ గ్రామస్తులకు సైబర్ క్రైమ్, మూడనమ్మకాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజు, ఎస్సై గోపతి నరేష్ మాట్లాడుతూ సీసీ కెమెరాలను అమర్చడం వలన చైన్ స్నాచింగ్, దొంగతనాలు, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టవచ్చని అన్నారు.ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని అన్నారు. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులను కోరారు. గ్రామాల్లో అంటరానితనం, మూడనమ్మకాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల వలలో పడద్దని అన్నారు. మండలంలో షీటీం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని అత్యవసరమైతే 100కి డయల్ చేయాలని అన్నారు.యువత గంజాయి, డ్రగ్స్ కు అలవాటుపడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు.ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో బిఆర్ఎస్ భూస్థాపితం ఖాయం

**- కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి**



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలోని జాతీయ రహదారిపై కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కెటిఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను నాయకులు ఆదివారం దగ్ధం చేశారు.అనంతరం మోరపల్లి రమణారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కెటిఆర్, జగదీశ్వర్ రెడి అసెంబ్లీ సమావేశాల్లో చేస్తున్న అరాచకమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక దళిత సభాపతిని అవమానించడంతో బిఆర్ఎస్ పార్టీ దళిత ద్రోహిగా నిర్ధారణైందన్నారు. కాంగ్రెస్ పార్టీ దళితున్ని ముఖ్యమంత్రిగా, స్పీకర్గా, మంత్రులుగా చేసిందని కానీ దళీతునికిగానీ, బిసి నాయకునికి గాని అధ్యక్ష పదవి కూడా ఇవ్వని బిఆర్ఎస్ కు ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పారని రానున్న రోజుల్లో బిఆర్ఎస్ భూస్థాపితం ఖాయమని మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులను, నాయకులను రోడ్లపై తిరగనివ్వకుండా తరిమి తరిమి కొడతామని తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గంకిడి లక్ష్మారెడ్డి,తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, పోలు రమేష్, పోలు రాము, మధుసూదన్ రెడ్డి, కాలువ మల్లేష్, దుర్గా ప్రసాద్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**



**ముత్తారం.మార్చి.16.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మాజీ మంత్రులు కెటిఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత బిడ్డ అసెంబ్లీ స్పీకర్గా మాట్లాడటాన్ని బిఆర్ఎస్ జీర్ణించు కోలేకపోతుందని అన్నారు. అందుకే స్పీకర్ ను టార్గెట్ చేశారని ఆరోపించారు. దళిత, బడుగు, బలహీన వర్గాల ప్రజలను కాపాడటం, వారి హక్కులను రక్షించడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవు తుందని అన్నారు. మాజీ మంత్రి నల్గొండ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్కు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో..

### పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి..



**జమ్మికుంట మార్చి 16 (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి మెంబర్ పత్తి కృష్ణా రెడ్డి నివాసంలో పీసీసీ సభ్యుల ఆధ్వర్యంలో పాత్రికేయ మిత్రుల సమావేశం ఏర్పాటు చేయబడినది. ఈ సందర్భంగా పత్తి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే బి ఆర్ ఎస్ నాయకులు తట్టుకోలేక పోతున్నారు. కాంగ్రెస్ పార్టీ దళిత స్పీకర్ ను నియమిస్తే హర్షించాల్సింది పోయి స్పీకర్ ను ఏకవచనం తో మాట్లాడి కించపరిస్తే జగదీశ్వర్ రెడ్డి ని సమర్థించడం,బీసీ కులగణన చేసి రాష్ట్రం లోని బీసీలకు మేలు చేయాలని చేస్తుంటే అడ్డుకోవడం సరికాదు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని, కుటుంబ సభ్యులను దూషిస్తూ వీడియోలు పెట్టించడం హేయమైన చర్యగా తెలిపారు.హుజూరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రాష్ట్ర ముఖ్యమంత్రిని 3 లక్షల కుక్కలకు నాయకుడనటం సరికాదని, నిన్ను నీ వెంట ఉన్న ప్రజా ప్రతినిధులను ఏమని పిలవాలని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని, పిచ్చి పిచ్చి గా మాట్లాడితే ఊరుకునేది లేదని, నియోజక వర్గం లో తిరగాలంటే జాగ్రత్తగ మాట్లాడాలని, కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను అంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షులు పరుశరామరావు, వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మెన్ సత్తి రెడ్డి, ఇల్లందకుంట మాజీ మండల అధ్యక్షులు రామా రావు. దిడ్డి రాము గారు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దీక్షిత్ గౌడ్, సూర్య, ముద్దమల్ల రవి, కోడెం రజిత, తోట స్వప్న, గొడుగు మానస, కోడెం శ్రీను, శ్రీధర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల వల్ల మానసిక ఉల్లాసం..

- **క్రీడల్లో ప్రతిభ గల గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నాము**
- **హుజురాబాద్‌లో మరిన్ని క్రీడా టోర్నమెంట్‌లు జరగాలి**
- **హాకీ టోర్నమెంట్‌లో పాల్గొని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్**



**హుజురాబాద్ మార్చి 16 (ది క్రైమ్ న్యూస్):** క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని హుజురాబాద్ వేదికగా హాకీ టోర్నమెంట్ జరగడం వల్ల గ్రామీణ ప్రాంతాలలోకి కూడా హాకీ పట్ల అవగాహన పెరుగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం నాడు హుజురాబాద్ పట్టణంలోని హైస్కూల్ మైదానంలో నిర్వహించిన హాకీ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు.అనంతరం ఈ టోర్నమెంట్లో పాల్గొంటున్న క్రీడాకారులతో కరచాలనం చేసి గొప్పగా రాణించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద క్రీడాకారులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వారి ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు మరెన్నో ఉపయోగప డతాయని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వన్ నేషన్, వన్ ఎలక్షన్, ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు

**- లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే భారీగా ప్రజా ధనం ఆదా**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**కరీంనగర్ టౌన్, మార్చ్ 16(ది క్రైమ్ న్యూస్):** వన్ నేషన్ , వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికల) తో ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు వస్తాయని , లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే భారీగా ప్రభుత్వ ధన వృధా ఖర్చులు తగ్గుతాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. వన్ నేషన్ , వన్ ఎలక్షన్ వర్క్ షాప్ కార్యక్రమం కరీంనగర్ బిజెపి జిల్లా కార్యాలయంలో ప్రోగ్రాం కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవని, ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు కావడం, 1970 లో ఏడాది ముందే లోక్ సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయింది అన్నారు. 1983లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తెచ్చిందని , 1999లో లా కమిషన్ నివేదిక ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తిన అది ఆచరణలోకి రాలేదన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్ సభ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తుందని , వేర్వేరు సమయాల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల జరుగుతున్న భారీ ఖర్చులను అరికట్టడానికి, ప్రజా ధనాన్ని వృధా కాకుండా, ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు చేపట్టడానికి జమిలి ఎన్నికలను తీసుకురావాల్సిన అవసరం ఉందని మోడీ ప్రభుత్వం భావించిందన్నారు. ఆదిశగానే 2016 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జమిలి ఎన్నికల ఆలోచనలను ప్రతిపాదించగా, దీనిపై 2017లో నీతి ఆయోగ్ కసరత్తు చేసిందన్నారు. 2022 డిసెంబర్లో జెమిని ఎన్నికలపై లా కమిషన్ వివిధ పార్టీలు, ఈసీ, అధికారులు ,విద్యావేత్తలు, నిపుణుల, అభిప్రాయాలను ఆహ్వానించిందన్నారు. ఆ తదనంతరం కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని కూడా ఏర్పాటు చేసిందన్నారు. దీనిపై కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక కూడా అందజేసిందన్నారు. ప్రధానంగా ఈ నివేదికలో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు, చట్టపరమైన మార్పులను సూచించిందని , అలాగే ఈ జమిలి ఎన్నికల విధానం ద్వారా ఎన్నికల నిర్వహణ ఖర్చులు తగ్గించి, అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని కమిటీ పేర్కొందన్నారు. కమిటీ నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే, లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయని, . అనంతరం 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచన ఉంద న్నారు.కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి పార్లమెంట్ ఆమోదంతో పాటు, కొన్ని రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలపాలని, ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, కొన్ని పార్టీలు జమిలి, ఎన్నికలపై మద్దతు తెలుపుతుంటే, మరికొన్ని వ్యతిరేకిస్తు, పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాయన్నారు. జమిలి ఎన్నికలపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో వన్ నేషన్, వన్ ఎలక్షన్ ప్రోగ్రాం కన్వీనర్ సాయిని మల్లేశం ,కో కన్వీనర్ మాడ వెంకటరెడ్డి , మాజీ మేయర్ శంకర్, సునీల్ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల కోసం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రికి వినతి పత్రం అందజేత



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి వ్యాప్తంగా థర్డ్ పార్టీ కోల్ కాంప్లింగ్ మజ్దూరీర్ కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న 103 మంది సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు 2024 ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన వేతనాలు చెల్లించకపోవడంపై రామగుండం నియోజకవర్గ నాయకులు బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి తో కలిసి కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణి యాజమాన్యం ద్వారా టెండర్ పొందిన ప్రభుత్వరంగ సంస్థ ఈపీటీఆర్ కంపెనీ నుండి సబ్ కాంట్రాక్టు పొందిన కేసీఎస్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు సంవత్సర కాలంగా వేతనాలు చెల్లించకపోవడం పట్ల కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈపీటీఆర్ కంపెనీ అధికారులను పలు మార్లు సంప్రదించినా స్పందించకపోవడంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రిన్సిపల్ ఆఫ్ ఎంప్లాయర్గా వ్యవహరిస్తున్న సింగరేణి అధికారులు కార్మికుల వేతనాలకు సంబంధించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు 15వేల నుంచి 21వేలు వేతనం రావాల్సి ఉండగా కేవలం 3వేలు మాత్రమే చెల్లించారని, మిగిలిన వేతనాన్ని ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కార్మికుల కష్టాలను అర్థం చేసుకుని తగిన చర్యలు తీసుకుని వెంటనే వేతనాలు చెల్లించేందుకు ఈపీటీఆర్ కంపెనీ, కేసీఎస్ కంపెనీ, సింగరేణి అధికారులు పై ఒత్తిడి తీసుకురావాలని కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి, మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్,కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయమే కేంద్రంగా మహా కుంభకోణం

## • త్వరలో జైలుకి ఎమ్మెల్యే, షాడో ఎమ్మెల్యే: మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలో బిఆర్ఎస్ మండలాద్యక్షుడు రావుల రమేష్ ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ........తిమ్మాపూర్ మండలకేంద్రంలో నెలకొల్పిన విగ్రహాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి గెలిషిన నెలరోజులకే ఆవిష్కరిస్తానని నెల కాదు ఎడాది దాటినా ఆవిష్కరణ చేయడం లేదంటూ ఎద్దేవా చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు విగ్రహాలను ఆవిష్కరించలేకపోతున్న అసమర్థ ఎమ్మెల్యే రసమయి ఇక దిగిపో అంటూ ప్రచారం చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లికి ఇది వర్తించదా అంటూ ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేగా అంబేద్కర్ సంఘాలతో పాటు నియోజకవర్గంలో నాలుగు అరుంధతి కళ్యాణ మండపాలను నిర్మింపజేస్తే వాటిని ప్రారంభించకుండా ఇష్టమొచ్చినట్లు వాడుకుంటూ కిరాయిలకిస్తున్నాడని ఆరోపిస్తూ సంఘానికి అప్పజెప్పకుండా వాడుకోవడానికి నువ్వు ఎవరంటూ ప్రశ్నించారు. విగ్రహాల ఆవిష్కరణ, అరుంధతి కళ్యాణ మండపంపై వారం రోజులలో సమాదానం చెప్పాలన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా పరిపాలన జరగడం లేదని దీని కేంద్రంగానే పథకాల మహా కుంభం కోణం జరుగుతుందని ఆరోపించారు. 6కోట్ల76లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ కుంభకోణం జరిగిందని తన వద్ద పక్కా సమాచారం ఉందన్నారు. ప్రజల వద్ద ఆదార్ కార్డు తీసుకుని భూపాలపల్లిలోని సురక్షా, జమ్మికుంటలోని సురక్షా, హైదరాబాద్లోని అంకిత్ ఆసుపత్రుల్లో జాయినింగ్ లేకుండానే అడ్మిట్ అయినట్లుగా పేర్లు నమోదు చేసుకుని సిఎం రిలీఫ్ ఫండ్ లలో నెలకు కోటి రూపాయల కుంభకోణంతో ఎమ్మెల్యే కవ్వంపల్లి షాడో ఎమ్మెల్యే ద్వారా దందాలకు పాల్పడుతన్నాడని రసమయి ఆరోపించారు.అంకిత్ ఆసుపత్రితో పాటు సన్నిహితుల ఆసుపత్రుల ద్వారా ఎల్ఓసిలు విడుదలై లబ్దిదారుల పేరుతో డబ్బులు డ్రా అయినట్టుగా తనవద్ద పక్కా సమాచారం ఉందని దీనిపై ఏసిబి అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. చనిపోయిన వాళ్ళ డబ్బులు కూడా వదలడంలేదని ప్రభుత్వం స్పందించకపోతే కోర్టు ద్వారా విచారణ జరిపేంత వరకు పోరాడుతూ ఎమ్మెల్యే, షాడో ఎమ్మెల్యే ఇద్దరినీ జైలుకు పంపేదాక ఊరుకునేది లేదని హెచ్చరించారు. సొసైటీ చైర్మన్ లకు పెంచిన కాలపరిమితిని ఆపడానికి నువ్వు ఎవరని ప్రశ్నిస్తూ నీళ్ళకోసం మహిళా రైతులు పస్తులతో దర్నా చేస్తుంటే రంగులు చల్లుకుంటూ ఎమ్మెల్యే హెూళీ వేడుకల్లో పాల్గొన్నాడని కాలువల్లో నీళ్ళు రాకపోతే ప్రజలు నువ్వన్నది నీకే చేస్తరని కాబట్టి నోటికేదస్తే అది మాట్లాడడం కాంగ్రెస్ నాయకులు బందువెట్టాలని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, బోయిని కొమురయ్య, వంతడ్పుల సంపత్, పాశం అశోక్ రెడ్డి, పొన్నం అనిల్ గౌడ్, మాతంగి లక్ష్మణ్, వడ్లూరి శంకర్, మల్లేశం, బొర్ర రవీందర్, సుధాగోని సదయ్య గౌడ్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో నడిపిన మాజీ ఎమ్మెల్యే పుట్ట



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 16:** కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట లో పలువురిని పలకరింపు భాగంగా వచ్చిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అటు వైపుగా ఆటోలో వెళు న్న తన అభిమాని చూసి ఆగడం తో పలకరింపు అనంతరం తన అభిమాని ఆటోలో స్వయానా ఆటో నడుపుకుంటూ వివిధ కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ పరిస్థితుల గురించి సాదక బాధకాలు గురించి అడిగి తెలుసుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆటోడ్రైవర్ ల జీవితాలతో చెలగాటం ఆడుతోందని ఆటో డ్రైవర్ ల కోసం సంక్షేమం కోసం పోరాడుతామని రానున్న రోజుల్లో బీఆర్ ఎస్ ప్రభుత్వం వస్తుందన్నది ఆటోడ్రైవర్ ల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు.

# నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కెటీఆర్, జగదీశ్ రెడ్డిల దిష్టి బొమ్మలు దహనం



**కరీంనగర్ టౌన్, మార్చ్ 16(ది క్రైమ్ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా,అమర్యాదగా, అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తు న్నందున పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అహంకారంగా ప్రవర్తిస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కెటిఆర్,జగదీశ్ రెడ్డిల దిష్టి బొమ్మలు ఇందిరా చౌక్ వద్ద దహనం చేశారు.ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్ తో కలిసి మాట్లాడుతూ మొన్న అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభా మర్యాదను మంటగలిపారని గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారని లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదని ఆనాడు సిరిసిల్ల నియోజక వర్గం నేరెళ్ల గ్రామ దళిత కుటుంబానికి చెందిన వారు ఇసుక లారీల టైర్ల కింద పడి మరణించితే ఆకుటుంబాలను పరామర్శిం చడానికి ఆనాడు పోలీసుల ద్వారా థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఇబ్బందులకు గురి చేసిన దళిత కుటుంబాలను పరామర్శించడానికి మీరా కుమార్ నేరెళ్లకు వెళితే అరెస్ట్ చేశారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దళిత నాయకున్ని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారని ఇలా అనేక రకాలుగా దళితుల పట్ల బిఆర్ఎస్ నాయకులు అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా వారి దిష్టి బొమ్మలు దహనం చేశామని ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే బిఆర్ఎస్ నాయకులను తరిమికొట్టే రోజు వస్తుందని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఆకారపు ఆకారపు భాస్కర్ రెడ్డి,కర్ర రాజశేఖర్, గడ్డం విలాస్ రెడ్డి,సమద్ నవాబ్, దండి రవీందర్, గంట శ్రీనివాస్, మేకల నర్సయ్య ముక్క భాస్కర్, బొబ్బిలి విక్టర్, కుర్ర పోచయ్య, ఆస్తపురం రమేష్, షభానా మహమ్మద్, జిడి రమేష్, జ్యోతిరెడ్డి, నెల్లి నరేష్, ఊరడి లత, రజితా రెడ్డి, మహాలక్ష్మి, సలీమొద్దిన్, కీర్తి కుమార్, జూపాక సుదర్శన్, అనిల్ కుమార్, వాడి వెంకట్ రెడ్డి,ఉప్పరి అజయ్, మాసుం ఖాన్, బషీర్ మహమ్మద్ భారీ, నదీం, ఖలీల్, జమీల్, లక్ష్మణ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి అండగా ఉంటాం

## - మెరుగైన వైద్యం అందించాలి - చికిత్స పొందుతున్న విజయ్‌కి శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు పరామర్శ






**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 16:-** మంథని నియోజకవర్గానికి చెందినవారు ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరిగిన కుంభమేళకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఫిబ్రవరి 28వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి కరీంనగర్ రెనే హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల విజయ్ కుమార్ ను శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్ధిల్ల శీను బాబు పరామర్శించారు. విజయ్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేల చూడాలని దుద్దిల్ల శ్రీను బాబు వైద్యులను కోరారు.

# మున్సిపల్ కార్మికులకు, ఉద్యోగులకు అసలే అరకొర వేతనాలు అందులో కోతలా

## - పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా వేతనాలను పెంచకుండా భారీగా కోత విధించడం ఎంతవరకు సమంజసం
## - జి.ఓ 69 ను సవరించాలి మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులకు 25 శాతం వేతనాలు పెంచాలి
## - వేతనాలను తగ్గించడం సరికాదు సిఎం రేవంత్ రెడ్డికి ట్విట్టర్ ద్వారా లేఖ పంపిన మద్దెల దినేష్






**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన అనుమతి ఇచ్చిందని, ఏప్రిల్ 1, 2024 నుంచి మార్చి 31, 2025తో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కాలపరిమితి ముగిసిందని దీంతో కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుంచి జీవో ఆర్‌టి 69, తేదీ 1.2.205 రోజున 30,955 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కొనసాగింపునకు పరిపాలన మంజూరు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారని దీంతో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులంతా మరో ఏడాది పాటు ఉద్యోగంలో కొనసాగవచ్చని సంతోషించారు. హర్షం వ్యక్తం చేస్తున్నామని ఫైట్ ఫర్ బెటర్ సోసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. ఆదివారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మద్దెల దినేష్ మునిసిపల్ కార్మికుల ఉద్యోగుల వేతనాలలో కోతలు విదించడం సరికాదని, జి.ఓ 69ని సవరించాలని 25 శాతం వేతనాలు పెంచాల్సింది పోయి కొత విధించడం ఏమిటి అని ప్రశ్నిస్తూ లేఖను ట్విట్టర్ ద్వారా పోస్ట్ చేసారని తెలిపారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ నాలుగేళ్లుగా ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలను ప్రభుత్వం పెంచలేదని, ఈ సంవత్సరం అయినా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని ఔట్‌సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరుతున్నారన్నారు. వేతనాలను పెంచాల్సిన ప్రభుత్వం పారిశుధ్య కార్మికులు, డ్రైవర్లు, వర్క్ఇన్స్పెక్టర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, ఎలక్ట్రీషియన్లు, సబార్డినేట్ ఉద్యోగుల వేతనాలను సవరించిందని, ఈ క్రమంలో ప్రస్తుతం తీసుకున్న వేతనాల కంటే దాదాపు 25 శాతం తగ్గిస్తూ ప్రజారోగ్య కార్మికులు కాని వారికి 15,600, పీహెచ్‌వర్కర్లు, డ్రైవర్లు, వర్క్ఇన్స్పెక్టర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్ల వేతనాలను ఒకే కేటగిరిలో 16,600 రూపాయలుగా నిర్ణయించిందని, ఈ వేతనాలతో ఉద్యోగులను తీసుకోవాలంటూ ఆదేశాలు జారీ చేసిందని, ప్రస్తుతం వారు 19,600, 20,950, 21,950 వేతనాలతో పనిచేస్తున్నారన్నారు. అయితే తాజాగా విడుదలైన ఈ జీవోతో తమ వేతనాలతో 25 శాతం కోత పడిందంటూ వారు ఆందోళన చెందుతున్నారన్నారు. అసలే వారికి అరకొర వేతనం అంటే అందులో కోతలువిధించడం ఎంతవరకు సమంజసం అని అగ్రహాం వ్యక్తం చేసారు. ఏ ప్రభుత్వం అయినా అవుట్ సోర్సింగ్ కార్మికులకు, ఉద్యోగులకు కాని వేతనాలు ఎంతో కొంత పెంచే ప్రయిత్నం చేస్తుంది కాని కోత విధించదు అని హితువు పలికారు. పెద్దపల్లి జిల్లా విషయానికస్తే రామగుండం నగరపాలక సంస్థలో 573 మంది అవుట్ సోర్సింగ్లో పనిచేస్తుండగా ఇందులో నాన్ పీహెచ్ క్యాటగిరిలో వర్కర్లు 121 పనిచేస్తున్నారని కొత్త జీవో ప్రభావం ప్రతి కార్మికుడి పై పడనుందని, ప్రస్తుతం పొందుతున్న వేతనాలలో నుండి 1000 నుంచి 12వేల వరకు తగ్గడం జరుగునున్నదన్నారు. దింతో కార్పొరేషన్ ఉద్యోగులు, కార్మికుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతున్నది అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ 74, మంథని లో 78, రామగుండంలో 573, పెద్దపల్లి లో 154 మంది ఉన్నారు. వారి పైన తీవ్ర ప్రభావం పడునుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, నిత్యం ప్రజలతో మమేకమై, ఆరోగ్యాలను ఫణంగా పెట్టి దుమ్ము ధూళి, చెత్తాచెదారంలో పనిచేస్తున్న కార్మికుల వేతనాల్లో కోత విధించడం అన్యాయమని వారు హెచ్చరించారు. ప్రతి సంవత్సరం రెగ్యులర్ ఉద్యోగులకు మాత్రం జీతభత్యాలను పెంచుతున్న ప్రభుత్వం విరి పట్ల ఎందుకింత వివక్ష చూపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. రోజురోజుకు పెరుగుతున్న ఇంటి అద్దెలు, నిత్యావసర వస్తువుల ధరలు, స్కూల్ ఫీజులు, వైద్య ఖర్చులు ఆకాశాన్ని అంటుతుంటే అవి భరించలేక వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ఎప్పటికైనా మా బ్రతులు మారయా అని ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆశతో ఏళ్ల తరబడి అరకొర వేతనాలతో పనిచేస్తున్నారని, వారి వేతనాలను పెంచాలే తప్పా సవరించడం ఎంత వరకు సమంజసం అని హెచ్చరించారు. వేతనాలను తగ్గించడం మతిలేని చర్య అని, మున్సిపాలిటీల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న డ్రైవర్లు, వర్క్ఇన్స్పెక్టర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్ల వేతనాలను పెంచాల్సిన ప్రభుత్వం 25 శాతం తగ్గించడం మతిలేని చర్య. మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ శానిటేషన్ ఉద్యోగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గం. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా వేతనాలను పెంచకుండా భారీగా కోత విధించడం ఎంతవరకు సమంజసం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని, వేతనాలు పెంచాలన్నారు. వేతనాలు తగ్గించడం అనేది ఒక దుర్మార్గం అయిన చర్య అని, మున్సిపాలిటీల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వారి ప్రాణాలను ఫణంగా పెట్టి చెత్తలో పనిచేస్తున్న కార్మికులకు ఏ ప్రభుత్వం అయినా వేతనాలు పెంచి వారి క్షేమం, సంక్షేమం కోరుతుంది కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల వేతనాలను తగ్గించి ఇబ్బందులకు గురి చేయడం దుర్మార్గం అని అగ్రహం వ్యక్తం చేసారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికుల వేతనాలు పెంచి వారిని ఆదుకోవాలన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి మానవతా దృక్పధంతో అలోచన చేసి ప్రభుత్వం వారి పట్ల సానుకూలధోరణితో ఆలోచించి తగ్గించిన వేతనాలను సవరించడంతోపాటు ప్రస్తుతం ఉన్న వేతనాలను 25 శాతం పెంచాలని దినేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


# తల రాతను మార్చేది చదువు ఒక్కటే

## - గోదావరిఖని 1-టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి
## - విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకే టాలెంట్ టెస్ట్
## - ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం




**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో రామగుండం మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయి ఆజాద్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా గోదావరిఖని 1- టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం హాజరైనారు . ఈ సందర్భంగా గోదావరిఖని 1- టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ తలరాతను మార్చేది చదువు ఒకటేనని, చదువును మించిన ఆయుధం వేరొకటి లేదని, నిత్యం పుస్తకాలను నెమరేసుకోవాలని, చెడు అలవాట్లను విడనాడి , క్రమశిక్షణగా మెదలాలని, ఆయన విద్యార్థులకు సందేశామిచ్చారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వంతో పాటు సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఈ టాలెంట్ టెస్ట్ ప్రతిఏటా నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా వచ్చే బోర్డు ఎగ్జామ్స్ కు ముందస్తుగా ఇదొక ప్రాక్టీస్ గా విద్యార్థులకు ఉపయోగపడుతుందని, పదవ తరగతి పరీక్షలు జీవితంలో పునాది లాంటిదని, పునాది గట్టిగా ఉంటేనే ఇల్లు గట్టిగా ఉంటదని, అదేవిధంగా పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తే , భవిష్యత్తులో మరెన్నో అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని అని ఆయన అన్నారు. ఏఐఎస్ఎఫ్ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి , సహకరించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, పరీక్ష కేంద్రాన్ని కేటాయించి సహకరించిన కాకతీయ జూనియర్ కళాశాల యాజమాన్యానికి హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్, ధనాల ఉదయ్ , మిట్టపల్లి రిత్విక్, ఎల్కపల్లి వెంకటసాయి, సాయి అనుప్, నల్ల అచ్చుతన్ తదితరులు పాల్గొన్నారు.

# 2029 ఎన్నికలు లక్ష్యంగా పనిచేయాలి



భీమవరం : ప్రతి కార్యకర్త 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని టీడీపీ అధినేత, ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. తాను ఎక్కడికి వెళ్లినా కార్యకర్తలతో సమావేశం అవుతున్నానని, అలాగే ప్రతి ఎమ్మెల్యే కూడా వారిని కలవాలని ఆదేశించారు. తణుకు నూలి గ్రౌండ్స్‌లో నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ఉండి మాజీ ఎమ్మెల్యే రామరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..' గడిచిన ఐదేళ్లపాటు నాతో సహా టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఇబ్బందులు పడ్డారు. టీడీపీకి ఒక పటిష్టమైన యంత్రాంగం ఉంది. ఇకపైనా పార్టీ యంత్రాంగం ఎప్పటికప్పుడు మరింత పటిష్టంగా ఉండాలి. ఎన్ని ఒడిదుడుకులు, ఇబ్బందులు వచ్చినా టీడీపీ ఎప్పుడూ అధైర్య పడలేదు. ఎన్ని కష్టాలు ఎదురైనా కార్యకర్తలు ఎప్పుడూ నా వెంటే ఉన్నారు. ఎప్పటికప్పుడు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నన్ను ఆదరిస్తూనే ఉన్నారు. ఎవ్వరికీ దక్కని గౌరవం టీడీపీకి, నాకూ దక్కింది. అది నా పూర్వ జన్మ పుణ్యం. గత ఎన్నికల్లో జనసేనతో పొత్తు పెట్టుకున్నాం. ఆంధ్రప్రదేశ్ బాగుపడుతుందనే బీజేపీతో కలిసి పని చేస్తున్నాం. ఏపీ సర్వనాశనం అయిపోతుందనే కలిసి వెళ్లాలనే నిర్ణయించి ముందుకు వెళ్తున్నాం. ముఖ్యమంత్రిగా ఉండి చాలా కష్టాలు చూస్తున్నా. సీఎం అంటే అనుభవించడం కాదు. ఏపీ సమస్యలు ఎలా పరిష్కరిస్తారని చాలామంది అడిగారు. దానికి ఒకటే మార్గం.. ఒకటి పారిపోవడం లేదా రెండు ÷ట్ చేయటం. నేను ÷ట్‌నే ఎంచుకున్నా. 9 నెలలుగా ఆర్థిక వ్యవస్థ వెసులుబాటు లేదు. గత ప్రభుత్వం వల్ల వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయి. వ్యవస్థలు సరిగా పనిచేయడం లేదు. సూపర్ సిక్స్‌లో ఇప్పటికే కొన్ని హామీలు అమలు చేశాం. కేంద్రం నుంచి వచ్చే నిధులను అభివృద్ధితోపాటు మిగిలిన వాటిని సంక్షేమానికి వాడుతున్నామని అన్నారు. టీడీపీ పదవులు ఇచ్చేటప్పుడూ రెండు విషయాలను గుర్తు పెట్టుకుంటుంది. అనుభవం పార్టీకి అవసరం, పరిగెత్తే యువ రక్తం కూడా అవసరం. మొన్న ఎన్నికల్లో ప్రజల ఆమోదం తీసుకుని సీట్లు కేటాయించాం. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా అభ్యర్థులను ఎన్నిక చేశాం. కుటుంబ పెద్ద తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే కుటుంబం అంతా నాశనం అవుతుంది. ప్రజల ఆమోదంతోనే ఎవరెవరికి ఏమి చేయాలనేది నిర్ణయిస్తా. ప్రతి క్యాడర్ పార్టీని బలోపేతం చేయడానికి పనిచేయాలి. అలా కాకుండా పార్టీకి ఇబ్బంది కలిగించే ప్రయత్నం చేస్తే ఒకటి రెండుసార్లు చూస్తా. తర్వాత పనిష్మెంట్ గట్టిగా ఉంటుంది. ఎక్కడైనా కార్యకర్తల కాంట్రాక్ట్ బిల్లులు రాజకీయంగా ఆపి ఉంటే చర్య తీసుకునే బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలదేనని అన్నారు. ఈసారి మహానాడు కడపలో పెడుతున్నాం. టీడీపీ పుట్టిన తర్వాత మొదటిసారి కడపలో పెడుతున్నాం. పార్టీని గెలిపించేది, నడిపించేది బలహీన వర్గాలు మాత్రమే. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ముగ్గురూ బలహీనవర్గాలకు చెందిన బీసీ నేతలే. పార్టీని నమ్ముకున్న టీడీపీ కుటుంబ సభ్యులందరినీ పైకి తీసుకురావడానికి ఏం చేయాలనే దానిపై

## భీమిలి బీచ్‌లో అక్రమ కట్టడాల తొలగింపు

### హైకోర్టు ఆదేశాలతో రంగలోకి దిగిన అధికారులు

విశాఖపట్టణం : విశాఖ జిల్లా భీమిలి బీచ్‌లో విజయసాయిరెడ్డి కుమార్తె నేహా రెడ్డి అక్రమ కాంక్రీట్ నిర్మాణాలను కూల్చివేయాలని ఏపీ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు పైపైన నిర్మాణాలను తొలగించి మమ అనిపించారు. పాక్షికంగా తొలగిచడంపై జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ మరో మారు హైకోర్టును ఆశ్రయించారు. అక్రమ నిర్మాణాలు పూర్తిగా తొలగించాలని అధికారులను ఆదేశించింది. నిర్మాణాల తొలగింపునకు అయ్యే ఖర్చును నేహారెడ్డి నుంచి వసూలు చేయాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు.. బీచ్ సందర్శకులకు ఇబ్బంది లేకుండా కట్టడాలు తొలగిస్తున్నారు. సుమారు 10 అడుగుల మేర భూమి లోపల వరకు తవ్వి కాంక్రీట్ గోడలను ధ్వంసం చేస్తున్నారు.

## కెసిఆర్‌ను ఆడిపోసుకోవడమే రేవంత్ ఎజెండా

హైదరాబాద్ : నిత్యం కెసిఆర్‌ను విమర్శించడం తప్ప రేవంత్ రెడ్డికి మరో ఎజెండా లేకుండా పోయిందని, కేసీఆర్ మీద అక్కసుతో ఆయనకు సరైన ఛాంబర్ కూడా కేటాయించ లేదని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. 'ప్రతిపక్ష నాయకుడు సూచించిన వారినే పీఏసీ ఛైర్మన్‌గా నియమించడం ఆనవాయితీ. ఈ విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనవాయితీని తుంగలో తొక్కింది. ప్రతిపక్ష నేతను సంప్రదించకుండానే పీఏసీ ఛైర్మన్‌ను నియమించారు. కేసీఆర్ 14 ఏళ్లు పోరాటం చేసి తెలంగాణ సాధించారు. పదేళ్లు సీఎంగా పనిచేసి తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి జుగుప్సాకరంగా మాట్లాడి తెలంగాణ పరువు తీశారు. భాజపా జపం చేస్తూ.. పొగుడుతూ, కేసీఆర్‌ను మాత్రం అగౌరవపరిచారు. ప్రజాస్వామ్యంలో సీఎంకు ఎంత ప్రాధాన్యత ఉంటుందో.. ప్రతిపక్ష నేతకు అంతే ప్రాధాన్యత ఉంటుంది' అని ప్రశాంత్‌రెడ్డి అన్నారు.

## నైట్ క్లబ్‌లో అగ్నిప్రమాదం : 51 మంది మృతి

నార్త్ మెసిడోనియాలోని తూర్పు ప్రాంత పట్టణం కొకానిలో ఆదివారం తెల్లవారు జామున ఒక నైట్‌క్లబ్‌లో సంభవించిన భారీ అగ్ని ప్రమాదంలో 51 మంది వ్యక్తులు దుర్మరణం చెందినట్లు, 100 మందికి పైగా గాయపడినట్లు దేశీయాంగ శాఖ మంత్రి పాంచె తొష్‌కోవ్‌స్కీ మీడియా గోష్ఠిలో వెల్లడించారు. పల్స్ నైట్‌క్లబ్‌లో ఒక స్థానిక పాప్ బృందం కచేరి సమయంలో తెల్లవారు జామున సుమారు 2.35 గంటలకు మంటలు ప్రజ్వరిల్లాయని తొష్‌కోవ్‌స్కీ తెలిపారు. మండే స్వభావం కలిగిన వస్తువులు వాడడం వల్లే సీలింగ్‌కు నిప్పు అంటుకుందని ఆయన చెప్పారు. క్లబ్‌లో గందరగోళ దృశ్యాలు వీడియోలో కనిపించాయి. దట్టంగా కమ్ముకున్న పొగ మధ్య యువజనులు పరుగులు తీయడం, సాధ్యమైనంత త్వరగా తప్పించుకు బయటపడాలని సంగీతకారులు జనాన్ని కోరుతుండడం వీడియోలో కనిపించింది.క్షతగాత్రులను రాజధాని స్కోప్జె సహా దేశవ్యాప్తంగా గల ఆసుపత్రులకు తరలించినట్లు, అనేక మందికి తీవ్రంగా కాలిన గాయాలు అయినట్లు అధికారులు తెలియజేశారు. అనేక వాలంటీర్ సంస్థలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నాయి. 118 మందిని ఆసుపత్రుల్లో చేర్పించినట్లు ఆరోగ్య శాఖ మంత్రి అర్బెన్ తరవరి తెలిపారు. ఇరుగుపొరుగు దేశాల నుంచి సహాయ కార్యక్రమాలకు ప్రతిపాదనలు అందాయని ఆయన తెలిపారు. 'మేము శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం. ఈ విషాద ఘటనలో యువజనుల సాయంతో సాధ్యమైనంత ఎక్కువ మందిని రక్షించేందుకు గరిష్ఠ స్థాయిలో యత్నిస్తున్నాం' అని మంత్రి విలేకరులతో చెప్పారు. 20 లక్షల కన్నా తక్కువ జనాభా కలిగిన మెసిడోనియాలో ఇటీవలి కాలంలో సంభవించిన అత్యంత విషాద ఘటన ఇది. 'మెసిడోనియాకు ఇది సంక్లిష్ట, అత్యంత విషాదకర దినం. అనేక మంది యువజనులు ప్రాణాలు కోల్పోవడం దుర్భరం' అని ప్రధాని హ్రిస్తిజన్ మిక్కోస్కి 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## మనిషి చేసే చిన్న తప్పు.. తన మనుగడకే పెద్ద ముప్పు

### సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను నిషేధిద్దాం

### స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ మేరకు ప్రణాళిక

విజయవాడ : మనిషి చేసే చిన్న తప్పు.. తన మనుగడకే పెద్ద ముప్పు అని.. ఒకసారి వాడి పడేసే ఎ÷-లాస్టిక్‌ను వినియోగించకుండా మనం చేసే ఓ చిరు ప్రయత్నం భావి తరాలకు బంగారు భవిష్యత్తుకు నాంది అని భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ), ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు. స్వచ్ఛాంధ్ర, హరితాంధ్ర, ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతినెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమం శనివారం ఇబ్రహీంపట్నం మండలం, జూపూడిలో జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీఎల్ఏ జి.జయలక్ష్మి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి హాజరయ్యారు. తొలుత చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని సందర్శించి వర్మీ కంపోస్టు తయారీ, విక్రయాల పక్రియను పరిశీలించారు. అనంతరం మొక్కలు నాటి స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ ఒకసారి వాడిపడేసే ఎ÷-లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా మనం ఈరోజు చేసుకునే సంకల్పం భావితరాలకు, పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. మనం ఒకరికి చెడుచేస్తే మనకూ చెడు జరుగుతుందని నమ్ముతాం.. మరి విచ్చలవిడిగా ఎ÷-లాస్టిక్ వస్తువులను వినియోగిస్తూ చేసే చెడు తప్పకుండా మనకు చెడు చేస్తుందన్నారు. మైక్రో ఎ÷-లాస్టిక్స్ రక్తంలో చేరి కేన్సర్ వంటి రోగాలకు కారణమవుతున్నాయని అధ్యయనాల్లో వెల్లడైందని.. జిల్లాలో సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్స్ నిషేధం అనే ఓ బృహత్తర కార్యక్రమం విజయవంతంగా అమలుచేయడంలో మహిళలతో పాటు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అగ్రికల్చర్ సైంటిస్ట్ అయిన కలెక్టర్ లక్ష్మీశ.. సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్ వస్తువుల వినియోగం దుష్పరిణామాలను చాలా బాగా వివరించారని పేర్కొన్నారు. వీటి భావాన్ని సరైన విధంగా అర్థం చేసుకుంటూ మంచి ఆలోచనతో పర్యావరణ హిత సమాజం దిశగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి నుంచి ప్రతినెలా మూడో శనివారం ఒక ఇతివృత్తంతో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని.. ఈ నెల సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్ నిషేధం ప్రధాన అంశంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రులు, పారిశ్రామిక యూనిట్లు, పాఠశాలలు, కాలేజీలు, బస్టాండ్లు, మార్కెట్‌యార్డులు, ప్రభుత్వ కార్యాలయాలు.. ఇలా ప్రతిచోటా స్వచ్ఛతా పరిమళాలు వెల్లివిరియాలని.. స్వచ్ఛత ఔన్నత్యాన్ని చాటిచెప్పడంతో పాటు సింగిల్ యూజి? ఎ÷-లాస్టిక్‌ను వినియోగించకుండా పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు వంటివి నిర్వహించడం జరుగుతోందన్నారు. ఎ÷-లాస్టిక్ అనేది భూమిలో కనీసం 400 ఏళ్లపాటు అలానే ఉండిపోయి ఆపై మైక్రో ఎ÷-లాస్టిక్స్‌గా మారి వివిధ మార్గాల ద్వారా మన శరీరంలో చేరి ఆరోగ్యాన్ని ఛిద్రం చేస్తుందన్నారు. అందువల్ల క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగులు వంటి వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. ఉదాహరణకు చికెన్ దుకాణానికి వెళ్లినప్పుడు పాలిథిన్ సంచుల్లో కాకుండా మనమే బాక్సు తీసుకెళ్లి చికెన్ తెచ్చుకునే క్రమశిక్షణ ఓ పెద్ద మార్పునకు దోహదం చేస్తుందన్నారు. సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్ వస్తువులు వినియోగించకుండా మన ప్రవర్తనలో మార్పు రావాలని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్ వస్తువులు వినియోగించకుండా, వినియోగించనీయకుండా ఓ ఉద్యమంగా ముందుకుతీసుకెళ్దామని.. మరో మంచి కార్యక్రమం జూపూడి నుంచి ప్రారంభం కావడం ఆనందంగా ఉందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. గతంలో ఎ÷-లాస్టిక్ భూతం లేదని.. ఇప్పుడు అది మనల్ని చుట్టుముట్టేస్తోందని, సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్స్ వినియోగంపై గట్టి నియంత్రణకు ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై కృషిచేయనున్నట్లు తెలిపారు. మనం ఇప్పుడు మేలుకోకుంటే మన భావితరాలకు పెద్ద ముప్పు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో భాగంగా సీసీఎల్ఏ, కలెక్టర్, శాసనసభ్యులు.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి క్లాప్ మిత్రాలను సత్కరించారు. ఈ రోజు నుంచి గ్రామంలో ఎలాంటి సింగిల్‌యూజ్ ఎ÷-లాస్టిక్ వస్తువూ వినియోగించం అని గ్రామసభలో తీర్మానించారు. ంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దడంలో నా వంతు కృషిచేస్తానని ప్రమాణం చేస్తున్నాను.. అంటూ కలెక్టర్ లక్ష్మీశ కార్యక్రమానికి హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులు, గ్రామ ప్రజలతో కలిసి స్వచ్ఛతా ర్యాలీ నిర్వహించారు. ఓ జనరల్ స్టోర్‌కు వెళ్లి స్టోర్ యజమానికి సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్స్ వస్తువుల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. పాలిథిన్ సంచులు ఉపయోగించకుండా క్లాత్ బ్యాగులు, నార బ్యాగులు వంటి పర్యావరణహిత సంచులను ఉపయోగించేలా ప్రోత్సహించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర స్టిక్కర్లను అతికించారు. ÷ార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, సర్పంచ్ కె.దేవమాత, డీపీవో పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

## 88 కోట్లు విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం



రూ. 88 కోట్లు విలువ చేసే మెథామ్‌ఫెటామైన్ టాబ్లెట్ల భారీ సరకును స్వాధీనం చేసుకున్నట్లు, ఇంఫాల్, గౌహతి మండలాల్లో అంతర్జాతీయ డ్రగ్ ముఠా సభ్యులు నలుగురిని అరెస్టు చేసినట్లు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం వెల్లడించారు. భారీ స్థాయిలో మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకోవడం దర్యాప్తు దిశగా సంపూర్ణ దృక్పథానికి ప్రబల నిదర్శనం అని కూడా అమిత్ షా అన్నారు. డ్రగ్స్‌పై నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూనే ఉంటుందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. 'డ్రగ్స్ మాఫియాపై దయాదాక్షిణ్యాలు ఏమీ ఉండవు. డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణం దిశగా మోడీ ప్రభుత్వ ప్రస్థానాన్ని వేగవంతం చేస్తూ రూ. 88 కోట్లు విలువ చేసే మెథామ్‌ఫెటామైన్ ట్యాబ్లెట్ల భారీ సరకును స్వాధీనం చేసుకున్నారు. ఇంఫాల్, గౌహతి జోన్‌లలో అంతర్జాతీయ డ్రగ్ ముఠా సభ్యులు నలుగురిని అరెస్టు చేశారు' అని అమిత్ షా 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. ఈ విజయానికి నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి)కి హోమ్ శాఖ మంత్రి 'హృదయపూర్వక' అభినందనలు తెలియజేశారు. ఒక సమాచారం ఆధారంగా ఎన్‌సిబి ఇంఫాల్ జోన్ అధికారులు ఈ నెల 13న ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారని, ఎన్‌సిబి బృందం లైలాంగ్ ప్రాంతంలో ఒక ట్రక్‌ను అడ్డుకుని, ట్రక్ వెనుక భాగంలో ఒక టూల్‌బాక్స్‌లో నుంచి 102.39 కిలోల మెథామ్‌ఫెటామైన్ ట్యాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారని ఒక అధికార ప్రకటన వెల్లడించింది. ట్రక్‌లో ఉన్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు చేసినట్లు ఆ ప్రకటన తెలియజేసింది. ఆ బృందం ఏమాత్రం ఆలస్యంచేయకుండా తదుపరి ఆపరేషన్ నిర్వహించి, లైలాంగ్ ప్రాంతంలో ఆ నిషిద్ధ డ్రగ్స్ అందుకున్నట్లుగా అనుమానిస్తున్న వ్యక్తిని పట్టుకున్నదని ఆ ప్రకటన తెలిపింది. డ్రగ్స్ అక్రమరవాణాకు ఉపయోగించిన ఒక నాలుగు చక్రాల వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నట్లు, ఆ తరువాత సదరు వ్యక్తిని అరెస్టు చేసినట్లు ప్రకటన తెలియజేసింది. ఆ నిషిద్ధ డ్రగ్స్‌కు అనుమానిత మూలస్థానం మణిపూర్‌లోని మోరెహ్ పట్టణం అని, ఈ కేసులో పాత్ర ఉన్న ఇతరుల పట్టివేతకు మరింత దర్యాప్తు సాగుతోందని ప్రకటన తెలియజేసింది. అదే రోజు మరొక ఆపరేషన్‌లో ఎన్‌సిబి గౌహతి జోన్ అధికారులు సిల్చార్ సమీపాన అస్సాం మిజోరమ్ సరిహద్దులో ఒక ఎస్‌యువిని అటకాయించి, వాహనం స్టెప్నీ లోపల దాచిన 7.48 కిలోల మెథామ్‌ఫెటామైన్ ట్యాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు, వాహనంలో ఉన్నవారిని అరెస్టు చేసినట్లు ప్రకటన తెలిపింది. ఆ నిషిద్ధ డ్రగ్స్‌కు మూల స్థానం మొరెహ్ అని, వాటి గమ్యస్థానం అస్సాంలోని కరీమ్‌గంజ్ అని ప్రకటన తెలియజేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఇతరుల పట్టివేతకు మరింత దర్యాప్తు సాగుతోందని ప్రకటన తెలిపింది.

## అమెరికాలో తుపాన్ బీభత్సం..

### విరుచుకు పడుతున్న టోర్నడోలు.. ఐదుగురు దుర్మరణం

టెక్సాస్ : అమెరికా పెను తుపాన్ కారణంగా గజగజా వణికిపోతోంది. పెద్దెత్తున టోర్నడోలు విరుచుకుపడు తున్నాయి. దుమ్ముధూళితో కూడిన బలమైన గాలులు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. ఆయా రాష్ట్రాల్లో 100కుపైగా కార్చిచ్చులు చెలరేగాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఇప్పటి వరకు ఐదుగురు మరణించినట్లు అక్కడి అధికారులు తెలిపారు. మిస్సోరీలో బేకర్స్ ఫీల్డ్ ప్రాంతంలో టోర్నడో ధాటికి ఇద్దరు మరణించగా..పలువురికి గాయాలైనట్లు అధికారులు వెల్లడించారు. టెక్సాస్ పాన్ హ్యాండిల్ లోని అమరిల్లో కౌంటీలో మరో ముగ్గురు మరణించారు. మిస్సోరీలో టోర్నడోలు బెంబేలెత్తిస్తున్నాయి. దీంతో స్థానికంగా పలు భవనాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అలబామా, కెంటకీ, మిసిసిపీ, టెనసీ, ఇల్లినోయి, ఇండియానా, టెక్సాస్, టెన్నెసీ రాష్ట్రాలకు టోర్నడోల ముప్పు పొంచి ఉందని జాతీయ వాతావరణ సేవల విభాగం ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. కెనడా సరిహద్దు నుంచి టెక్సాస్ వరకు గంటకు 130 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని అక్కడి వాతావరణ శాఖ అంచనా వేసింది. ఓక్లహోమా, మిస్సోరీ, న్యూ మెక్సికో, టెక్సాస్, కాన్సస్ లలో కార్చిచ్చులు చెలరేగడంతో ఆయా ప్రాంతాల నుంచి ఖాళీ చేయాలని నివాసితులను ఆదేశించింది. అటు మిన్నెసొటా, సౌత్ డకోటాలోని కొన్ని ప్రాంతాలకు మంచు తుపాన్ ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మార్చిలో ఇలాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులు అసాధారణమేమీ కాదని..అయితే ఈసారి విస్తృతి, తీవ్రత అధికంగా ఉందని జాతీయ వాతావరణ సేవల విభాగం నిపుణులు తెలిపారు.

## పర్యాటకులపై పైశాచికత్వం

దేశంలో కశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకు ఎన్నో చారిత్రక పర్యాటక ప్రాంతాలున్నాయి. వీటిని సందర్శించడానికి విదేశాల నుంచి కొన్ని వేల మంది పర్యాటకులు వస్తుంటారు. భారత పర్యాటకరంగం ప్రస్తుతం 250 బిలియన్ డాలర్ల ఆదాయంతో వర్ధిల్లుతుండగా, మరో పదేళ్లకు 523 బిలియన్ డాలర్ల వరకు వృద్ధి చెందుతుందని అంచనా. 2023లో విదేశీ పర్యాటకులు 9.24 మిలియన్ల మంది వరకు అరుదెంచగా, 2028 నాటికి ఈ సంఖ్య 30.5 మిలియన్లకు చేరుతుందని అంచనా. 2034 నాటికి జిడిపికి రూ. 43,25,000 వరకు ఆదాయం సమకూరుతుందని చెబుతున్నారు. ఈ అద్భుతమైన అంచనాలు సాకారం కావాలంటే స్వదేశీ, విదేశీ పర్యాటకులకు తగిన ఆతిథ్యం నుంచి భద్రత వరకు వివిధ సదుపాయాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. ఎలాంటి భయాందోళనలకు, అఘాయిత్యాలకు గురికాకుండా పర్యాటకులు స్వేచ్ఛగా, నిర్భయంగా చారిత్రక, సుందర ప్రదేశాలను సందర్శించే ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే పర్యాటకులు తమ జీవితాంతం ఈ జ్ఞాపకాలను గుర్తు పెట్టుకోగలుగుతారు. కానీ గత రెండు మూడేళ్లుగా విదేశీ పర్యాటకులపై ముఖ్యంగా మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుండడం భారత పర్యాటక రంగాన్ని అప్రతిష్ఠపాలు చేస్తున్నాయి. దక్షిణాదిలోని హంపీ విజయనగర సామ్రాజ్య చారిత్రక ఆనవాళ్లు ప్రపంచ చరిత్రలో చెప్పుకోదగినవి. 14 వ శతాబ్దం నుంచి 16 వ శతాబ్దం వరకు విజయనగర వైభవం వర్ధిల్లింది. ఆ సామ్రాజ్య పరిపాలకుల్లో శ్రీకృష్ణదేవరాయలు కీర్తి చిరస్మరణీయం. ఆనాటి కట్టడాల శిథిలాలను సందర్శించడానికి విదేశాల నుంచి విశేష సంఖ్యలో టూరిస్టులు వస్తుంటారు. ఈ నేపథ్యంలో మార్చి 6 వ తేదీ రాత్రి టూరిస్టులపై జరిగిన అఘాయిత్యం సంచలనం కలిగించింది. ఇజ్రాయెల్ నుంచి వచ్చిన టూరిస్టు యువతి, అమెరికా టూరిస్టు డేనియల్, నాసిక్‌కు చెందిన టూరిస్టు పంకజ్, ఒడిశాకు చెందిన బిబ్బాస్, స్థానిక హోమ్‌స్టే యజమానురాలు హంపీ సమీపంలో అనెగొంది ప్రాంతంలో మార్చి 6 వ తేదీ రాత్రి నక్షత్రాలను సందర్శించడానికి వెళ్లగా వీరిపై దుండగులు దాడి చేశారు. ఇజ్రాయెల్ టూరిస్టు యువతిపైన, హోమ్‌స్టే యజమానురాలిపైన ముగ్గురు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. వారి వద్ద ఉన్న రూ. 9500 నగదు, రెండు మొబైల్ ఫోన్లను కాజేశారు. ఈ బృందంలో ఉన్న ముగ్గురు పురుషులపై దాడి చేసి వారిని తుంగభద్ర కాలువలోకి తోసేశారు.డేనియల్, పంకజ్ ప్రాణాలతో బయటపడగా బిబ్బాస్ మృతదేహం తరువాత బయటపడింది. కొప్పల్ ప్రాంతంలోని సనపుర సరస్సువద్దకు రాత్రి పూట నక్షత్రాలను సందర్శించడానికి సాధారణంగా ఎవరూ వెళ్లరని, అక్కడ చిరుత పులులు, ఎలుగుబంట్లు ఎక్కువగా సంచరిస్తుంటాయని స్థానికులు చెప్పారు. ఈ దుర్ఘటన హంపీ క్షేత్ర పర్యాటక చరిత్రలో విషాద ఘట్టంగా మిగిలింది. హంపీ సర్కిల్ ఆర్కియాలజీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 202425 డిసెంబర్ వరకు 5.8 లక్షల స్వదేశీ టూరిస్టులు, 9357 మంది విదేశీ టూరిస్టులు హంపీని సందర్శించడానికి రాగా, వీరిలో ఇజ్రాయెల్, ఐరోపాకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారు. ఏటా హోలీ వేడుక జరుపుకోవడానికి హంపీకి టూరిస్టులు భారీ సంఖ్యలో వస్తుంటారు. కానీ ఈసారి టూరిస్టుల సంఖ్య బాగా తగ్గింది. అత్యాచార సంఘటన కూడా దీనికి కారణం కావచ్చు. హంపీ ప్రాంతంలో అనధికార అతిథి గృహాలు ఎక్కువగా నడుస్తున్నాయి. 2020 లో తుంగభద్ర నదిలోని విరుపాపుర గడ్డి ద్వీపంలో ఏర్పాటైన అక్రమ రిసార్టులను అధికారులు కూల్చివేశారు. ఇక్కడ విస్కీ పార్టీలు, డ్రగ్ వినియోగం భారీగా జరుగుతోందని స్థానికులనుంచి ఫిర్యాదులు కూడా పోలీసులకు అందుతున్నాయి. హంపీ ప్రాంతంలో టూరిస్టులపై అత్యాచార సంఘటన మరువక ముందే హంపీ ప్రాంతంలోనే మరో ఇజ్రాయెల్ టూరిస్టు మహిళపై అత్యాచారం జరిగినట్టు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఇదిలా ఉండగా, భారత పర్యటనకు వచ్చిన ఓ బ్రిటిష్ మహిళపై ఢిల్లీలోని హోటల్‌లో ఇద్దరు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడిన సంఘటన జరిగింది. మహారాష్ట్ర, గోవాలో పర్యటించడానికి బాధితురాలు గత నెలలో భారత్‌కు చేరుకున్నారు. కొద్ది రోజుల పాటు ముంబైలో పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో కైలాస్ అనే 24 ఏళ్ల వ్యక్తితో పరిచయం అయింది.

# విశ్వేజి

# డయాబెటిస్ పేషెంట్లకు గుడ్ న్యూస్
# ఇకపై చౌక ధరకే ఆ షుగర్ టాబ్లెట్..!!




న్యూఢిల్లీ: దేశంలో డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు శుభవార్త! ప్రాణాంతక డయాబెటిస్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే ఎంపాగ్లిఫ్లోజిన్ ఔషధం త్వరలోనే సామాన్యులకు అందుబాటులోకి రానుంది. అంతర్జాతీయంగా పేటెంట్ గడువు ముగియడంతో, దేశీయ ఔషధ దిగ్గజాలు ఈ మందును తక్కువ ధరకే ఉత్పత్తి చేసి విక్రయించేందుకు సిద్ధమయ్యాయి. తద్వారా డయాబెటిస్ చికిత్స ఖర్చులు భారీగా తగ్గనున్నాయి. ప్రముఖ బహుళజాతి సంస్థ బోహ్రింగర్ ఇంగెల్‌హైమ్ యొక్క ఎంపాగ్లిఫ్లోజిన్ పేటెంట్ మార్చి 11తో ముగుస్తుంది.దీంతో మ్యాన్‌కైండ్ ఫార్మా, టొరెంట్, ఆల్కెమ్, డాక్టర్ రెడ్డీస్, లుపిన్ వంటి అగ్రగామి భారతీయ ఫార్మా కంపెనీలు జెనరిక్ ఎంపాగ్లిఫ్లోజిన్‌ను విడుదల చేయడానికి పోటీ పడుతున్నాయి. %శ్రీంశీ =ముఃు% హీరోయిన్ అంజలితో ఎఫైర్‌పై తెలుగు నిర్మాత ఓపెన్ కామెంట్స్ దేశంలోనే నాల్గవ అతిపెద్ద ఫార్మా సంస్థ అయిన మ్యాన్‌కైండ్ ఫార్మా సంచలన ప్రకటన చేసింది. ప్రస్తుతం మార్కెట్‌లో రూ. 60 పలుకుతున్న ఒక్కో ఎంపాగ్లిఫ్లోజిన్ టాబ్లెట్‌ను కేవలం రూ. 6 కే అందించనున్నట్లు తెలిపింది. మిగిలిన జెనరిక్ కంపెనీలు కూడా రూ. 9 నుండి రూ. 14 మధ్య ధరల్లో మందులను విక్రయించే అవకాశం ఉంది. ఈ చౌక ధరల కారణంగా దాదాపు రూ. 20,000 కోట్ల విలువైన డయాబెటిస్ ఔషధ మార్కెట్‌లో పెను మార్పులు చోటుచేసుకోనున్నాయి.గతేడాది ఈ మార్కెట్ 43 శాతం వృద్ధితో రూ.14,000 కోట్ల నుండి రూ.20,000 కోట్లకు చేరుకుంది. ఈ సందర్భంగా మ్యాన్‌కైండ్ ఫార్మా అధికారి ఒకరు మాట్లాడుతూ, “అమెరికా వంటి కఠిన నిబంధనలు కలిగిన దేశాల సంస్థలచే ధృవీకరించబడిన ముడి సరుకులతో..నాణ్యమైన మందులను తక్కువ ధరకే అందించాలన్నదే మా లక్ష్యం. సొంతంగా %ూ×%ని ఉత్పత్తి చేయడం ద్వారా ఖర్చులను తగ్గించుకోగలుగుతున్నాము. పంపిణీ, మార్కెట్ వాటాను పెంచుకునేందుకు రెండు వేర్వేరు బ్రాండ్లతో విక్రయాలు జరుపుతాము” అని అన్నారు. ఎంపాగ్లిఫ్లోజిన్ మెడిసిన్ డయాబెటిస్‌తో పాటు గుండె సంబంధిత సమస్యలు, మూత్రపిండాల వ్యాధులను నివారించడంలో కూడా సమర్థవంతంగా పనిచేస్తుంది.అధిక ధర కారణంగా ఈ మందు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. ఇప్పుడు జెనరిక్ రూపంలో తక్కువ ధరకే లభించనుండటంతో కోట్లాది మంది డయాబెటిస్ రోగులకు ఊరట లభించనుంది. ముఖ్యంగా భారతదేశం వంటి దేశాల్లో డయాబెటిస్ రోగుల సంఖ్య 10 కోట్లు దాటిన నేపథ్యంలో ఈ పరిణామం ఎంతో కీలకం కానుంది. ప్రస్తుతం టైప్-2 డయాబెటిస్‌కు మెట్‌ఫార్మిన్ మొదటి ప్రాధాన్య చికిత్సగా కొనసాగుతుండగా, వ్యాధి తీవ్రతను బట్టి సల్ఫోనిలురియాస్, ఇన్హిబిటర్స్,ఇన్హిబిటర్స్ వంటి మందులను వైద్యులు సూచిస్తున్నారు. సెమాగ్లుటైడ్, టిర్జెపాటైడ్ వంటి అత్యాధునిక మందులు సైతం అందుబాటులోకి వచ్చినా, ఎంపాగ్లిఫ్లోజిన్ వంటి చౌకైన జెనరిక్ మందులు పేద, మధ్యతరగతి ప్రజలకు వరంలా మారనున్నాయి. పరిమిత వైద్య బీమా సౌకర్యం ఉన్న మన దేశంలో, సొంత డబ్బులతో వైద్యం చేయించుకునే వారికి ఈ చౌక మందులు ఆర్థిక భారం తగ్గిస్తాయి.



## జామపండుతో ఆరోగ్య అద్భుతాలు అన్నీ ఇన్నీ కావు!

మన ఆరోగ్యాన్ని కాపాడడానికి పండ్లు ఎంతో ఉపయోగపడతాయి. అటువంటి పండ్లలో జామపండు ఒకటి. జామ పండులో ఆరోగ్యానికి దోహదం చేసే పోషకాలు చాలానే ఉన్నాయి . జామ పండులో ఉండే పోషకాలు మనలను అనేకరకాల జబ్బుల నుండి కాపాడతాయి. జామపండు మనకు ఇచ్చే ఆరోగ్య రహస్యాలు తెలిస్తే తినకుండా కచ్చితంగా ఉండరు. జామ పండులో ఫుల్ పోషకాలు జామ పండులో విటమిన్ సి, విటమిన్ ఏ, విటమిన్ కే, కేలరీలు, పొటాషియం, కార్బోహైడ్రేడ్లు, డైటరీ ఫైబర్, వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో తక్కువ క్యాలరీలు, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ కారణంగా వీటిని ప్రతి రోజు తింటే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. జామ పండు తినడం వల్ల మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. %శ్రీంశీ =ముఃు% “మధుమేహానికి ప్రకృతి ప్రసాదం.. రోజు ఈ ఆకులు రెండు తింటే చాలు.. అద్భుతాలు చూస్తారు!” జామపండుతో ఆరోగ్య ప్రయోజనాలు జామపండు తినటం కారణంగా శరీరంలో రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుంది. ఇక మధుమేహ వ్యాధిగ్రస్తులకు జామపండు ఒక అద్భుత ఫలమని చెప్పాలి. మధుమేహ వ్యాధిగ్రస్తులు జామ పండ్లను ప్రతిరోజు తినొచ్చు. దీనిలో అధికంగా ఉండే ఫైబర్ కంటెంట్, అలాగే తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ కారణంగా ఇది డయాబెటిస్ బాధితులకు ఒక మంచి పండుగా చెప్పొచ్చు.జామపండు మనలను అంటువ్యాధుల బారినుండి కాపాడుతుంది. జామపండుతో రక్తపోటుకు చెక్ జామపండులో ఉండే పొటాషియం, సోడియం కారణంగా ఇది అధిక రక్తపోటును తగ్గించడానికి ఉపయోగపడుతుంది. జామ పండు గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. జామపండు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచేందుకు సహాయపడుతుంది. జామ పండులో తక్కువ క్యాలరీలు ఉండడం వల్ల ఇది బరువు తగ్గడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడే జామపండు జామ పండులో ఉండే ఫోలేట్ మన పునరుత్పత్తి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పీరియడ్స్ సమయంలో మహిళలకు వచ్చే నొప్పిని తగ్గిస్తుంది. జామపండు దృష్టిని మెరుగుపరుస్తుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న జామపండును రోజుకు ఒకటి తింటే ఎంతో మంచిది. దీనివల్ల మనకు ప్రయోజనమే కానీ నష్టం లేదు. “ కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోండి!” మెదడు పనితీరుకు, చర్మ ఆరోగ్యానికి జామపండు జామపండు నరాలకు పట్టుత్వాన్ని ఇస్తుంది. మెదడు చురుగ్గా పనిచేసేలా చేస్తుంది. జామపండులో విటమిన్ కే, విటమిన్ బి త్రీ పుష్కలంగా ఉండడం వల్ల ఇది మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. జామ పండులో లైకోపీన్, కెరోటిన్, విటమిన్ ఏ, విటమిన్ సి పుష్కలంగా ఉండడం వల్ల ఇది మన చర్మ సంరక్షణకు ఎంతగానో దోహదం చేస్తుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి ముడతలు తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

## కిడ్నీ సమస్యలు ఉన్నవారు కొబ్బరి నీరు తాగుతున్నారా?
# అసలు విషయం తెలిస్తే!



కొబ్బరి నీరు ఆరోగ్యానికి ఎంతో మంచిదని అందరికీ తెలిసిందే. ఇది సహజంగా ఎలక్ట్రోలైట్లు, విటమిన్లు, ఖనిజ లవణాలతో సమృద్ధిగా ఉంటుంది. అయితే, మూత్రపిండాల (కిడ్నీ) సమస్యలతో బాధపడుతున్న వారు కొబ్బరి నీరు తాగడం మంచిదా అనే ప్రశ్న చలా మందిలో ఉంది. అయితే ఇది వారి ఆరోగ్య పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. కొబ్బరి నీరులో పోషక విలువలు కొబ్బరి నీరు సహజంగా పొటాషియం, సోడియం, మెగ్నీషియం, కాల్షియం, ఇతర ఖనిజ లవణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో సహాయపడుతుంది. కొబ్బరి నీరులో తక్కువ శాతం చక్కెర , కొవ్వు ఉంటాయి, అందువల్ల ఇది ఆరోగ్యకరమైన పానీయంగా పరిగణించబడుతుంది. మూత్రపిండాల సమస్యలు కొబ్బరి నీరు శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో సహాయపడుతుంది, ఇది మూత్రపిండాల్లో కణికలు ఏర్పడకుండా ఉండటానికి ఉపయోగపడుతుంది. ఇందులో నెచురల్ సిట్రేట్ ఉండడం వల్ల, రాళ్లు ఏర్పడే అవకాశాన్ని తగ్గిస్తుంది. ముఖ్యంగా కాల్షియం ఆక్సలేట్ రాళ్లు ఉన్నవారు కొబ్బరి నీరు త్రాగడం వల్ల ప్రయోజనం పొందే అవకాశం ఉంటుంది. అయితే మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే, పొటాషియం శరీరంలో పేరుకుని, ప్రమాదకరమైన స్థాయికి చేరుకోవచ్చు. కొబ్బరి నీరులో పొటాషియం అధికంగా ఉండడం వల్ల, కొంతమంది కిడ్నీ రోగులకు ఇది మేలు కాకపోవచ్చు. హైపర్‌కలేమియా ఉన్నవారు కొబ్బరి నీరు తాగేటప్పుడు వైద్యుడి సలహా తీసుకోవడం మంచిది. క్రానిక్ కిడ్నీ డిసీజ్ : దీర్ఘకాలిక మూత్రపిండ సమస్యలతో బాధపడేవారు ద్రవ పానీయాల పరిమాణాన్ని నియంత్రించాలి. కొబ్బరి నీరులోని ఎలక్ట్రోలైట్లు, ముఖ్యంగా పొటాషియం అధిక స్థాయిలో ఉండడం వల్ల, ఉన్నవారికి ప్రతికూల ప్రభావం కలిగించే అవకాశం ఉంది. కాబట్టి, దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధితో ఉన్న వారు కొబ్బరి నీరు త్రాగే ముందు వైద్యుని సంప్రదించడం మంచిది. కొబ్బరి నీరు రక్తపోటును కొంతవరకు నియంత్రించడంలో సహాయపడుతుంది. కానీ, అధిక సోడియం లెవల్స్ ఉన్నవారు, లేదా సోడియం పరిమిత ఆహారం తీసుకోవాల్సిన అవసరం ఉన్నవారు, కొబ్బరి నీరు త్రాగేముందు జాగ్రత్తగా ఉండాలి. ఎవరికి తాగొచ్చు? ఎవరికి తాగకూడదు? చిన్నపాటి మూత్రపిండ రాళ్లు ఉన్నవారు. సాధారణ మూత్రపిండ ఆరోగ్యాన్ని మెరుగుపరచు కోవాలనుకునేవారు. తక్కువ పొటాషియం స్థాయితో ఉన్నవారు కొబ్బరి నీరు తాగొచ్చు. అయితే హైపర్‌కలేమియా (అధిక పొటాషియం) ఉన్నవారు. క్రానిక్ కిడ్నీ డిసీజ్ ఉన్నవారు. అధిక సోడియం నియంత్రణ అవసరమైన వారు కొబ్బరి నీరు తీసుకోకపోవడమే మంచిది. “కొండలా కొలెస్ట్రాల్ పెరిగిపోతుందా?.. కరిగిపోవాలంటే ఆహారంలో దీన్ని తగ్గించండి!” మూత్రపిండాల సమస్య ఉన్నవారు కొబ్బరి నీరు త్రాగేముందు వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకోవాలి. కొబ్బరి నీరు ఆరోగ్యకరమైనదైనా, అది కొన్ని మూత్రపిండ సమస్యలలో ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది. కాబట్టి, మీకు కిడ్నీ సంబంధిత ఆరోగ్య సమస్యలు ఉంటే, ముందుగా వైద్య నిపుణుల సలహా తీసుకుని, అవసరమైన మార్గదర్శకత్వాన్ని పాటించడం ఉత్తమం.

## ఈ ఒక్క పండు చాలు... బీపీ, డయాబెటిస్ కంట్రోల్!

మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే వాటిలో పండ్లు ఒకటి. అయితే కొన్ని పండ్లు ప్రత్యేకమైన పోషకాలతో బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. అటువంటి పండ్లలో కివి పండు ఒకటి. ఇది చాలా ప్రత్యేకమైన రుచిని, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగిఉన్న పోషకాలతో కూడుకున్న పండు. కొద్దిగా తీయగా, కొద్దిగా పుల్లగా ఉండే ఈ పండులో విటమిన్ సి, విటమిన్ ఈ, విటమిన్ కె, ఫైబర్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కివీ పండులో ఫుల్ పోషకాలు కివీ పండులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా సమృద్ధిగా ఉంటాయి.కివి పండు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులో పుష్కలంగా ఉండే విటమిన్ సి మన ఇమ్యూనిటీని పెంచడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. కివీ పండులో ఫైబర్ అధికంగా ఉండడం వల్ల ఇది మన జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. కివి పండులో మన గుండె ఆరోగ్యాన్ని కాపాడే పోషకాలు ఉన్నాయి. %శ్రీంశీ =ముఃు% “ఏ బ్లడ్ గ్రూప్ వారికి ఎక్కువ వ్యాధులు వచ్చే అవకాశం ఉందో తెలుసా?” కివీ పండ్లతో చాలా ఆరోగ్య ప్రయోజనాలు కివీ పండ్లలో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఇది మన హైబీపీని నియంత్రించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కివి పండును విటమిన్ ఏ, లుటీన్ వంటివి ఉండడంవల్ల ఇవి కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చర్మ సౌందర్యానికి ఎంతగానో మేలు చేస్తాయి. కివి పండులో సెరటోనిన్ ఉంటుంది. ఇది మన నిద్రను మెరుగుపరుస్తుంది. కివీతో బరువుకు చెక్, డయాబెటిస్ కంట్రోల్ కివి పండు ఆస్తమా లక్షణాలను తగ్గిస్తుంది. క్యాన్సర్ నివారణకు కివి పండు ఎంతగానో సహాయపడుతుంది. కివి పండులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మనకు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. తద్వారా ఇది మన బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. కివి పండు మన డయాబెటిస్ ను కంట్రోల్ చేయడానికి డయాబెటిస్ పేషెంట్స్ కు కూడా మంచిది. ప్రతీరోజూ ఒక కివీ పండు ... ఇక ఆరోగ్యంగా ఉండు చైనాకు చెందిన ఈ పండు మనదేశంలో కంటే న్యూజిలాండ్ లో బాగా ప్రాచుర్యం పొందింది. ఇప్పుడు మనదేశంలో కూడా అందుబాటులో ఉన్న ఈ పండు ఇచ్చే ఆరోగ్య వరాలు అన్ని ఇన్ని కాదు.

# మార్కెట్

## భారీగా పెరిగిన భారత్ ఫారెక్స్ నిలువలు..

### వెల్లడించిన ఆర్‌బీఐ డేటా..!



భారతదేశ ఫారెక్స్ నిలువలు భారీగా పెరిగాయి. గతవారం ఫారెక్స్ నిల్వలు 15.267 బిలియన్లు పెరిగాయని రిజర్వ్ బ్యాంక్ డేటా పేర్కొంది. దాంతో దేశం మొత్తం విదేశీ మారక ద్రవ్య నిలువలు 653.966 బిలియన్లకు చేరాయి. గత మూడేళ్లలో ఒక వారంలో అత్యధికంగా పెరగడం ఇదే తొలిసారి. దాదాపు నాలుగు నెలలుగా విదేశీ మారక ద్రవ్య నిల్వలు తగ్గుతూ వస్తున్నాయి. ఇటీవల 11 నెలల కనిష్ఠానికి చేరుకున్నది. ఆ తర్వాత హెచ్చుతగ్గులు నమోదయ్యాయి. గత సంవత్సరం సెప్టెంబర్ మొదటల్లో భారతదేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయి 704.89 బిలియన్ డాలర్లకు చేరాయి. అప్పటి నుంచి ఫారెక్స్ నిలువలు వరుసగా తగ్గుతూ వచ్చాయి. ప్రస్తుతం గరిష్ఠ స్థాయితో పోలిస్తే 7శాతం తక్కువగా ఉన్నాయి. రూపాయి పతనం నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ జోక్యం వల్లే విదేశీ మారక ద్రవ్యం నిలువలు తగ్గడానికి కారణమని భావిస్తున్నారు. యూఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి ఇప్పుడు ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరుకుంది. విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో అతిపెద్ద భాగమైన.. భారతదేశ విదేశీ కరెన్సీ ఆస్తులు 557.282 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బీఐ డేటా పేర్కొంది. ఈ డేటా ప్రకారం.. ప్రస్తుతం బంగారు నిల్వలు 74.325 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న నిలువలు దాదాపు 10 నుంచి 11 నెలల అంచనా వేసిన దిగుమతులకు సరిపోతాయని అంచనా. 2023లో భారత్ విదేశీ మారక ద్రవ్య నిల్వలకు దాదాపు 58 బిలియన్లు పెంచగా.. 2022లో 71 బిలియన్లు తగ్గాయి. 2024లో 20 బిలియన్లకుపైగా పెరిగాయి.

# ఇండస్‌ఇండ్ పరిస్థితి మెరుగ్గానే

### డిపాజిటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
### స్పష్టంచేసిన రిజర్వుబ్యాంక్




ముంబై : ప్రైవేట్ రంగ బ్యాం కుల్లో ఒకటైన ఇండస్‌ఇండ్ బ్యాంక్ లెక్కల్లో వచ్చిన రూ.2,100 కోట్ల తేడాపై రిజర్వు బ్యాంక్ దృష్టి సారించింది. బ్యాంక్ ఆర్థిక పరిస్థితి నిరాశాజనకంగా ఉన్నదని మార్కెట్లో గుప్పుమన్న వార్తలపై సెంట్రల్ బ్యాంక్ స్పందించింది. బ్యాంక్ ఆర్థిక పరిస్థితికి వచ్చిన ఢోకా ఏమీ లేదని, డిపాజిటర్లు, ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చింది. ప్రస్తుతం బ్యాంక్‌లో నెలకొన్న పరిస్థితులను సమీక్షించడానికి, అకౌంటింగ్ తప్పిదాలపై వాస్తవ పరిస్థితులను త్వరగా అంచనావేయడానికి ఇప్పటికే బ్యాంక్ ప్రత్యేకంగా ఆడిట్ బృందాన్ని నియమించినట్లు ఆర్బీఐ పేర్కొంది. ఈ ప్రత్యేక ఆడిట్ బృందం ఈ నెల చివర్లో లేదా వచ్చే నెల తొలివారంలో తన నివేదికను సమర్పించనున్నదని పేర్కొంది. ఈ నివేదిక ఆధారంగా బ్యాంక్‌పై చర్యలు తీసుకుంటామని పేర్కొం ది. ప్రస్తుతం ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బ్యాంక్ ఆర్థిక మూలాలు దృఢంగా ఉన్నాయని, క్యాపిటల్ అడక్వసీ రేషియో 16.46 శాతంగాను, ప్రొవిజన్ కవరేజ్ రేషియో 70.20 శాతంగా ఉన్నదని పేర్కొంది.

రంగంలోకి ఐసీఏఐ... ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఖాతాల్లో నెలకొన్న అవకతవకలపై నిగ్గు తేల్చడానికి చార్టర్డ్ అకౌంటెంట్ సంఘం ఐసీఏఐ రంగంలోకి దిగింది. రూ.2,100 కోట్ల వరకు లెక్కల్లో వ్యత్యాసంపై ఐసీఏఐ ప్రత్యేక దృష్టి సారించింది. బ్యాంక్ ఆర్థిక రిపోర్టింగ్ బోర్డ్ ఇచ్చిన సమీక్షపై ఐసీఏఐ ప్రత్యేకంగా సమీక్షించి త్వరలో రిజర్వుబ్యాంక్‌కు తన నివేదికను సమర్పించనున్నది. బ్యాంక్‌లో అకౌంటింగ్ స్టాండర్డ్స్, ఆడిటింగ్, కంపెనీల చట్టం-2013 ప్రకారం షెడ్యూల్ 2, 3 పై కూడా ప్రత్యేకంగా చర్చించనున్నది. మరోవైపు, గడిచిన ఫారెక్స్ లావాదేవీలకు సంబంధించి హెడ్జింగ్ ఖర్చుల్ని బ్యాంక్ తక్కువగా అంచనా వేసినట్టు ఓ అంతర్గత సమీక్షలో తేలింది. బ్యాంకులో పాలనాపరమైన లోపాలున్నాయన్న దానిపై కూడా ఐసీఏఐ దృష్టి సారించనున్నది. గత వారం బ్యాంక్ సీఈవో, ఎండీ కత్‌పాలియా పదవీకాలాన్ని మూడేండ్లకు పెంచుతూ ఇండస్‌ఇండ్ బ్యాంక్ బోర్డు ప్రతిపాదించినా, ఆర్బీఐ మాత్రం ఏడాదికే అనుమతిచ్చింది.

## కొనసాగుతున్న ఎఫ్ఐఐల అమ్మకాలు

### ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.1.64 లక్షల కోట్లు వెనక్కి

న్యూఢిల్లీ : దేశీయ ఈక్విటీ మార్కెట్లపై విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులో ఆందోళనలో ఉన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు స్వీకరించినినాటి నుంచి ఈ ఆందోళన తీవ్రస్థాయికి చేరుకున్నది. దీంతో దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి భారీగా తమ పెట్టుబడులను తరలించుకుపోతున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.1.64 లక్షల కోట్ల నిధులను వెనక్కి తీసుకున్నారు. అంతర్జాతీయ దేశాల్లో అనిశ్చిత పరిస్థితులు నెలకొనడం, వాణిజ్య యుద్ధాలు మరింత తీవ్రతరం కావడం ఇందుకు కారణమని మార్కెట్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. మరోసారి అమెరికా ఆర్థిక మాంద్యంలోకి జారుకుంటున్నట్లు వచ్చిన వార్తలతో ఎఫ్ఐఐలు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం వైపు మళ్లించారు. దీనికి తోడు ఆటోమొబైల్, ఐటీ రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడం కూడా ఎఫ్ఐఐలు వెనక్కి తీసుకోవడానికి ప్రధాన కారణమని రెలిగేర్ బ్రోకింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అజిత్ మిశ్రా తెలిపారు. బ్యాంకింగ్ రంగ సూచీ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నదని, దీంతోపాటు రియల్టీ, ఆటో, మెటల్ సూచీలు కూడా పతనం చెందడం వారి ఆందోళనను తీవ్రతరం చేసింది. ఆదుకున్న డీఐఐలు.. ఒకవైపు ఎఫ్ఐఐలు భారీ స్థాయిలో నిధులను తరలించుకుపోతుంటే మరోవైపు దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను కుమ్మరించారు. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఈక్విటీల్లోకి రూ.1.77 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టారు. కొత్తగా ఈక్విటీ మార్కెట్లోకి పెట్టుబడులు పెట్టేవారి సంఖ్య పెరగడం కూడా ఇందుకు పరోక్షంగా కారణమయ్యాయి.

# పాత్రికేయానికి సరిహద్దురాళ్లు పాతాలా?

సరిగ్గా 20 సంవత్సరాల క్రితం 2005లో హైదరాబాద్ జూబ్లీహాల్‌లో ఒక జాతీయ సదస్సు జరిగింది. ఆనాటి కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి సూదిని జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సదస్సును ప్రారంభించారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో 'న్యూస్ మీడియాకు లక్ష్మణ రేఖ ఉండాలా వద్దా?' అనే అంశం మీద ఏర్పాటు చేసిన ఈ సదస్సులో జైపాల్ రెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తూ, వార్తాపత్రికలు, ఇతర మీడియా సంస్థలు తమ విశ్వసనీయతను కోల్పోయినప్పుడు వాటికి వేరే శిక్షలు వేయవలసిన అవసరం ఏమీ ఉండదని, విశ్వసనీయత కోల్పోవడమంటేనే తనను తానే ఉరితీసుకున్నంత ఘోరమైన నేరమని అన్నారు. అదే సభలో మరో ముఖ్య అతిథి, అప్పటి ప్రెస్‌కౌన్సిల్ అధ్యక్షుడు జస్టిస్ జీఎన్ రే మాట్లాడుతూ 'లక్ష్మణ రేఖ అనేది రామాయణ కాలంలో సీత కోసం లక్ష్మణుడు గీసినది, ఇవాళ మీడియాకు ఇతరులు ఎవరైనా ఇలాంటి రేఖను గీయవలసిన అవసరం ఉన్నదా? స్వీయ నియంత్రణకు మించిన లక్ష్మణ రేఖ ఏం ఉంటుంది? అందుకని మీడియా ఈ రేఖను తానే గీసుకోవాలి. దాన్ని దాటి పోకుండా తనను తాను ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ ఉండాలి' అన్నారు. ఈ 20 ఏళ్లలో జరిగిన, జరుగుతున్న పరిణామాలను చూసినట్లయితే మళ్లీ ఒకసారి 2005 నాటికంటే కూడా తీవ్రమైన మేధోమథనం జరగవలసిన అవసరం ఉన్నది అనిపిస్తుంది. శనివారంనాడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో మాట్లాడుతూ మీడియా పోకడలమీద సభలో చర్చకు అనుమతించాలని, ఇది చట్టాలు చేసే సభ కాబట్టి ఒక చట్టం తీసుకురావాల్సిన అవసరం కూడా ఉన్నదని తాము భావిస్తున్నామని చెప్పారు. అయితే జర్నలిస్టులు ఎవరో, జర్నలిస్టులు కానివారు ఎవరో నిర్ధారించేందుకు జర్నలిస్టు సంఘాల నాయకులతో కూర్చొని మాట్లాడాల్సిందిగా సమాచార శాఖ మంత్రికి ముఖ్యమంత్రి సూచించారు. ముఖ్యమంత్రి తన ప్రసంగంలో 'జర్నలిస్టులు ఎవరో నిర్ధారించండి, వారు తప్పులు చేస్తే ఏ శిక్ష వేయాలో మీరే నిర్ణయించండి. కాని జర్నలిస్టులు కానివారు ఆ ముసుగులో వస్తే మాత్రం కఠినమైన చర్యలు చట్టపరంగానే తీసుకుంటాం' అని హెచ్చరించారు. ఇవాళ ముఖ్యమంత్రి ఇంత తీవ్రస్థాయిలో మాట్లాడవలసిన పరిస్థితి ఎందుకొచ్చింది? 2005లో ప్రెస్ అకాడమీ లక్ష్మణ రేఖ అవసరమా లేదా/అనే అంశం మీద జాతీయ సదస్సు నిర్వహించిన నాటికి ఈ రాష్ట్రంలో, ఆ మాటకొస్తే దేశంలోనే ప్రస్తుతం మనం చూస్తున్న సామాజిక మాధ్యమాలనేవి లేవు. మళ్లీ మాట్లాడితే, అప్పటికీ ఇంకా ఎలక్ట్రానిక్ మీడియాలోని 24 గంటల న్యూస్ ఛానళ్లు కూడా శైశవ దశలోనే ఉన్నాయి. 20 ఏళ్లలో పరిస్థితి చూసినట్లయితే ప్రింట్ మీడియా వెనకపడిపోయి ఎలక్ట్రానిక్ మీడియాలోని 24 గంటలు న్యూస్ ఛానళ్ళు వాటికి మించి వందలు వేలు, మళ్లీ మాట్లాడితే లక్షల సంఖ్యలో వెబ్‌సైట్లు, యూట్యూబ్ ఛానళ్ళు, ఇతర డిజిటల్ ప్లాట్ ఫారాలు తామరతంపరగా వచ్చేశాయి. వీటిని నియంత్రించడానికి ఎటువంటి చట్టాలు లేవు. ఇవి ఏ చట్టపరిధిలోకీ రావు. ఇవాళ ముఖ్యమంత్రి మాట్లాడుతున్నది బహుశా అటువంటి వాటిని ఉద్దేశించికావచ్చు. ఎందుకంటే యూట్యూబ్ చానళ్ళలో లేదా ఇతర సామాజిక మాధ్యమాల్లో ఏ కట్టడి, సంయమనం లేకుండా ఏదిబడితే అది రాస్తున్న, మాట్లాడుతున్న వాళ్ళందరూ జర్నలిస్టులు అవుతారా? యూట్యూబ్ ఛానళ్ళు, వెబ్‌సైట్లు కాకుండా ఏ విలువలూ, నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవస్థలను, వ్యక్తులను అప్రతిష్ఠపాలు చేస్తున్న, రాజకీయ వ్యాపార ప్రయోజనాల్ని ఆశించి తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్న 24 గంటలు న్యూస్ ఛానళ్ళకు కూడా కొదవలేదు ఇవాళ. అసలు



ఇన్ని యూట్యూబ్ ఛానళ్ళు రావడానికి కారణం- ప్రింట్ మీడియా ఏదో ఒక రాజకీయ పార్టీకి కొమ్ము కాయడం, ఎదుటిపక్షానికి జనంలోకి వెళ్లేందుకు చోటులేకపోవడం కూడా కారణమేమో. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉచ్ఛరించలేని భాషలో బూతులు తిడుతూ తనది మహబూబాబాద్ అని చెప్పుకుంటున్న ఒక వ్యక్తి 'పోలీసు రక్షణ లేకుండా వచ్చిఉంటే రేవంత్ రెడ్డిని చంపేసేవాణ్ణి' అన్నమాట ఒక యూట్యూబ్ ఛానల్ ప్రసారం చేసింది. ఆ ఛానల్ ఒక రాజకీయ పార్టీ ప్రేరేపిత ఛానల్ అని విమర్శ ఉంది. మొన్నటిదాకా దాదాపు పది సంవత్సరాలు అధికారంలో ఉన్న ఆ పార్టీ ముఖ్యనాయకుడు ఒకరు సొంతంగా నిధులు సమకూర్చి ప్రస్తుతం అధికారంలో ఉన్న పక్షానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రచారం కొనసాగించడానికి ఇటువంటి పలు ఛానళ్ళను ఏర్పాటు చేయించారనే విమర్శ ఉంది. అది నిజమా కాదా అన్న విషయం తేలాల్సి ఉంది. అయితే ఆ ఛానల్లో, ఆ వార్త ప్రసారం చేసిన అనంతరం, దాని అధినేతను అరెస్ట్ చేసిన అనంతరం పోలీసులు చెప్పిన సమాచారమే మన వద్ద ఉంది. సరే, ఎవరో ముఖ్యమంత్రిని దూషిస్తే, ఆయనని చంపుతామని బెదిరిస్తే ఇద్దరు జర్నలిస్టులను, అందునా మహిళలను అదీ తెల్లవారుజామున అరెస్టు చేయడం సబబేనా అని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుండి నిన్నమొన్నటి దాకా అధికారంలో ఉండిన పక్షం విమర్శల దాడి చేసింది. వాళ్ళు జర్నలిస్టులే కావాల్సిన అవసరం లేదు, మహిళలైతే చాలు అటువంటి సమయంలో అరెస్టు చేయడం సరికాదు. జర్నలిస్టులు అయినంతమాత్రాన అరెస్టు చేయకూడదా అన్న ప్రశ్నకు ఇక్కడ జైపాల్ రెడ్డి గారు అన్న మాటను ఒకసారి గుర్తు చేసుకుని 'విశ్వసనీయతను కోల్పోవడం అంటే వారికి వారు ఉరి వేసుకోవడం లాంటిదే' అని రేవంత్ రెడ్డి కూడా వదిలేయవచ్చు. కానీ ఈ ధోరణిని అరికట్టకపోతే ఎంత దూరంపోతుంది? ప్రధాన స్రవంతి మీడియా దీన్ని జర్నలిజం అని ఒప్పుకోడానికి సిద్ధంగా లేదు. ఈ కేసులో అరెస్ట్ అయిన మహిళను పోలీసులు అరెస్టు చేయడం ఇది రెండోసారి. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఓ పారిశ్రామికవేత్త, రియల్ ఎస్టేట్ వ్యాపారికి వ్యతిరేకంగా ఒక టీవీలో కథనాలు ప్రసారం చేశారని తనపై బిఆర్ఎస్ నేతలు కక్షగట్టినట్లు అప్పట్లో ఆమె తెలిపారు. 2019 జనవరిలో ఆమె మీద ఒక వ్యక్తి ఎస్‌సి, ఎస్‌టి వేధింపుల కేసుపెట్టగా, జులైలో ఆమెను ఇలాగే ఇంటికొచ్చి మరీ బలవంతంగా అరెస్టు చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిన బిఆర్ఎస్ నాయకులే ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో జరిగితే దాన్ని ఫాసిజం అనడం హాస్యాస్పదంగా ఉన్నది. ముఖ్యమంత్రి ఇవాళ శాసనసభలో తన ప్రసంగంలో 'విశృంఖలత్వాన్ని ఆపాలి' అని అన్నారు. ఈ విశృంఖలత్వం ఎవరివల్ల జరుగుతున్నది? ఇటువంటి ధోరణి అసలు జర్నలిజం అవుతుందా? మీడియాకి 'గేట్ కీపింగ్' ఉంటుంది. ఒక విలేఖరి రాసే వార్త లేదా వీడియో బయటికి రావడానికి ముందు అది సరైన వార్త అవునా కాదా, దాన్ని ప్రచురించవచ్చునా, ప్రసారం చేయవచ్చునా లేదా అని చూడవలసిన బాధ్యతను నిర్వర్తించేవాళ్లే గేట్ కీపర్లు. ఇప్పుడు అటువంటివి లేవు. తామరతంపరగా వచ్చిన యూట్యూబ్ ఛానళ్ళపైన పర్యవేక్షణ లేదు. ఇది మంచి, ఇది చెడు అని చెప్పేవాళ్ళు లేరు. అలాగని, అన్ని యూట్యూబ్ ఛానళ్లను ఒకేగాటన కట్టలేం. ఎంతో మంచి కంటెంట్‌ను ఇస్తున్న వెబ్‌సైట్లు, యూట్యూబ్ ఛానళ్లు కూడా ఉన్నాయి. ఉదాహరణకు రవీష్ కుమార్, ధ్రువ రాథోడ్, శేఖర్ గుప్తా, సిద్ధార్థ వరదరాజన్ వంటివారు నిర్వహిస్తున్న కొన్ని యూట్యూబ్ చానళ్ళు చక్కటి కంటెంట్ ఇస్తున్నాయి. ఇద్దరు మహిళా జర్నలిస్టుల అరెస్టుకు దారితీసిన మహబూబాబాద్ రైతు అని చెప్పుకుంటున్న వ్యక్తి మాట్లాడిన మాటల వీడియో ప్రత్యక్ష ప్రసారం ఏమీ కాదు%ొ౨% ఎడిట్ చేయడానికి వీలులేకపోయింది అని సమర్థించుకోడానికి. అంతేకాదు, ముఖ్యమంత్రిని ఉద్దేశించి అలా మాట్లాడకూడదు అన్న మహిళ తానే స్వయంగా ఆ వార్త మొత్తాన్ని తన ట్విట్టర్‌లోనో, ఇంకెక్కడో పోస్ట్‌చేసి బహుళ ప్రచారం కల్పించారు. సావకాశంగా ఎడిట్ చేసుకొని ప్రసారం చేయగలిగినంత సమయం ఉన్నా, ఆ ఛానల్ వారు అభ్యంతరకరమైన భాషను తొలగించే ప్రయత్నంకానీ, 'ముఖ్యమంత్రినే చంపేసేవాళ్ళం' అనే మాటని తొలగించే ప్రయత్నం కానీ చేయకుండా పైగా తమ మీద కేసులు పెడతారేమో అని కూడా చెప్పుకున్నారు. అడ్డగోలుగా, అసభ్యకరమైన మాటలను జనంలోకి వదలడమే కాకుండా దీని పర్యవసానంగా ప్రభుత్వం తమపైన చట్టరీత్యా చర్యలు తీసుకున్నట్టయితే హీరోలమైపోతాం అనుకున్నారు. అదేం జరగలేదు. బాధ్యత కలిగిన జర్నలిస్ట్ సంఘాలు గాని, మీడియా సంస్థలు గాని దీన్ని పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. పైగా ఇంత జుగుప్సాకరమైన వీడియోలను జనంలోకి వదిలిన విశృంఖలత్వాన్ని చీదరించుకున్నారు కూడా. ఈ కారణంవల్లనే కదా ముఖ్యమంత్రికి శనివారంనాడు శాసనసభలో ఒక చట్టం తెస్తాం అనే అవకాశం లభించింది. 2005 నాటి జాతీయ సదస్సులో స్వీయ నియంత్రణ లేకపోతే ఇంకెవరో వచ్చి నియంత్రిస్తారు, అక్కడిదాకా తెచ్చుకోవద్దు అని రామోజీరావు, ఎంజె అక్బర్, కుల్దీప్ నాయర్, రాజ్దీప్ సర్దేశాయి, స్వామి అగ్నివేశ్, శాంతాసిన్హా, కేజీ కన్నబిరాన్ వంటి ప్రముఖులు హెచ్చరించారు. ఇవాళ సామాజిక మాధ్యమాల పేరిట కొందరు యూట్యూబర్లు సంచలనాలకోసమో, ఇతరేతర ప్రలోభాలకు లొంగి లేదా ప్రయోజనాలు ఆశించో రాస్తున్న, ప్రసారం చేస్తున్న చెత్త కారణంగా, అక్కడిదాకా తెచ్చారనిపిస్తున్నది. 20 సంవత్సరాల తర్వాత ఇప్పుడు మళ్ళీ ఒకసారి వార్తా మాధ్యమాలకు లక్ష్మణ రేఖ అవసరమా అన్న అంశాన్ని కొద్ది మార్పులు చేసి వార్తామాధ్యమాలకు ఇటువంటి యూట్యూబ్ ఛానళ్ళు, ఇతర వెబ్ సైట్లకు మధ్య ఒక స్పష్టమైన గీత గీయవలసిన అవసరం చాలా ఉందనిపిస్తుంది. ప్రస్తుతం జరుగుతున్నదంతా జర్నలిజానికి, ప్రభుత్వానికి మధ్య వివాదం కాదు, ఇది ఒక యూట్యూబ్ ఛానల్‌కు, అధికారులకు మధ్య జరుగుతున్న వివాదం. ఈ యూట్యూబ్ ఛానళ్ళకు ఎటువంటి నిబంధనలు లేవు, ఎటువంటి చట్టాలు వర్తించవు కాబట్టి వీరి చర్యల్ని సమర్థించవలసిన అవసరం లేదు. వాటిమీద జరిగే చట్టపరమైన చర్యలను వ్యతిరేకించవలసిన అవసరం లేదు. శాసనసభలో శనివారంనాడు ముఖ్యమంత్రి అన్నట్టు జర్నలిజాన్ని పునర్ నిర్వచించుకోవాల్సిన సమయం వచ్చిందా? "వార్తాపత్రికలు, ఇతర మీడియా సంస్థలు తమ విశ్వసనీయతను కోల్పోయినప్పుడు వాటికి వేరే శిక్షలు వేయవలసిన అవసరం ఏమీ ఉండద ని, విశ్వసనీయత కోల్పోవడమంటేనే తనను తానే ఉరితీసుకున్నంత ఘోరమైన నేరమని జైపాల్ రెడ్డి అన్నారు. అదే సభలో మరో ముఖ్య అతిథి, అప్పటి ప్రెస్ కౌన్సిల్ అధ్యక్షుడు జస్టిస్ జీఎన్ రే మాట్లాడుతూ 'లక్ష్మణ రేఖ అనేది రామాయణ కాలంలో సీత కోసం లక్ష్మణుడు గీసినది, ఇవాళ మీడియాకు ఇతరులు ఎవరైనా ఇలాంటి రేఖను గీయవలసిన అవసరం ఉన్నదా? స్వీయ నియంత్రణకు మించిన లక్ష్మణ రేఖ ఏం ఉంటుంది? అందుకని మీడియా ఈ రేఖను తానే గీసుకోవాలి. దాన్ని దాటి పోకుండా తనను తాను ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ ఉండాలి' అన్నారు." "గత 20 ఏళ్లలో పరిస్థితి చూసినట్లయితే ప్రింట్ మీడియా వెనక పడిపోయి ఎలక్ట్రానిక్ మీడియాలోని 24 గంటలు న్యూస్ ఛానళ్ళు వాటికి మించి వందలు వేలు, మళ్లీ మాట్లాడితే లక్షల సంఖ్యలో వెబ్ సైట్లు, యూట్యూబ్ ఛానళ్ళు, ఇతర డిజిటల్ ప్లాట్ ఫారాలు తామరతంపరగా వచ్చేశాయి. వీటిని నియంత్రించడానికి ఎటువంటి చట్టాలు లేవు. ఇవి ఏ చట్ట పరిధిలోకీ రావు. ఇవాళ ముఖ్యమంత్రి మాట్లాడుతున్నది బహుశా అటువంటివాటిని ఉద్దేశించి కావచ్చు." "ముఖ్యమంత్రి ఇవాళ శాసనసభలో తన ప్రసంగంలో 'విశృంఖలత్వాన్నిఆపాలి' అని అన్నారు. ఈ విశృంఖల త్వం ఎవరివల్ల జరుగుతున్నది? ఇటువంటి ధోరణి అసలు జర్నలిజం అవుతుందా? మీడియాకి 'గేట్ కీపింగ్' ఉంటుంది. ఒక విలేఖరి రాసే వార్త లేదా వీడియో బయటికి రావడానికి ముందు అది సరైన వార్త అవునా కాదా, దాన్ని ప్రచురించవచ్చునా, ప్రసారం చేయవచ్చు నా లేదా అని చూడవలసిన బాధ్యతను నిర్వర్తించేవాళ్లే గేట్ కీపర్లు. ఇప్పుడు అటువంటివి లేవు. తామరతంపరగా వచ్చిన యూట్యూబ్ చానళ్ళ పైన పర్యవేక్షణ లేదు. ఇది మంచి, ఇది చెడు అని చెప్పేవాళ్ళు లేరు." "ప్రస్తుతం జరుగుతున్నదంతా జర్నలిజానికి, ప్రభుత్వానికి మధ్య వివాదం కాదు, ఇది ఒక యూట్యూబ్ చానల్ కు, అధికారులకు మధ్య జరుగుతున్న వివాదం. ఈ యూట్యూబ్ చానళ్ళకు ఎటువంటి నిబంధనలు లేవు, ఎటువంటి చట్టాలు వర్తించవు కాబట్టి వీరి చర్యల్ని సమర్థించ వలసిన అవసరం లేదు. వాటిమీద జరిగే చట్టపరమయిన చర్యలను వ్యతిరేకించవలసిన అవసరం లేదు."

## హైపర్‌లూప్ ట్రైన్ రాబోతుంది

**బుల్లెట్ ట్రైన్‌కు ధీటుగా భారత్‌లో హైపర్‌లూప్ ప్రయోగాత్మక దశలో ప్రాజెక్టు**

న్యూఢిల్లీ : భారతీయ రైల్వే సహకారంతో చెన్నై ఐఐటీ టీమ్ 422 మీటర్ల హై స్పీడ్ టెస్ట్ ట్రాక్ సిద్ధం చేసింది. కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ హైపర్ లూప్ ప్రాజెక్టును సందర్శించి పురోగతిపై సమీక్షించారు. హైపర్ లూప్ ట్రాక్ ప్రాజెక్ట్‌లో పురోగతిపై హర్షం వ్యక్తం చేశారాయన. ఈ ప్రాజెక్ట్ కోసం ఎంతో కృషి చేస్తున్న చెన్నై ఐఐటీ టీమ్‌ను అభినందించారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు రెండు విడతలుగా కేంద్రం దాదాపు 18 కోట్లు మంజూరు చేసింది. మూడో విడతగా మరో 8 కోట్ల నిధులను ప్రకటించారు. చైన్నై ఐఐటీ ప్రొఫెసర్లు..స్టూడెంట్స్‌తో ఇంటారాక్టయ్యారు అశ్వీనీ వైష్ణవ్. వేగంతో పాటు భద్రతకు ప్రాధన్యాతను ఇస్తూ ఈ ప్రాజెక్టును సక్సెస్ చేయాలని సూచించారు . హైపర్‌లూప్ అంటే వేగంగా ప్రయాణించేందుకు తయారుచేసే హైస్పీడ్ ట్రాక్ , ప్రత్యేకంగా విద్యుదయస్కాంత ట్రాక్‌ను తయారుచేస్తారు .ఒక ప్రత్యేకమైన ట్యూబ్‌లో ఈ ట్రాక్ ఉంటుంది. ఈ హైపర్‌లూప్‌లో రైళ్లు గంటకు వెయ్యి కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తాయి. మరింత అభివృద్ధి చేస్తే ఈ హైపర్‌లూప్ గంటకు 12వందల కిలోమీటర్ల వరకు వెళ్లగలదు. ఒక ట్యూబ్‌లో వ్యాక్యూమ్ సృష్టించడం ద్వారా ఇది పరుగులుదీస్తుంది. ప్రస్తుతం ఇది ప్రయోగాత్మక దశలో ఉంది.

## జన జీవనంలోకి మావోయిస్టులు

**భద్రాద్రి పోలీసుల ఎదుట 64 మంది లొంగుబాటు**

భద్రాద్రి కొత్తగూడెం : తెలంగాణ, ఛత్తీస్‌గడ్ సరిహద్దులో మావోయిస్టు పార్టీలో పని చేసే 64 మంది భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో లొంగిపోయారు. వీరిలో ఏసీఎం సభ్యులు సహా పార్టీ సభ్యులు ఉన్నారు. పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనులకు ఆకర్షితులై పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోయారని ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. దీనికి జిల్లా ఎస్పీ, సీఆర్?పీఎఫ్? వారు సంయుక్తంగా కృషి చేశారని అన్నారు. లొంగిపోయిన 64 మందిలో 48 మంది పురుషులు, 16 మంది స్త్రీలు ఉన్నారు. లొంగిపోయిన వారందరికీ ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున మొత్తం రూ.16 లక్షలు అందజేశారు. పునరావాసంతో పాటు పని, భూమి కల్పిస్తామని ఐజీపీ హామీ ఇచ్చారు. తెలంగాణ సరిహద్దులో ఇంకా 95 మందికి పైగా మావోయిస్టులు ఉన్నారని సమాచారం ఉందని, వారు కూడా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ఎస్పీ, సీఆర్?పీఎఫ్? సిబ్బంది, పోలీస్ సిబ్బందిని ఐజీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్పీ, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈరోజు మాకు ముఖ్యమైన రోజు. 64 మంది మావోయిస్టులు వారి ఉద్యమాన్ని వదిలేసి, జన జీవన స్రవంతిలో కలిసి పోతున్నారు. వీరిలో 48 మంది పురుషులు, 16 మంది స్త్రీలు ఉన్నారు. లొంగిపోయిన వారందరికీ ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున ఇస్తున్నాం. మిగిలిన మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరుతున్నామని ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## వెంకటపాలెంలో శ్రీవారి కళ్యాణోత్సవం

**పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం దంపతులు**

అమరావతి : వెంకటపాలెంలో శ్రీవారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీనివాస కళ్యాణోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి సీఎం దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అమరావతి పునర్నిర్మాణం విజయవంతంగా జరగాలంటూ శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నారు. కళ్యాణ వేదిక వద్దకు ముఖ్యమంత్రి చంద్రబాబు సతీసమేతంగా విచ్చేశారు. వేద పండితుల నుంచి ఆశీస్సులు తీసుకున్నారు. ఈాజధానిలో ప్రతీ ఇంటికి కళ్యాణ ఆహ్వాన పత్రిక అందజేశారు. రాజధాని గ్రామాల ప్రజలు స్వామివారి కళ్యాణోత్సవానికి భారీగా తరలి వచ్చారు. శ్రీనివాస కళ్యాణానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. శ్రీనివాస కళ్యాణం భక్తులందరూ వీక్షించేలా అతిపెద్ద ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. 600 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేశారు. 5 డ్రోన్, 70 సీసీ కెమెరాలతో నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నారు. 2 వేల మంది శ్రీవారి సేవకులతో భక్తులకు సేవలు అందిస్తున్నారు. భక్తులకు శ్రీవారి లడ్డూ ప్రసాదంతో కూడిన కిట్‌ను టీటీడీ అధికారులు అందిస్తున్నారు.

## పారిశుద్ధ్య కార్మికుడితో లోకేశ్ ముఖాముఖి

గుంటూరు : స్వచ్ఛాంధ్ర మిషన్‌లో భాగంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు ఎమ్.నాగార్జునతో ముఖాముఖి నిర్వహించారు. మంగళగిరి ఏకో పార్కులో పరిశుద్ధ్య కార్మికుడితో కలిసి చెత్తను తొలగించారు. చీపురు పట్టి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. కార్మికుడి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఎక్కడ చదువుతున్నారు అని వివరాలు అడిగారు. తమ పిల్లలు ఇద్దరిని ప్రభుత్వం పాఠశాలలో చదివిస్తున్నాను అని తెలిపారు.మంగళగిరి అభివృద్ధికోసం ఏఏ పనులు చేపట్టాలని కార్మికుడిని ప్రశ్నించారు. స్వచ్ఛ మంగళగిరి కోసం ప్రభుత్వం నుంచి ఎలాంటి కార్యక్రమాలు చేయాలని అడిగారు. వీధిలో చెత్త వేయకుండా చెత్త బండ్లులో వాటిని వేస్తే వీధులు పరిశుభ్రంగా ఉంటాయని కార్మికుడు సూచించాడు.

## డంపింగ్ యార్డు రద్దు కోసం ఆందోళన

**39వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు**

సంగారెడ్డి : 39 రోజులుగా డంపింగ్‌యార్డు రద్దుపై ఆందోళనలు, నిరహారదీక్షలు చేస్తున్న సర్కారు స్పందించకుండా మౌనంగా ఉందని రైతు జేఏసీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి సర్కారుపై ధ్వజమెత్తారు. గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ సమీపంలో జీహెచ్‌ఎంసీ అధికారులు రాంకీ సంస్థచే ఏర్పాటు చేయిస్తున్న డంపింగ్‌యార్డును వెంటనే రద్దు చేయాలని చేస్తున్న రిలేనిరహారదీక్షలు గుమ్మడిదల, నల్లవల్లి, కొత్తపల్లి గ్రామాల్లో శనివారానికి 39వ రోజుకు చేరుకున్నాయి. గుమ్మడిదలలో కానుకుంట గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరహారదీక్ష చేపట్టారు. నల్లవల్లిలో రైతు మహిళా సంఘాల సభ్యులు రిలే నిరహారదీక్ష చేపట్టారు. కొత్తపల్లిలో గ్రామయువకులు దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా రైతు జేఏసీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ప్యారానగర్ డంపింగ్‌యార్డు (ఎంఎస్‌డబ్ల్యూ)కు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గుమ్మడిద మండల వ్యాప్తంగా 13 గ్రామాల ప్రజలు, అఖిలపక్షాల పార్టీల నాయకులు, అన్ని కులసంఘాలు, యువజన సంఘాలు డంపింగ్‌యార్డుకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని ఆందోళనలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుమ్మడిదల మండల ప్రజల ఓపికను పరీక్షించొద్దని హెచ్చరించారు. ఇకనైనా రాష్ట్ర సర్కారు, జిల్లా యంత్రాంగం స్పందించి డంపింగ్‌యార్డును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు జేఏసీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, పుట్ట నర్సింగ్‌రావు, మందభాస్కర్‌రెడ్డి, సురభి నాగేందర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ కుమార్‌గౌడ్, నక్క వెంకటేశంగౌడ్, కాలకంటి రవీందర్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు సదానందరెడ్డి, మంద బలరాంరెడ్డి, ఆంజనేయులు యాదవ్, కుమ్మరి ఆంజనేయులు, కొరివి సురేశ్, మన్నెరామకృష్ణ, కొత్తపల్లి మల్లేశ్‌గౌడ్, దేవేందర్‌రెడ్డి, రాజుగౌడ్, రైతు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అవిశ్వాసానికి ముందే గుంటూరు మేయర్ రాజీనామా

గుంటూరు : నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు తన పదవికి రాజీనామా చేశారు. 2021లో వైకాపా నుంచి మనోహర్‌నాయుడు మేయర్‌గా ఎన్నికయ్యారు. ఆయన పదవీ కాలం మరో ఏడాది ఉండగానే పదవికి రాజీనామా చేశారు. గత కొంతకాలంగా నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, మేయర్ మనోహర్ మధ్య వివాదం నెలకొంది. మరో వైపు ఫిబ్రవరిలో జరిగిన గుంటూరు నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో.. ఆరు స్థానాల్లో తెదేపా, జనసేన కార్పొరేటర్లు విజయం సాధించారు. వైకాపా నుంచి కార్పొరేటర్లు కూటమిలో చేరడంతో ఆ పార్టీకి పరాజయం తప్పలేదు. ఈనెల 17న స్టాండింగ్ కమిటీ సమావేశం జరగనుంది. మేయర్ కావటి మనోహర్ నాయుడిపై అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశముంది. ఈ నేపథ్యంలో మరో ఏడాది పదవీ కాలం ఉండగానే మనోహర్ తన పదవికి రాజీనామా చేశారు.

## రన్యారావు సవతి తండ్రి రామచంద్రకు చిక్కులు

**బలవంతపు సెలవుపై పంపించిన ప్రభుత్వం**


బెంగళూరు : బంగారం అక్రమ రవాణా కేసులో అరెస్టయిన కన్నడ నటి రన్యారావు సవతి తండ్రి, సీనియర్ పోలీసులు అధికారి కె.రామచంద్రావు చిక్కుల్లో పడినట్టే కనిపిస్తోంది. కర్ణాటక స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డీజీరించింది. తక్షణం ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు ఉన్నతాధికారులు ప్రకటించారు. అయితే ఆయనను కంపల్సరీ లీవుపై పంపడం వెనుక కారణాలు ఏమిటనేవి వెంటనే తెలియలేదు. ఈ నెల ప్రారంభంలో రన్యారావు దుబాయి నుంచి బెంగళూరు కెంపెగౌడ విమానాశ్రయానికి చేరుకోగానే డీఆర్ఐ అధికారులు ఇటీవల అడ్డుకుని, అక్రమంగా తీసుకువస్తున్న 14.8 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. తాను దుబాయ్, అమెరికా, యూరప్ దేశాల్లో పలుమార్లు పర్యటించినట్టు డీఆర్ఐ విచారణలో తొలుత అంగీకరించిన రెన్యారావు.. తనను అక్రమంగా ఇరికించారని, తాను అమాయకురాలినని చెప్పారు. ఈ నేపథ్యంలో డీఐర్ఐ సమాచారంతో సీబీఐ సైతం దర్యాప్తు బృందాన్ని బెంగళూరు పంపింది. ఎయిర్ పోర్ట్ అధికారులు, సిబ్బంది ఎవరైనా రన్యారావుకు సహకరించారా అనే కోణం నుంచే కాకుండా, డీజీపీ కె.రామచంద్రరావు ప్రమేయంపై కూడా దర్యాప్తు సంస్థలు విచారణ చేస్తున్నాయి. కాగా, రన్యారావు అరెస్టు వెలుగుచూసిన వెంటనే దీనిపై రామచంద్రరావు స్పందించారు. తనకు కూడా మీడియా వార్తలు చూసిన తర్వాతే అరెస్టు విషయం తెలిసిందని, తాను కూడా అందరిలాగానే దిగ్భ్రాం÷-రతికి గురయ్యానని చెప్పారు. రన్యారావు తమతో ఉండటంలేదని, తన భర్తతో వేరేగా ఉంటోందని, వారి మధ్య ఏదైనా కుటుంబ సమస్యలు ఉండవచ్చని అన్నారు. అంతకుమించి చెప్పేదేమీ లేదన్నారు. ఈ క్రమంలోనే రామచంద్రరావుపై వినిపిస్తు?న్న ఆరోపణలపై విచారణకు ఒక అధికారిని కూడా కర్ణాటక ప్రభుత్వం నియమించింది. తాజాగా, ఆయనను 'కంపల్సరీ లీవు'పై వెళ్లాలనే ఆదేశాలు జారీ అయినట్టు ప్రభుత్వం తెలిపింది. రామచంద్రరావు ప్రస్తుతం నిర్వహిస్తున్న బాధ్యతలను అడిషనల్ డెరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (రిక్రూట్‌మెంట్) కెవీ శరత్ చంద్రకు అప్పగించారు.

## కోకాపేట టెక్ పార్క్‌లో భారీ అగ్నిప్రమాదం

**పలువురు ఐటి ఉద్యోగులకు ప్రమాదం**

**హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు**

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని కోకాపేట టెక్ పార్క్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో పలువురు ఐటీ ఉద్యోగులకు తీవ్రగాయాలు కాగా, కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, బిల్డింగ్‌లోని రెస్టారెంట్‌లో గ్యాస్ సిలిండర్ పేలినట్లు అనుమానిస్తున్నారు. ఈ పేలుడు కారణంగా మంటలు వేగంగా వ్యాపించాయి. ప్రమాదం జరిగిన సమయంలో బిల్డింగ్‌లో వందలాది మంది ఉద్యోగులు ఉండటంతో అప్రమత్తమైన అధికారులు వారిని వెంటనే తగిన చర్యలు తీసుకొని బయటకు తరలించారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించింది. రక్షణ చర్యలలో భాగంగా పలు అగ్నిమాపక వాహనాలు రంగంలోకి దిగి నాలుగు గంటల పాటు మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. గాయపడిన ఉద్యోగులను సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ప్రభుత్వం, అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ సహాయ చర్యలను వేగవంతం చేస్తున్నారు. ఈ ప్రమాదానికి గల అసలు కారణాన్ని గుర్తించేందుకు పోలీసులు, అగ్నిమాపక అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. బిల్డింగ్‌లో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అనే అంశంపై విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటన నేపథ్యంలో హైదరాబాద్‌లోని కార్యాలయాలు, కమర్షియల్ బిల్డింగ్‌ల భద్రతా ప్రమాణాలను మరింత కఠినంగా అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. ప్రమాద నివారణ చర్యలపై మరింత దృష్టి సారించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.




## బాలీవుడ్‌లో సోలో హీరోగా..

ఎన్టీఆర్ కెరీర్ క్షిపణిలా దూసుకుపోతున్నది. ఆయన లైనప్ మామూలుగా లేదు. ప్రస్తుతం ఆయన 'వార్ 2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమాలో ఆయన గ్రేషేడ్స్ ఉన్న పాత్రను పోషిస్తున్న విషయం తెలిసిందే. హృతిక్ రోషన్ మరో హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి ఆయాన్ ముఖర్జీ దర్శకుడు. యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నది. ఈ సినిమా తర్వాత ఆయన ప్రశాంత్‌నీల్ సినిమా చేస్తారు. మైత్రీమూవీ మేకర్స్ నిర్మించే ఈ సినిమా.. వచ్చే ఏడాది ప్రారంభంలో మొదలై, 2026 సంక్రాంతికి విడుదల కానుంది. మరోవైపు నెల్సన్ దర్శకత్వంలో సితార ఎంటైర్టైన్మెంట్స్ నిర్మించనున్న సినిమాకు సంబంధించిన కథా చర్చలు జరుగుతున్నాయి. మొత్తంగా 2028 వరకూ తారక్ డైరీ ఖాళీ లేదు. ఇదిలావుంటే.. తారక్‌తో యష్‌రాజ్ ఫిల్మ్స్ వారు చర్చలు జరుపుతున్నారనేది బాలీవుడ్ మీడియాలో వినిపిస్తున్న లేటెస్ట్ న్యూస్. వారి సంస్థ నుంచి తారక్ కథానాయకుడిగా ఓ భారీ చిత్రం రూపొందనున్నదట. దీనికి కూడా 'వార్ 2' దర్శకుడు అయాన్ ముఖర్జీనే దర్శకుడిగా ఉంటారని సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన కథను కూడా అయాన్ సిద్ధం చేశారట. పూర్తిస్థాయి బాలీవుడ్ చిత్రంగా రూపొందించి, పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయాలనే సంకల్పంతో యష్‌రాజ్ ఫిల్మ్స్ ఉన్నట్టు తెలుస్తున్నది. ఈ సినిమాకు సంబంధించిన వివరాలు త్వరలో బహిర్గతం కానున్నాయి.

## విజయ్ చేజార్చుకున్న బిగ్ హిట్స్

చిత్ర పరిశ్రమతో పాటు, యువతలోనూ క్రేజ్ సొంతం చేసుకున్న కథానాయకుడు విజయ్ దేవరకొండ ఇటీవల ఆయన నటించిన 'ఫ్యామిలీస్టార్' ఆశించిన విజయాన్ని అందించలేకపోయింది. ప్రతీ నటుడి దగ్గరకు కొన్ని కథలు వస్తుంటాయి. అన్నింటినీ అందరూ చేయలేరు కదా! అలాగే విజయ్ దగ్గరకు వచ్చిన ఓ నాలుగు కథలు వివిధ కారణాల వల్ల ఆయన చేయలేకపోయారు. వేరే హీరోలతో చేసిన ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేశాయి. విజయ్ దగ్గరకు వచ్చిన కథల్లో 'భీష్మ' ఒకటి. వెంకీ కుడుముల దర్శకత్వంలో నితిన్, రష్మిక జంటగా నటించిన ఈ మూవీ మంచి ఎంటర్‌టైనర్‌గా అలరించింది. ఆర్గానిక్ ఫార్మింగ్ నేపథ్యంలో సాగే కథను వెంకీ తొలుత విజయ్‌కు చెప్పారు. అయితే, కొన్ని కారణాల వల్ల రిజెక్ట్ చేయాల్సివచ్చింది. ఈ మూవీ నితిన్ కెరీర్‌కు మంచి హెల్ప్ అయింది. అటు పూరి జగన్నాథ్, ఇటు రామ్ కెరీర్‌లో మైలురాయిలా నిలిచిన చిత్రం 'ఇస్మార్ట్ శంకర్'. తొలుత పూరి ఈ కథను విజయ్‌కు వినిపించారు. అయితే, డ్యూయల్ రోల్ కాన్సెప్ట్ విషయంలో విజయ్‌కు కొన్ని అనుమానాలు ఉండటంతో మూవీ చేసేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో కథ రామ్ దగ్గరకు వెళ్లడం, తన ఎనర్జీని వందరెట్లు పెంచి 'ఇస్మార్ట్ శంకర్'గా రామ్ అలరించడం జరిగిపోయాయి. ఇప్పుడు ఆ మూవీకి కొనసాగింపుగా 'డబుల్ ఇస్మార్ట్' రాబోతోంది. ఆ తర్వాత పూరి–విజయ్ కాంబోలో వచ్చిన 'లైగర్' ఫలితం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. యువతను విశేషంగా ఆకట్టుకున్న చిత్రాల్లో 'ఆర్‌సి 100' ఒకటి. అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ యూత్ రొమాంటిక్ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, కార్తికేయకు మంచి కెరీర్‌ను అందించింది. తొలుత ఈ మూవీ దర్శకుడు అజయ్ పలువురు నటులను అనుకున్నారు. శర్వానంద్‌కు కథ వినిపించినా, రొమాంటిక్ సన్నివేశాలు ఎక్కువగా ఉండటంతో ఆయన వద్దనుకున్నారు. దీంతో విజయ్ దేవరకొండను సంప్రదిస్తే, అప్పటికే తాను చేసిన 'అర్జున్ రెడ్డి' తరహాలోనే ఉంటుందని భావించి నో చెప్పారు. బుచ్చిబాబు దర్శకత్వంలో 2021లో వచ్చిన 'ఉప్పెన' మూవీ యువతను విశేషంగా ఆకట్టుకుంది. వైష్ణవ్‌తేజ్, కృతిశెట్టి జోడీ నటనకు ఫిదా అయిపోయారు. ఇక దేవిశ్రీ మ్యూజిక్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అయితే, అర్జున్‌రెడ్డి విడుదలైన తర్వాత విజయ్ రేంజ్ మారిపోవడంతో కథ ఆయనకు నప్పదని భావించారు. ఈ క్రమంలోనే ఇన్‌స్టాలో వైష్ణవ్‌ను చూసిన బుచ్చిబాబు.. సుకుమార్ ద్వారా మెగా కుటుంబాన్ని కలిసి కథ ఓకే చేయించుకున్నారు. అలా విజయ్ చేయాల్సిన కథలు వేరే వాళ్లు చేసి, ఘన విజయాలు అందుకున్నారు.






## 'పుష్ప 3' వచ్చేది అప్పుడే.. క్లారిటీ ఇచ్చిన మైత్రీ మూవీ మేకర్స్

అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప 2 ది రూల్' (%ూబంష్త్రజూఖ ఎష్ట్రవ =బశ్రీవ%). సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించింది. గతేడాది డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. దాదాపు రూ.1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి ప్రభాస్ బాహుబలి 2 పేరు మీద ఉన్న అత్యధిక వసుళ్ల రికార్డును అధిగమించింది. అయితే ఈ సినిమా చివరిలో పార్ట్ 3 ఉండబోతుందంటూ చిత్రబృందం హింట్ ఇచ్చి వదిలేసింది. పుష్ప 3 ది ర్యాంపేజ్ అంటూ 3వ భాగం రాబోతుండగా.. అసలు ఈ ప్రాజెక్ట్ ఉంటుందా అనే డౌట్ అటు అల్లు అర్జున్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్‌కు కూడా కలిగింది. అయితే 3వ భాగం ఉందని తాజాగా తెలిపాడు ఈ చిత్ర నిర్మాత మైత్రీ మూవీ మేకర్స్ అధినేత రవిశంకర్. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తుండగా.. నితిన్ కథానాయకుడిగా నటిస్తున్నాడు. ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ విజయవాడలోని దుర్గమ్మను దర్శించుకుంది. అనంతరం చిత్రనిర్మాత ప్రెస్‌మీట్‌తో మాట్లాడుతూ.. రిపోర్టర్స్ పుష్ప 3 ప్రస్తావన తీసుకురాగా.. పుష్ప 3పై రవిశంకర్ స్పందిస్తూ.. పుష్ప 3 ర్యాంపేజ్ ఉందని.. వచ్చే ఏడాది షూటింగ్ ప్రారంభించి.. 2028లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు రవిశంకర్ వెల్లడించాడు.



## నా బ్యాంక్ ఖాతా హ్యాక్ కాలేదన్న రేణూ

తన బ్యాంకు ఖాతా ఏమీ హ్యాక్ అవలేదని, తానే డొనేషన్ కోసం వివరాలు షేర్ చేశానని, సినీ నటి రేణు దేశాయ్ అన్నారు. జంతు సంరక్షణ కోసం రూ.3500 విరాళంగా ఇవ్వాలంటూ ఇన్‌స్టా వేదికగా ఆమె పెట్టిన పోస్ట్ వైరల్ అయింది. దీంతో పలువురు నెటిజన్లు స్పందించారు. మరికొందరేమో, ఆమె బ్యాంకు ఖాతాను గుర్తు తెలియని వ్యక్తులు హ్యాక్ చేసి, ఇలా డబ్బులు అడుగుతున్నారని సామాజిక మాధ్యమాల్లో పోస్టుల పెట్టారు. ఈ క్రమంలో రేణు దేశాయ్ వీడియో విడుదల చేశారు. తాను ఆ పోస్ట్ పెట్టడం వెనుక కారణాన్ని వివరించారు. అందరికీ నమస్కారం. కొన్ని రోజుల కిందట నాకు ఫుడ్ పాయిజన్ అయింది. హెల్త్ బాగోలేక వీడియోలు చేయడం లేదు. రూ.3500 కోసం రిక్వెస్ట్ నేనే పెట్టాను.. నా బ్యాంకు ఖాతా హ్యాక్ అవలేదు. విరాళం ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. జంతు సంరక్షణ కోసం నేను రెగ్యులర్‌గా విరాళాలు ఇస్తూ ఉంటాను. దేనికి ఎంత విరాళం ఇవ్వాలనే దానిపై నెలవారీ నాకొక బడ్జెట్ ఉంటుంది. దాని ప్రకారం ఇస్తాను. నా దగ్గర ఉన్న మొత్తం డబ్బు ఇచ్చేస్తే, నా కోసం, నా పిల్లలకు ఏమీ మిగలదు. ఇంటి అవసరాలు చూసిన తర్వాత మిగిలితే, అప్పుడే విరాళాలు అందిస్తాను. మీరు నా సామాజిక మాధ్యమాలను ఫాలో అవుతుంటే మీకు ఆ విషయం తెలుస్తుంది. గత రెండు, మూడు నెలలుగా మాత్రమే విరాళాలు ఇవ్వడం మొదలు పెట్టాను. ఆకలితో బాధపడే చిన్నారుల కోసం, సంరక్షణ అవసరమైన కుక్కలు, పిల్లులు, ఆవులకు సాయం చేస్తా. రాబోయే ఏడాదిన్నరలో షెల్టర్ కట్టేందుకు ప్రయత్నిస్తున్నా. అప్పుడు అధికారికంగా మీ నుంచి విరాళాలు అడుగుతాను. నా బ్యాంకు ఖాతా హ్యాక్ అయిందని మీరు కంగారు పడాల్సిన అవసరం లేదు. మీరు పంపిన డబ్బులు వచ్చాయి.





## రామ్ చరణ్ బాటలో బాలకృష్ణ.. అమెరికాలో 'డాకు మహారాజ్' ఈవెంట్

బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్, సలార్, పుష్ప సినిమాలతో తెలుగు సినిమాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిన విషయం తెలిసిందే. ఇండియాలోనే కాకుండా ఓవర్సీస్‌లో కూడా ఈ సినిమాలు మిలియన్ డాలర్స్ కలెక్షన్స్ రాబడుతున్నాయి. అయితే ఓవర్సీస్‌లో వస్తున్న క్రేజ్ దృష్ట్యా ప్రస్తుతం టాలీవుడ్ సినిమాల ఈవెంట్‌లను ఇక్కడ కాకుండా అమెరికాలో ప్లాన్ చేస్తున్నాయి. ఇప్పటికే రామ్ చరణ్ నటిస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను యూఎస్‌ఏలోని టెక్సస్ రాష్ట్రంలో నిర్వహించనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. డిసెంబర్ 21న ఈ వేడుకను నిర్వహించబోతున్నారు. ఈ వేడుకతో రామ్ చరణ్ అరుదైన రికార్డు కూడా సాధించబోతున్నాడు. ఫస్ట్ టైం ఒక ఇండియన్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఇండియాలో కాకుంగా అమెరికాలో జరుగబోతుండగా.. ఈ అరుదైన రికార్డును గేమ్ ఛేంజర్‌తో రామ్ చరణ్ తన ఖాతాలో వేసుకోనున్నాడు. ఇదిలావుంటే తాజాగా రామ్ చరణ్ బాటలో బాలకృష్ణ రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్. వాల్తేరు వీరయ్యతో గతేడాది బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. ఈ మూవీ సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను కూడా అమెరికాలో నిర్వహించబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. అమెరికా టెక్సస్ రాష్ట్రంలోని డల్లాస్ నగరంలో ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండేది టెక్సాస్ రాష్ట్రంలోనే అందుకే ఇక్కడ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది.

## జీవితంలో కొన్ని త్యాగాలు తప్పవు: జాన్వీ

'జీవితంతో కొన్ని సాధించాలంటే కొన్ని త్యాగాలు చేయాలి, సవాళ్లను ఎదుర్కొవాలి, అలాగే అభిమానులు, ప్రేక్షకులను మెప్పించాలంటే కథానాయికగా బలమైన కథలు ఎంచుకోవాలి. వాటితో ప్రేక్షకులను మెప్పించాలి. అందుకోసం చాలా కష్టపడాలి' అంటున్నారు బాలీవుడ్ యువకథానాయిక జాన్వీకపూర్. 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' చిత్రం కోసం ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నానని ఆమె చెప్పారు. రాజ్‌కుమార్ రావ్‌తో కలిసి ఆమె నటించిన చిత్రమిది. క్రికెట్ నేపథ్యంలో తెరకెక్కింది. ఈ చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో షూటింగ్ టైమ్‌లో ఎదుర్కొన్న సవాళ్లను గురించి చెప్పుకొచ్చింది. ఈ సినిమా కోసం రేయింబవళ్లు కష్టపడి క్రికెట్ నేర్చుకున్నాను. దర్శకుడు శరణ్ శర్మ ఏ పనిలోనైనా నాణ్యతని కోరుకుంటారు. శిక్షణ సమయంలో ఎన్నో దెబ్బలు తగిలాయి. భుజాలు డిస్‌లొకేట్ అయ్యాయి. ఈ చిత్రాన్ని వదిలేద్దామని అనుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ నేను క్రికెట్ ఆడగలనని నాలో ధైర్యం నింపింది శిక్షకులు అభిషేక్ నాయర్, నాయర్, విక్రాంత్ సర్ మాత్రమే' అని అంది. మేము కూడా షూటింగ్ సమయంలో ధోని ధరించే ఏడు నంబరు జెర్సీనే ఉపయోగించాలనుకున్నాం. కానీ ఆ నంబరు ఆయనకు మాత్రమే సొంతం అనుకొని ఆరుని నిర్ణయించాం. అంతేకాదు ఆరు నా లక్కీ నంబరు కూడా. ఈ సినిమాకు కూడా ఆ అదృష్టం కలిసిరావాలని ఆశిస్తున్నా' అని చెప్పారు. జాన్వీ. ఈ చిత్రం ఈ నెల 31న విడుదల కానుంది. ప్రస్తుతం జాన్వీ రెండు తెలుగు చిత్రాల్లో కూడా నటిస్తోంది. ఎన్టీఆర్ సరసన 'దేవర', రామ్‌చరణ్, బుచ్చిబాబు సాన కాంబోలో వస్తున్న చిత్రంలోనూ నటిస్తోంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com